RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
# లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి
LGTV

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జిలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,210 | పేజీలు -12 | మంగళవారం - 25 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-



## చంద్రబాబు నిజమైన జాతీయవాది.. అభివృద్ధిని ఆటంకపరచరు: ఉపరాష్ట్రపతి ప్రశంసలు

ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రశంసలు
రాష్ట్ర ప్రగతిని కాంక్షించే జాతీయవాది అంటూ కితాబు
ముసునూరులో నాన్-జీఎంఓ పాప్‌కార్న్ విత్తన రకాన్ని ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి
రైతులే దేశానికి వెన్నెముక అని స్పష్టం చేసిన రాధాకృష్ణన్

2లో

# 'నా అమెరికా పర్యటన రద్దు.. తెలంగాణ ప్రజలకే అవమానం'

### విదేశీ పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడం సరైనది కాదు

## ఆక్స్‌ఫర్డ్‌తో తెలంగాణ ఒప్పందం చేసుకోనుంది

### నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కేంద్రం అవమానించింది

- అమెరికా పర్యటనకు అనుమతిపై రేవంత్ తీవ్ర ఆగ్రహం
- ఇది ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని వ్యాఖ్య
- విదేశాల్లో స్పందిస్తే దేశద్రోహి అనేవారని వెల్లడి
- అమెరికాకు తెలంగాణ అధికారులను పంపినట్లు ప్రకటన




హైదరాబాద్: అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది తనకు జరిగిన అవమానం కాదని.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానమని అన్నారు. కేంద్రం తీరు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని విమర్శించారు. బ్రిటన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మీడియా మిగతా 2 లో

- 'వికసిత్ భారత్' ప్రణాళికలో భాగంగానే మేము 'తెలంగాణ రైజింగ్ 2047'ను ప్రకటించాం
- విద్యా, క్రీడా రంగాలలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ పర్యటనను తలపెట్టాం
- నా పర్యటనను అడ్డుకోవడం అంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల్ని అవమానించడమే



హైదరాబాద్: గుజరాత్ ముఖ్యమంత్రి విదేశీ పర్యటనకు అనుమతి ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం.. నా పర్యటనకు మాత్రం ఎందుకు అనుమతి ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై ఆయన సోమవారం తెలంగాణ సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా నా విదేశీ పర్యటనకు కేంద్ర ప్రభుత్వం మిగతా 2 లో

## రైతులే పారిశ్రామికవేత్తలు కావాలి..
# గౌర్మే పాప్‌కార్న్ ఒక విప్లవం

### సీడ్ ను ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు

- ★ దేశంలో తొలి నాన్-జీఎంఓ పాప్‌కార్న్ విత్తనాన్ని అభివృద్ధి చేసిన గోర్మే సంస్థ
- ★ 11 ఏళ్లలో 69% మార్కెట్ వాటాతో గోర్మే అద్భుత విజయం సాధించిందన్న సీఎం
- ★ రైతులను పారిశ్రామికవేత్తలుగా చూడటమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం
- ★ ఫుడ్ ప్రాసెసింగ్‌పై యువత దృష్టి పెట్టాలని చంద్రబాబు పిలుపు
- ★ చింతలపూడి పథకం పూర్తి చేసి నూజివీడు రూపురేఖలు మారుస్తామని హామీ



అమరావతి: వ్యవసాయాన్ని కేవలం జీవనోపాధిగా కాకుండా ఒక ఆర్థిక శక్తిగా చూడాలని, రైతులను పారిశ్రామికవేత్తలుగా మార్చాలన్నదే తమ ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దేశంలోనే మొట్టమొదటి నాన్-జీఎంఓ పాప్‌కార్న్ హైబ్రిడ్ విత్తనాన్ని అభివృద్ధి చేసిన 'గౌర్మే పాప్‌కార్నికా' సంస్థ ఒక వినూత్న విప్లవానికి శ్రీకారం చుట్టిందని ఆయన కొనియాడారు. మిగతా 2 లో



## రేవంత్‌తో భట్టి అత్యవసర భేటీ.. కొండా సురేఖ అంశంపైనే ప్రధాన చర్చ?

రేవంత్‌రెడ్డితో భట్టి విక్రమార్క అత్యవసర భేటీ
కొండా సురేఖ వ్యాఖ్యలపై ప్రధానంగా చర్చ
వివాదాల ప్రభావంపై నేతల సమీక్ష
తదుపరి చర్యలపై సమాలోచనలు

2లో

## కాకినాడ బీచ్‌లో యువకుల గల్లంతు.. గాలింపు ముమ్మరం చేయాలన్న పవన్ కళ్యాణ్



కాకినాడ బీచ్‌లో సముద్ర స్నానానికి వెళ్లి ఇద్దరు యువకులు గల్లంతు
ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని జిల్లా ఎస్పీకి ఆదేశాలు జారీ

2లో

## శ్రావణమాసం మూడో శుక్రవారం కొత్త పార్టీని ప్రకటిస్తా: విజయసాయిరెడ్డి

- పార్టీ పేరు, జెండా, విధివిధానాలపై క్లారిటీ ఇచ్చిన విజయసాయిరెడ్డి
- విజయవాడ వేదికగా పూర్తి వివరాలను వెల్లడిస్తానన్న విజయసాయి
- ప్రజల గొంతుక వినిపించేందుకు ప్రతిపక్ష హోదా అక్కర్లేదని వ్యాఖ్య



అమరావతి: తాను కొత్త పార్టీని ప్రారంభించపోతున్నట్టు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. మిగతా 2 లో



## 2027 సంక్రాంతి నుంచి 'అన్నపూర్ణి సూపర్ సిక్స్' అమలు

విజయ్ సర్కార్ భారీ ప్రకటనలు.. ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు
ఏడాదికి 3 ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు అందించనున్న తమిళనాడు ప్రభుత్వం
రూ.2.5 లక్షల లోపు ఆదాయం ఉన్న కుటుంబాలకు పథకం వర్తింపు
మహిళలకు ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం
ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణం ప్రకటించిన విజయ్

2లో

## ఏలూరులో ఉపరాష్ట్రపతితో కలిసి కొత్తరకం పాప్‌కార్న్ సీడ్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

### ఉపరాష్ట్రపతి, సీఎం చేతుల మీదుగా నాన్-జీఎంవో పాప్‌కార్న్ విత్తనం ఆవిష్కరణ

- ఏలూరు జిల్లా ముసునూరులో ఆసియాలోనే అతిపెద్ద ప్రాసెసింగ్ యూనిట్
- 'గోర్మే పాప్‌కార్నికా' ఆధ్వర్యంలో దేశంలోనే తొలి నూతన వంగడం విడుదల
- ఈ కార్యక్రమానికి హాజరైన గవర్నర్ అబ్దుల్ నజీర్, ఇతర ప్రముఖులు
- వేలాది మంది రైతులతో ఒప్పందాలు కుదుర్చుకుని పాప్‌కార్న్ సాగుకు ప్రోత్సాహం




అమరావతి: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగంలో ఒక నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ఏలూరు జిల్లా, ముసునూరు మండలంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబు సంయుక్తంగా కీలక ఆవిష్కరణ చేశారు. మిగతా 2 లో




2లో

## కాంగ్రెస్‌కు కొండా ఫ్యామిలీ షాక్?.. జనసేన గూటికి సుస్మిత?

జనసేనలో చేరనున్నట్టు కొండా సుస్మితపై ప్రచారం
కాంగ్రెస్ అధిష్ఠానంపై అసంతృప్తితో ఉన్న సుస్మిత
పరకాల టిక్కెట్ ఇవ్వకుంటే ఇండిపెండెంట్‌గా పోటీ అని ప్రకటన
తెలంగాణలో విస్తరణపై జనసేన దృష్టి.. చర్చలు నిజమేనా?

## 22ఏ బాధితులకు న్యాయం చేసి తీరుతాం..

- అబద్దాలతో ప్రతిపక్షం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుంది
- ప్లాట్ల బుకింగ్ కోసం డబ్బులు చెల్లించిన వారికి నగదు వెనక్కి ఇస్తాం
- ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబరు పనిచేయడం లేదని బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు చేస్తోంది
- క్యూర్ ప్రాంతంలోని రైతుల సమస్యలను చర్చించాం



హైదరాబాద్: ప్రస్తుతం హైదరాబాద్ కోర్‌లో 22ఏ అంశం ఎంతో జఠిలంగా మారిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ అన్నారు. 22ఏ బాధితులకు ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లో న్యాయం చేసి తీరుతుందన్నారు. హైదరాబాద్‌లో (సోమవారం) ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. అబద్ధాలతో ప్రతిపక్షం ప్రజలను ఇబ్బందులకు మిగతా 2 లో

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## 3 లక్షల మంది రష్యా కొత్త సైనికులు.. యుద్ధంలో రష్యా భారీ సన్నాహాలు: జెలెన్‌స్కీ

ఢిల్లీ: ఉక్రెయిన్-రష్యా మధ్య పోరు రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతున్న వేళ, ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ కీలక వ్యాఖ్యలు చేశారు. తమపై విరుచుకుపడేందుకు రష్యా పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తోందని, అందులో భాగంగా కొత్తగా దాదాపు 3 లక్షల మంది సైనికులను సమీకరించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తోందని ఆయన ఆరోపించారు. డొనెట్స్క్ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తెచ్చుకోవడమే లక్ష్యంగా మాస్కో అడుగులు వేస్తోందని జెలెన్‌స్కీ తెలిపారు. సెప్టెంబరులో రష్యా పార్లమెంటరీ ఎన్నికలు ముగిసిన అనంతరం ఈ కొత్త బలగాల సమీకరణ ప్రక్రియ ఊపందుకుంటుందని అన్నారు. ఈ ఏడాది ఆరంభం నుంచి రష్యా పెద్ద సంఖ్యలో సైనికులను కోల్పోయినప్పటికీ, తన ఆయుధ సంపత్తిని భారీగా పెంచుకుంటోందని చెప్పారు. రష్యా ప్రస్తుతం ఏటా సుమారు 1,300 బాలిస్టిక్ క్షిపణులను తయారు చేసే స్థాయికి చేరుకుందని ఆరోపించారు. యుద్ధానికి ముగింపు పలికే దిశగా వచ్చే వేసవి కాలం నాటికి శాంతి చర్చలు జరిగే అవకాశం ఉండవచ్చని జెలెన్‌స్కీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## పాక్ ఆర్మీ చీఫ్‌పై మౌలానా ఫైర్.. 1971 ఓటమిని గుర్తుచేస్తూ తీవ్ర విమర్శలు

ఢిల్లీ: పాకిస్థాన్ సైన్యంపై ఆ దేశంలోనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. జమియత్ ఉలేమా-ఎ-ఇస్లాం (జేయూఐ-ఎఫ్) చీఫ్ మౌలానా ఫజ్లుర్ రెహ్మాన్, ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌పై ఘాటు విమర్శలు గుప్పించారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్ ఎదుర్కొన్న పరాభవాన్ని గుర్తుచేస్తూ, సైన్యం తీరును ఆయన తూర్పారబట్టారు. పెషావర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఫజ్లుర్ రెహ్మాన్ మాట్లాడుతూ, దేశంలో నిరంతర అణచివేత, రక్తపాతం కొనసాగితే నూతన భౌగోళిక సరిహద్దులు ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సామాన్య ప్రజలు అష్టకష్టాలు పడుతుంటే, సైన్యం ప్రగల్భాలు పలకడం ఎంతమాత్రం సరికాదని ఆయన మండిపడ్డారు. 1971 యుద్ధానికి ముందు నాటి ఆర్మీ చీఫ్ యాహ్యా ఖాన్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. "మేము శత్రువులతో పర్వతాల్లో, ఎడారుల్లో, వీధుల్లో పోరాడతాం. మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు" అని యాహ్యా ఖాన్ నాడు అన్నారని, కానీ చివరకు పాకిస్థాన్ సైన్యం ఘోర పరాజయాన్ని మూటగట్టుకుందని రెహ్మాన్ ఎద్దేవా చేశారు. భారత్‌తో కేవలం 13 రోజుల పాటు జరిగిన ఆ యుద్ధం ఫలితంగానే బంగ్లాదేశ్ ఆవిర్భవించిందని, 1971 డిసెంబర్ 16న సుమారు 93,000 మంది పాకిస్థాన్ సైనికులు భారత దళాల ఎదుట లొంగిపోయారని ఆయన గుర్తుచేశారు. నాటి పరిస్థితులకు, నేటికీ పెద్దగా వ్యత్యాసం లేదని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే సైన్యం సంబరాలు చేసుకోవడం భావ్యం కాదని ఫజ్లుర్ రెహ్మాన్ అభిప్రాయపడ్డారు.

## శ్రావణమాసం మూడో శుక్రవారం కొత్త పార్టీని ప్రకటిస్తా: విజయసాయిరెడ్డి

అమరావతి: తాను కొత్త పార్టీని ప్రారంభించపోతున్నట్టు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ విషయానికి సంబంధించి ఆయన ఈరోజు మరింత క్లారిటీ ఇచ్చారు. శ్రావణమాసం మూడో శుక్రవారం నాడు తన నూతన రాజకీయ పార్టీకి సంబంధించిన పేరు, జెండా, విధివిధానాలు మరియు పూర్తి ప్రణాళికను విజయవాడ వేదికగా అధికారికంగా వెల్లడిస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రజాసమస్యలపై పోరాడేందుకు, ప్రజల తరఫున గొంతుక వినిపించేందుకు చట్టసభల్లో ప్రత్యేకంగా ప్రతిపక్ష హోదా ఏమీ అవసరం లేదని విజయసాయి వ్యాఖ్యానించారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైసీపీ మాత్రమే ఏకైక ప్రతిపక్షంగా ఉందని పేర్కొన్నారు. సాధారణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, వారి సమస్యలను నేరుగా సభల వరకు తీసుకెళ్లేందుకు ఒక బలమైన స్వతంత్ర రాజకీయ వేదికను ఏర్పాటు చేయడమే తన లక్ష్యమని తెలిపారు.

## కాకినాడ బీచ్‌లో యువకుల గల్లంతు.. గాలింపు ముమ్మరం చేయాలన్న పవన్ కల్యాణ్

అమరావతి: తూర్పు గోదావరి జిల్లా కాకినాడ సమీపంలోని సముద్ర తీరంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సరదాగా సముద్ర స్నానానికి వెళ్లిన నలుగురు యువకుల్లో ఇద్దరు భారీ అలల ఉధృతికి గల్లంతయ్యారు. మరో ఇద్దరు ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డారు. గల్లంతైన యువకుల కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి, ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం ఆయన జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. గల్లంతైన యువకుల ఆచూకీ కోసం గాలింపు చర్యలను తక్షణమే ముమ్మరం చేయాలని ఆదేశించారు. గజ ఈతగాళ్లు, ప్రత్యేక రెస్క్యూ బృందాలతో పాటు మెరైన్ పోలీసులు, కోస్ట్ గార్డ్, స్థానిక మత్స్యకారుల సహాయాన్ని కూడా తీసుకోవాలని సూచించారు.

అసలేం జరిగిందంటే.. కాకినాడ గ్రామీణ మండలం సూర్యారావుపేట పరిధిలోని ఎన్టీఆర్ బీచ్ వద్ద ఆదివారం సాయంత్రం ఈ దుర్ఘటన జరిగింది. చీడిగ గ్రామానికి చెందిన కవల సోదరులు అనసూరి వీరబాబు, శ్రీగణేశ్ సాయిరామ్.. తమ స్నేహితులైన పడాల యువకిశోర్ (ఇంద్రపాలెం), కాదా ఆదిత్య వెంకట సందీప్ కుమార్‌తో కలిసి సముద్ర స్నానానికి వెళ్లారు. వీరంతా స్నానం చేస్తుండగా ఒక్కసారిగా వచ్చిన పెద్ద కెరటం వీరబాబు, యువకిశోర్‌ను సముద్రంలోకి లాక్కెళ్లింది. ప్రమాదాన్ని గమనించిన బీటెక్ విద్యార్థి శ్రీగణేశ్ సాయిరామ్, మరో ఇంటర్ విద్యార్థి సందీప్ కుమార్ సురక్షితంగా బయటపడ్డారు. వారిని స్థానికులు హుటాహుటిన కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం వారు చికిత్స పొందుతున్నారు. గల్లంతైన వారిలో ఒకరు కవల సోదరుడు కావడంతో వారి కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రస్తుతం పోలీసులు, సహాయక బృందాలు సముద్రంలో గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. బాధితుల కుటుంబాలకు అండుబాటులో ఉండి, వారికి ధైర్యం చెప్పాలని, సహాయక చర్యల వివరాలను ఎప్పటికప్పుడు అందించాలని స్థానిక శాసనసభ్యులు పంతం నానాజీకి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

## కాంగ్రెస్‌కు కొండా ఫ్యామిలీ షాక్?.. జనసేన గూటికి సుస్మిత?

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర ప్రచారం ఒకటి ఊపందుకుంది. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత త్వరలో జనసేన పార్టీలో చేరబోతున్నారంటూ వార్తలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత వివాదాల నేపథ్యంలో ఆమె ఈ నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నారని, జనసేన నేతలతో చర్చలు కూడా జరుగుతున్నాయని రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో కొండా ఫ్యామిలీకి, కాంగ్రెస్ అధిష్ఠానానికి మధ్య దూరం పెరిగిన విషయం తెలిసిందే. ముఖ్యంగా పరకాల అసెంబ్లీ టికెట్‌ను ఆశిస్తున్న సుస్మిత, తనకు అవకాశం ఇవ్వకపోతే స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతానని ప్రకటించారు. అంతేకాకుండా సీఎం రేవంత్ రెడ్డిపై ఆమె చేసిన కొన్ని వ్యాఖ్యలు పార్టీలో తీవ్ర దుమారం రేపాయి. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ మంత్రి కొండా సురేఖకు నోటీసులు జారీ చేసింది. దీనిపై ఆమె పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి వివరణ ఇచ్చినట్లు సమాచారం. ఇలాంటి తరుణంలోనే సుస్మిత జనసేన వైపు చూస్తున్నారని, ఆ పార్టీ నేతలతో మంతనాలు జరుపుతున్నారని ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో పార్టీని విస్తరించే పనిలో ఉన్న జనసేన, ఆమె చేరికకు సానుకూలంగానే ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా వైద్యారోగ్య శాఖ మాజీ డైరెక్టర్ గడల శ్రీనివాస్‌ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం ఆ పార్టీ విస్తరణ వ్యూహాలకు బలం చేకూరుస్తోంది. అయితే, ఈ ప్రచారంపై కొండా సుస్మిత వైపు నుంచి గానీ, జనసేన పార్టీ నుంచి గానీ ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. కాంగ్రెస్‌లో అంతర్గత వివాదం ముదురుతున్న నేపథ్యంలో జరుగుతున్న ఈ ప్రచారం రాజకీయంగా తీవ్ర ఆసక్తిని రేపుతోంది.

## చంద్రబాబు నిజమైన జాతీయవాది.. అభివృద్ధిని ఆటంకపరచరు: ఉపరాష్ట్రపతి ప్రశంసలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక నిజమైన జాతీయవాది అని, అదే సమయంలో రాష్ట్ర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తారని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ కొనియాడారు. ఆయన జాతీయవాదం రాష్ట్ర ప్రగతికి ఏమాత్రం అడ్డురాదని, ఇదే ఆయనలోని గొప్పతనమని ప్రశంసించారు. ఏలూరు జిల్లా ముసునూరులో జరిగిన నాన్-జీఎంఓ హై ఎక్స్‌పాన్షన్ పాప్‌కార్న్ హైబ్రిడ్ విత్తన ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ చంద్రబాబు పాలనా దక్షతపై ప్రశంసల జల్లు కురిపించారు. ముసునూరు గ్రామాన్ని ఒక విజయగాథగా తీర్చిదిద్దినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం తనకు వ్యక్తిగతంగా ఎంతో ప్రత్యేకమైందని, ఎందుకంటే ఇది భారతీయ రైతుల పురోగతికి సంబంధించినదని ఉపరాష్ట్రపతి అన్నారు. తన ప్రసంగంలో ఒక ఆసక్తికరమైన అనుభవాన్ని పంచుకున్నారు. "రెండు నెలల క్రితం 'దినమలర్' అనే తమిళ పత్రికలో మొక్కజొన్న పరిశ్రమలో పారిశ్రామికవేత్త పట్టాభి రామారావు సాధించిన అసాధారణ విజయాల గురించి చదివాను. ఒకే ఒక్క వ్యవసాయ ఉత్పత్తిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన ఆయన స్ఫూర్తిదాయక ప్రస్థానం నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. వెంటనే ఆయనకు అభినందనలు తెలుపుతూ ఒక లేఖ రాశాను" అని వివరించారు. ఆ తర్వాత పట్టాభి రామారావు తనను కలిసి పాప్‌కార్న్‌ను బహుకరించారని గుర్తుచేసుకున్నారు. ఈ ఘటన తర్వాత జరిగిన ఒక యాదృచ్ఛిక సంఘటనను ఉపరాష్ట్రపతి సభతో పంచుకున్నారు. కొద్దిరోజులకే ఉపరాష్ట్రపతి భవన్‌లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో సమావేశం జరిగిందని, ఆ సమావేశంలో పట్టాభి ఇచ్చిన పాప్‌కార్న్‌ను అందరికీ అందించానని తెలిపారు. ఒక భారతీయ రైతు వ్యవస్థాపక శక్తిని, ఆయన పండించిన ఉత్పత్తి సత్తాను చాటిచెప్పడానికే ఈ ఉదాహరణను చెబుతున్నానని రాధాకృష్ణన్ అన్నారు. రైతులే ఈ దేశానికి వెన్నెముక అని ఆయన పునరుద్ఘాటించారు. జీడీపీ, అభివృద్ధి గురించి మనం మాట్లాడక ముందే తరతరాలుగా ఈ నాగరికతకు అన్నం పెట్టింది రైతేనని అన్నారు. "మన పండుగలు, పంచాంగాలు, కాలగమన భావన సైతం విత్తనం వేయడం నుంచి పంట కోయడం వరకు సాగిన వ్యవసాయ చక్రం ఆధారంగానే రూపుదిద్దుకున్నాయి. జనవరి 14న దేశమంతటా ఆంధ్రప్రదేశ్‌లో మకర సంక్రాంతి, పంజాబ్‌లో లోహ్రీ, తమిళనాడులో పొంగల్, అసోంలో బిహు అంటూ పంటల పండుగను జరుపుకుంటాం. ఇంతటి వైవిధ్యభరితమైన మన దేశాన్ని వ్యవసాయం ఏకం చేస్తోంది" అని ఆయన వివరించారు. ప్రస్తుత ధరల ప్రకారం దేశ స్థూల విలువ జోడింపులో వ్యవసాయం, అనుబంధ రంగాల వాటా దాదాపు ఐదో వంతు ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, కోర్టెవా పాప్‌కార్నికా ఎండీ ఎస్పీబీ పట్టాభి రామారావు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## రైతులే పారిశ్రామికవేత్తలు కావాలి.. గౌర్మే పాప్‌కార్న్ ఒక విప్లవం

మొదటి పేజి తరువాయి

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌తో కలిసి నూజివీడు సమీపంలోని ముసునూరులో జరిగిన గౌర్మే సంస్థ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు, కొత్తరకం పాప్ కార్న్ సీడ్ ను ఆవిష్కరించారు. సంస్థ విజయగాథను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళతామని ఆయన ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "ఒకప్పుడు మన దేశంలో అమ్ముడైన ప్రతి పాప్‌కార్న్ గింజపై మనం ఖర్చు చేసిన డబ్బులో 70 శాతానికి పైగా బ్రెజిల్, అర్జెంటీనా వంటి దేశాలకు వెళ్లేది. కానీ, గౌర్మే సంస్థ కృషితో ఇప్పుడు ఆ 70 శాతం ఆదాయం మన దేశ రైతులకే దక్కుతోంది. కేవలం 11 ఏళ్లలో ఈ సంస్థ దేశానికి 125 మిలియన్ అమెరికన్ డాలర్ల (దాదాపు రూ.1000 కోట్లకు పైగా) విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసింది. ఇది మనందరికీ గర్వకారణం" అని ప్రశంసించారు. 2014లో ప్రారంభమైన ఈ సంస్థ, నేడు ఆసియాలోనే అతిపెద్ద పాప్‌కార్న్ ప్రాసెసింగ్ కేంద్రంగా ఎదగడం, 8 రాష్ట్రాల్లో 17,500 మంది రైతులతో 40,000 ఎకరాల్లో సాగు చేస్తూ దేశంలోని 3,400 సినిమా థియేటర్లకు పాప్‌కార్న్‌ను సరఫరా చేయడం అసాధారణ విజయమని కొనియాడారు. సంస్థ ఎండీ పట్టాభిరామారావు గారి కుటుంబానికి వ్యాపార దక్షత, రైతులను ఆదుకునే వారసత్వం ఉన్నాయని గుర్తుచేశారు. వ్యవసాయ రంగంలో విలువ జోడింపు (ఖుశ్రీబవ-ాుాలుఎఉఱశీఅ) ప్రాధాన్యతను వివరిస్తూ, "ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా, అరటి, మామిడి, మిరప, పసుపు, పామాయిల్ వంటి ఎన్నో వాణిజ్య పంటలు పండుతున్నాయి. అయితే,



వాటిని ప్రాసెస్ చేసి, బ్రాండ్ సృష్టించి అంతర్జాతీయ మార్కెట్‌కు తీసుకెళ్లినప్పుడే రైతు రాజుగా ఎదుగుతాడు. గౌర్మే సంస్థ పొలం నుంచి వినియోగదారుడి వరకు ట్రేసబిలిటీతో ఒక పక్కా వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఇదే మోడల్‌ను రాష్ట్రంలోని ఇతర పంటలకు కూడా వర్తింపజేయాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

ప్రస్తుతం రాష్ట్రం నుంచి ఎగుమతి అవుతున్న ఆక్వా ఉత్పత్తుల్లో కేవలం 10 శాతం మాత్రమే ప్రాసెస్ అవుతోందని, దీనిని 60-70 శాతానికి పెంచగలిగితే ఉపాధి అవకాశాలు, విదేశీ మారక ద్రవ్యం భారీగా పెరుగుతాయని విశ్లేషించారు. రాష్ట్రంలో నీటి భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. "ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో 52 శాతం వర్షపాతం లోటు ఏర్పడింది. అయినప్పటికీ, గతంలో నిర్మించిన పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు తరలించి రైతులను కొంతవరకు ఆదుకోగలిగాం. నూజివీడు ప్రాంత భవిష్యత్తును మార్చే చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును న్యాయపరమైన అడ్డంకులు తొలగించి త్వరలోనే పూర్తి చేస్తాం. దశాబ్దాల కల అయిన వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ఈ ఆగస్టు 31న జాతికి అంకితం చేస్తున్నాం. పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి నీటిని అందిస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు. దేశంలోని నదుల అనుసంధానం ఆవశ్యకతను నొక్కిచెబుతూ, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ఈ ఆశయానికి మద్దతునివ్వడం అభినందనీయమన్నారు. "గోదావరి, కృష్ణా, తుంగభద్ర, పెన్నా, కావేరి నదులను అనుసంధానిస్తే నాలుగు దక్షిణాది రాష్ట్రాల నీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయి. ఇదే స్ఫూర్తితో గంగ-బ్రహ్మపుత్ర నదుల నీటిని కూడా సద్వినియోగం చేసుకోగలిగితే దేశ భవిష్యత్తు అప్రతిహతంగా ముందుకు సాగుతుంది" అని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, పది మందికి ఉద్యోగాలు ఇచ్చే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. టెక్నాలజీని వ్యవసాయంతో అనుసంధానించి ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోకి వస్తే ఆకాశమే హద్దుగా రాణించవచ్చని సూచించారు. గౌర్మే సంస్థ చూపిన 'అవుట్ ఆఫ్ బాక్స్' ఆలోచనా విధానం రాష్ట్రంలోని యువతకు స్ఫూర్తిదాయకమని, ఇలాంటి వినూత్న స్టార్టప్‌లకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## 'నా అమెరికా పర్యటన రద్దు.. తెలంగాణ ప్రజలకే అవమానం'

మొదటి పేజి తరువాయి

నా విదేశీ పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడం సరైనది కాదు. ఈ వైఖరిని అందరూ తప్పుబడుతున్నారు. 'వికసిత్ భారత్' ప్రణాళికలో భాగంగానే మేము 'తెలంగాణ రైజింగ్ 2047'ను ప్రకటించాం. ముఖ్యంగా విద్యా, క్రీడా రంగాలలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ పర్యటనను తలపెట్టాం. లండన్ పర్యటనకు అనుమతి ఇచ్చిన కేంద్రం, అమెరికా వెళ్లేందుకు మాత్రం నిరాకరించింది. అమెరికా పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించలేదనే కారణంతోనే కేంద్రం అనుమతి నిరాకరించిందంటూ బీజేపీ నేతలు చేస్తున్న ప్రచారంలో నిజం లేదు. కొందరు బీజేపీ నేతలు కావాలనే కేంద్రాన్ని తప్పుదోవ పట్టించారు. నేను లండన్, అమెరికా పర్యటనల పూర్తి వివరాలను కేంద్ర ప్రభుత్వానికి ముందుగానే అందించా. కేంద్రం కేవలం రాజకీయ కారణాలతోనే నా అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించింది. నా పర్యటనను అడ్డుకోవడం అంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల్ని అవమానించడమే. కేంద్రం నిర్ణయాన్ని తెలంగాణ ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలి. ఇది నాకు జరిగిన అవమానం కాదు.. తెలంగాణ జరిగిన అవమానం. తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపిస్తోంది. ఈ వివక్షను సహించేది లేదు. పార్లమెంట్‌లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తాం. తెలంగాణ బీజేపీ ఎంపీలకు అభివృద్ధి అవసరం లేదా?. కేంద్రం తీరు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం. ఒక రాష్ట్ర సీఎం పర్యటనను అడ్డుకోవడం ఆషామాషీ కాదు. నా పర్యటనను అడ్డుకోవచ్చు. కానీ ఆలోచనను కాదు. సీఎం పర్యటనను అడ్డుకోవడం అంటే తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమే. విదేశాల్లో ఉండి మాట్లాడితే దేశ ద్రోహి అనేవారు. అందుకే ఇక్కడికి వచ్చి మాట్లాడుతున్నా' అని వ్యాఖ్యానించారు.

## రేవంత్‌తో భట్టి అత్యవసర భేటీ.. కొండా సురేఖ అంశంపైనే ప్రధాన చర్చ?

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో వరుస పరిణామాల వేళ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అత్యవసరంగా సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిణామాలతో పాటు మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు, వాటి తర్వాత చోటుచేసుకున్న పరిణామాలపై ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. కొన్ని రోజులుగా వివాదాస్పద అంశాలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి. ఈ వ్యవహారాలు కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠపై చూపుతున్న ప్రభావంపైనా ఇరువురు నేతలు చర్చించినట్లు తెలుస్తోంది. కొండా సురేఖ అంశంలో ప్రభుత్వం తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సమాలోచనలు చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారానికి ఎలా ముగింపు పలకాలి? పార్టీపై ప్రభావం పడకుండా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి? అనే అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో పాలనాపరమైన అంశాలు, వివిధ శాఖల పనితీరుపైనా సమావేశంలో చర్చించినట్లు సమాచారం. రాబోయే రోజుల్లో ప్రభుత్వం అనుసరించాల్సిన రాజకీయ వ్యూహంపైనా ఇరువురు నేతలు చర్చించినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి భేటీకి ప్రాధాన్యం ఏర్పడటంతో కాంగ్రెస్ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. సమావేశం తర్వాత ఎలాంటి నిర్ణయాలు వెలువడతాయన్న దానిపై ఆసక్తి నెలకొంది.

## 2027 సంక్రాంతి నుంచి 'అన్నపూర్ణి సూపర్ సిక్స్' అమలు

తమిళనాడు: తమిళనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ సోమవారం పలు కీలక సంక్షేమ పథకాలను ప్రకటించారు. ఏడాదికి మూడు ఉచిత ఎల్పీజీ సిలిండర్లు అందించే పథకంతో పాటు ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. 'అన్నపూర్ణి సూపర్ సిక్స్' పేరుతో గ్యాస్ సిలిండర్ల పథకం అమల్లోకి రానుంది. 2027 సంక్రాంతి నుంచి దీనిని ప్రారంభించనున్నారు. ఏటా రూ.2.5 లక్షల లోపు ఆదాయం ఉన్న కుటుంబాలకు ఈ ప్రయోజనం వర్తిస్తుంది. సుమారు 1.30 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. అర్హులైన కుటుంబాలు కొనుగోలు చేసే మూడు గ్యాస్ సిలిండర్ల ఖర్చును నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు. ఈ పథకానికి ఏటా సుమారు రూ.4,000 కోట్ల వ్యయం అవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. గల్ఫ్ ప్రాంతంలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులతో గ్యాస్ కొరత, ధరల పెరుగుదల కుటుంబాలపై అదనపు భారాన్ని మోపాయని విజయ్ తెలిపారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం పరిధిని ప్రభుత్వం విస్తరించింది. ఇకపై సాధారణ బస్సులతో పాటు ఎక్స్‌ప్రెస్, ఎల్ఎస్ఎస్, డీలక్స్ బస్సుల్లోనూ మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. జిల్లాల మధ్య నడిచే బస్సుల్లోనూ ఈ సదుపాయం కల్పించనున్నారు. 'వెట్రి పయనం' పేరుతో అక్టోబర్ 2 నుంచి ఈ విస్తరణ అమల్లోకి వస్తుంది. ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నట్లు విజయ్ ప్రకటించారు. చెన్నై సమీపంలోని పరందూర్ విమానాశ్రయ ప్రాజెక్టుపై విజయ్ మరోసారి తన వ్యతిరేకతను స్పష్టం చేశారు. ప్రాజెక్టుతో ప్రభావితమయ్యే కుటుంబాల పక్షాన నిలుస్తామని చెప్పారు. ప్రత్యామ్నాయ ప్రాంతాలను ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. ప్రస్తుత మీనంబాక్కం, చెన్నై విమానాశ్రయంలోని కొత్త టెర్మినల్-5 నిర్మించనున్నట్లు కూడా ప్రకటించారు.

## 22ఏ బాధితులకు న్యాయం చేసి తీరుతాం..

హైదరాబాద్: ప్రస్తుతం హైదరాబాద్ కోర్‌లో 22ఏ అంశం ఎంతో జఠిలంగా మారిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ అన్నారు. 22ఏ బాధితులకు ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లో న్యాయం చేసి తీరుతుందన్నారు. హైదరాబాద్‌లో (సోమవారం) ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. అబద్ధాలతో ప్రతిపక్షం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని.. ఈ అంశంలో ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని మంత్రి తేల్చిచెప్పారు. మంత్రి మాట్లాడుతూ.. ప్లాట్ల బుకింగ్ కోసం డబ్బులు చెల్లించిన వారికి నగదు వెనక్కి ఇస్తాం. ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబరు పనిచేయడం లేదని బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు చేస్తోంది. ఇప్పటివరకూ ఆ నంబర్‌కు వేలాదిగా కాల్స్ వచ్చాయి. క్యూర్ ప్రాంతంలోని రైతుల సమస్యలను చర్చించాం. స్లాట్ బుకింగ్ చేసుకున్న వారికి రిజిస్ట్రేషన్లు చేస్తాం. ఫాస్ట్ ట్రాక్‌లో రిజిస్ట్రేషన్లు చేస్తాం. అని మంత్రి అన్నారు.

### సెక్షన్ 22ఏ సమస్య ఏంటి?

రిజిస్ట్రేషన్ చట్టం, 1908లోని సెక్షన్ 22ఏ ప్రకారం ప్రభుత్వ భూములు, దేవాదాయ, వక్ఫ్ ఆస్తులు, అసైన్డ్ భూములు, భూదాన భూములు, కోర్టు వివాదాల్లో ఉన్న ఆస్తుల రిజిస్ట్రేషన్లను నిలిపివేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. అయితే ఇటీవల ప్రభుత్వం తీసుకవచ్చిన 'భూ భారతి'లో 2026 ఏప్రిల్‌లో రెవెన్యూ శాఖ నిషేధిత ఆస్తుల జాబితాను నవీకరించింది. ఈ ప్రక్రియలో అధికారులు సరైన పరిశీలన లేకుండానే జాబితాలను సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలకు పంపారు. ఒకే సర్వే నంబర్‌లో కొంత భాగం ప్రభుత్వ భూమి ఉంటే, ఆ సర్వే నంబర్‌లోని మొత్తం ప్రైవేట్ పట్టా భూములను కూడా నిషేధిత జాబితాలో చేర్చడంతో ఈ గందరగోళం తలెత్తింది.

### భయపడాల్సిన అవసరం లేదు వాళ్లకు డబ్బులు వాపస్

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాల్లో ఈ సమస్య తీవ్రత అధికంగా ఉంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ వంటి ఖరీదైన ప్రాంతాలతో పాటు, దశాబ్దాల క్రితం హుడా, హెచ్ఎండీఏ అనుమతులతో ఏర్పడిన కాలనీలు, అపార్ట్‌మెంట్లు కూడా ఈ జాబితాలో చేరాయి. రిజిస్ట్రేషన్ కోసం వెళ్లినప్పుడే తమ ఆస్తులు నిషేధిత జాబితాలో ఉన్నాయని యజమానులకు తెలియడంతో వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. దీంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది.

## ఆక్స్‌ఫర్డ్‌తో తెలంగాణ ఒప్పందం చేసుకోనుంది

హైదరాబాద్: అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది తనకు జరిగిన అవమానం కాదని.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానమని అన్నారు. కేంద్రం తీరు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని విమర్శించారు. బ్రిటన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. బ్రిటన్ పర్యటనకు అనుమతించారని, కానీ అమెరికా పర్యటనకు మాత్రం అనుమతి ఇవ్వలేదన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌తో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నామని చెప్పారు. తన పర్యటనలో ఎలాంటి దాపరికం లేదని స్పష్టం చేశారు. ఏదైనా దాపరికం ఉందని విదేశాంగ శాఖ భావిస్తే అందుకు కారణాలను స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. విదేశాల్లో ఉన్నప్పుడే ఈ అంశంపై స్పందిస్తే తనను దేశద్రోహి అంటారని రేవంత్ అన్నారు. అందుకే భారత్‌కు తిరిగొచ్చిన తర్వాత స్పందిస్తున్నానని చెప్పారు. తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడమే తన పర్యటన ఉద్దేశమని తెలిపారు. అమెరికా పర్యటనకు తాను వెళ్లలేకపోయినా రాష్ట్ర అధికారులు అక్కడికి వెళ్లారని రేవంత్ చెప్పారు. పెట్టుబడులు, అంతర్జాతీయ సంస్థలతో సంబంధాల విషయంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీతో ఒప్పందం చేసుకోబోతున్నామని తెలిపారు. గుజరాత్ సీఎంకు విదేశీ పర్యటనలకు అనుమతులు ఇస్తున్నారని రేవంత్ అన్నారు. తెలంగాణ సీఎంకు మాత్రం ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇది వివక్షకు నిదర్శనమని ఆరోపించారు. గుజరాత్ గుత్తాధిపత్యానికి ఇదే ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడాన్ని అడ్డుకోవడమే కేంద్రం నిర్ణయం ఉద్దేశమని రేవంత్ విమర్శించారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు గుజరాత్‌కు మద్దతు ఇస్తున్నారా అని ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధి బీజేపీ ఎంపీలకు అవసరం లేదా అని నిలదీశారు.

## నాడు తిరుమలను కాపాడుకున్నాం, ఇప్పుడు శబరిమల కోసం పోరాడదాం: పీవీఎన్ మాధవ్

అమరావతి: హిందూ ధర్మం, దేవాలయ వ్యవస్థలను నాశనం చేసేందుకు పెద్ద కుట్ర జరుగుతోందని, శబరిమల పవిత్రతను కాపాడటానికి అయ్యప్ప భక్తులు, హిందూ సమాజం నడుం బిగించాలని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సోమవారం జరిగిన అయ్యప్ప గురుస్వాముల రాష్ట్ర సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ, నాస్తికులు, కొందరు అన్యమతస్థులు హిందూ ధర్మంపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. గతంలో తిరుమలలో ఏడుకొండలను రెండు కొండలుగా మార్చేందుకు, ఆచారాలను మార్చేందుకు ప్రయత్నాలు జరిగాయని గుర్తు చేశారు. అప్పుడు హిందూ సమాజం పోరాడి తిరుమల పవిత్రతను కాపాడుకుందని, అదే స్ఫూర్తితో ఇప్పుడు శబరిమల రక్షణకు కూడా పోరాడాలన్నారు. "స్వామియే శరణమయ్యప్ప అంటూనే, ధర్మాన్ని నాశనం చేసే శక్తుల పీచమణిచేందుకు కూడా సిద్ధం కావాలి" అని ఆయన ఉద్బోధించారు. ఈ సమావేశంలో పాల్గొన్న టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. అయ్యప్ప భక్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కేరళలోని ప్రభుత్వం మాటల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదని విమర్శించారు. గతంలో టీటీడీ నిధులపై జరిగిన చర్చను ప్రస్తావిస్తూ, "వెంకటేశ్వర స్వామి వడ్డీ కాసుల వాడే కానీ, వడ్డీ వ్యాపారి కాదు" అని తాను అధికారులకు స్పష్టం చేసినట్లు తెలిపారు. టీటీడీ చట్టం ప్రకారం ఇతర దేవాలయాల్లో అన్నప్రసాదం అందించేందుకు అవకాశం ఉందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేలా మాధవ్‌తో చర్చిస్తామన్నారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో భక్తులు లేవనెత్తిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఇది కేవలం అయ్యప్ప భక్తుల సమస్య కాదని, యావత్ హిందువుల సమస్యగా భావించి పరిష్కారం కోసం కలిసికట్టుగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు.

## ఏలూరులో ఉపరాష్ట్రపతితో కలిసి కొత్తరకం పాప్‌కార్న్ సీడ్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగంలో ఒక నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ఏలూరు జిల్లా, ముసునూరు మండలంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబు సంయుక్తంగా కీలక ఆవిష్కరణ చేశారు. దేశంలోనే తొలిసారిగా అభివృద్ధి చేసిన నాన్-జీఎంవో (జన్యుపరమైన మార్పులు లేని) పాప్‌కార్న్ మెయిజ్ హైబ్రిడ్ విత్తనాన్ని వారు లాంఛనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యవసాయ రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు విచ్చేసిన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు ముసునూరు మండలం కాత్రేనిపాడు వద్ద ఘన స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌లు ఉపరాష్ట్రపతిని సాదరంగా ఆహ్వానించి వేదిక వద్దకు తోడ్కొని వెళ్లారు. విజయవాడలోని క్యాంప్ కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా విచ్చేశారు. 'గోర్మే పాప్‌కార్నికా' సంస్థ ఆధ్వర్యంలో ఈ నూతన హైబ్రిడ్ వంగడాన్ని అభివృద్ధి చేశారు. ఇదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాప్‌కార్న్ ప్రాసెసింగ్ యూనిట్, ఆసియా ఖండంలోనే అతిపెద్ద ప్రాసెసింగ్ కేంద్రాల్లో ఒకటిగా గుర్తింపు పొందడం విశేషం. ఈ సంస్థ ఇప్పటికే దేశవ్యాప్తంగా వేలాది మంది రైతులతో ఒప్పందాలు కుదుర్చుకుని, వేల ఎకరాల్లో పాప్‌కార్న్ సాగును ప్రోత్సహిస్తోంది. దేశంలోని అనేక మల్టీప్లెక్స్‌లు, సినిమా థియేటర్లకు పాప్‌కార్న్ సరఫరా చేయడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సందర్భంగా, వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. నాన్-జీఎంవో వంటి ఆరోగ్యకరమైన ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఏపీ రైతులకు మంచి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నూతన ఆవిష్కరణ స్థానిక రైతులకు గొప్ప వరం కానుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## 19 ఏళ్ల కేరళ యువతి సంచలనం.. మిస్ యూనివర్స్ ఇండియా 2026 కిరీటం



ఢిల్లీ: కేరళకు చెందిన 19 ఏళ్ల కజియా లిజ్ మెజో 'మిస్ యూనివర్స్ ఇండియా 2026' కిరీటం దక్కించుకుంది. జైపూర్‌లోని జీ స్టూడియోస్‌లో ఆదివారం జరిగిన గ్రాండ్ ఫినాలేలో ఆమె విజేతగా నిలిచింది. దేశవ్యాప్తంగా పోటీపడిన 52 మంది ఫైనలిస్టులను వెనక్కి నెట్టి టైటిల్ సొంతం చేసుకుంది. మిస్ యూనివర్స్ ఇండియా 2025 విజేత మానికా విశ్వకర్మ ఆమెకు కిరీటం అలంకరించారు. దీంతో నవంబర్‌లో ప్యూర్టోరికోలో జరిగే 75వ మిస్ యూనివర్స్ పోటీలో భారత్ తరఫున కజియా ప్రాతినిధ్యం వహించనుంది. కిరీటం దక్కిన అనంతరం కజియా ఆనందం వ్యక్తం చేసింది. ఈ కిరీటం కోసం మూడేళ్లకు పైగా కష్టపడ్డానని తెలిపింది. తన సొంత రాష్ట్రం కేరళకు ఈ విజయాన్ని తీసుకెళ్లడం ఎంతో గర్వంగా ఉందని చెప్పింది. 19 ఏళ్ల వయసులో ఇంత పెద్ద వేదికపై నిలవడానికి ఎంతో ధైర్యం అవసరమైందని కజియా పేర్కొంది. తనపై తనకు నమ్మకం పెంచుకోవడం అతిపెద్ద సవాలుగా భావించానని తెలిపింది. భారత్‌కు మిస్ యూనివర్స్ కిరీటం తీసుకురావడమే తన తొలి లక్ష్యమని కజియా చెప్పింది. తాను చేసే ప్రతి పనిలో భారత్, కేరళకు ప్రాతినిధ్యం వహించాలనుకుంటున్నట్లు తెలిపింది. విజేతను ఎంపిక చేసిన జడ్జింగ్ ప్యానెల్‌లో మాజీ మిస్ యూనివర్స్ సుస్మితా సేన్, ఉర్వశి రౌతేలా, రియా సింఘా, పర్యావరణవేత్త ప్రగ్యా కపూర్ ఉన్నారు. సెలీనా జైట్లీ కూడా జడ్జిగా వ్యవహరించారు. వైష్ణవి గణేశ్ తొలి రన్నరప్‌గా నిలిచింది. ఆమెకు మిస్ ఇంటర్నేషనల్ ఇండియా 2026 టైటిల్ దక్కింది. అనుశ్రీ సాతవ్లేకర్ రెండో రన్నరప్‌గా నిలిచింది. తేజస్విని శ్రీవాస్తవ మూడో రన్నరప్, అనుభా వశిష్ఠ్ చౌదరి నాలుగో రన్నరప్‌గా నిలిచారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## నూతన అడ్వాన్స్‌డ్ లివర్ గ్యాస్ట్రో సెంటర్ ప్రారంభం

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, బాలసముద్రంలోని శ్రీలక్ష్మి టెస్ట్ ట్యూబ్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శశ్రీక్ అడ్వాన్స్‌డ్ లివర్ గ్యాస్ట్రో సెంటర్‌ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదివారం ముఖ్య అతిథిగా హాజరై



ప్రారంభించారు.ఎంతోకాలంగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న శ్రీలక్ష్మి హాస్పిటల్‌లో అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఈ నూతన లివర్ గ్యాస్ట్రో సెంటర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నిపుణులైన వైద్యుల సేవలతో ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు.లివర్, జీర్ణకోశ సంబంధిత వ్యాధులకు అత్యాధునిక వైద్య సేవలు అందించే ఈ సెంటర్ ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్యం అందించేలా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా నూతన అడ్వాన్స్‌డ్ లివర్ గ్యాస్ట్రో సెంటర్ డా శ్రీ లక్ష్మి,డా శశ్రీక్ లను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## ఈనెల 26న రత్న ఫంక్షన్ హాల్ లో , తపస్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 26వ తేదీన నల్గొండ పట్టణ కేంద్రంలోని రత్న ఫంక్షన్ హాల్ నందు ఉదయం 10:00 గంటలకి జిల్లా స్థాయిలో "గురువందన కార్యక్రమం" నిర్వహిస్తున్నామని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిని భాస్కర్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేణిగుంట్ల రాజశేఖర్ లు వెల్లడించారు. సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.జ్ఞాన సంపదకు నిలయమైన గురువు గొప్పతనాన్ని,గురువు ఔన్నత్యాన్ని చాటడానికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ గురువందనం కార్యక్రమంలో జిల్లాలో అత్యుత్తమ పనితీరు కనపరుస్తున్న గురువులను సంఘాలకు అతీతంగా ప్రభుత్వ /స్థానిక సంస్థల పాఠశాలలు,మోడల్ స్కూల్స్,రెసిడెన్షియల్ స్కూల్స్ , కేజీబీవీ పాఠశాలల నుండి ఆయా మండల విద్యాధికారులు,ప్రధానోపాధ్యాయులు,ప్రిన్సిపల్స్, ఎస్ ఓ లు ,మండల బాధ్యుల ఉమ్మడి సలహాలు సూచనలతో ఎంపిక చేసి సన్మానించడం జరుగుతుంది అన్నారుఇట్టి మహోన్నత కార్యక్రమంనకు ఉపాధ్యాయులుగా మనందరం హాజరై గురువులకు వందనాలు పలుకుదాము.ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏ.వి.యన్.రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారు.కావున ఈ కార్యక్రమానికి నల్గొండ జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ ముగింపు సభలను జయప్రదం చేయండి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,సెప్టెంబర్ 28, 29, 30 తేదీలలో హనుమకొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న అఖిల భారత విద్యార్థి సమాఖ్య 90వ వార్షికోత్సవ ముగింపు సభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర యూనివర్సిటీల ఇన్‌చార్జ్ రెహమాన్ పిలుపునిచ్చారు.కాకతీయ యూనివర్సిటీ గెస్ట్‌హౌస్‌లో యూనివర్సిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు పోరాట మార్గాన్ని ఎంచుకున్నారని తెలిపారు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా సుమారు 90 వేల పాఠశాలలు మూతపడ్డాయని పేర్కొన్నారు.తెలంగాణలో పాలిటెక్నిక్ విద్యను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడం ద్వారా విద్యను మరింత కార్పొరేటీకరణ వైపు తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. యూనివర్సిటీలలో సుమారు 70 శాతం టీచింగ్, నాన్-టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేసే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను దూరం చేసే విధానాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.విద్యారంగ పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలిహనుమకొండ జిల్లా కార్యదర్శి భాష బోయిన సంతోష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 28, 29, 30 తేదీలలో హనుమకొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఏఐఎస్ఎఫ్ 90వ వసంతాల వార్షికోత్సవ ముగింపు సభలను జయప్రదం చేయాలని విద్యార్థులు, మేధావులు, విద్యావేత్తలు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పల్లె నుంచి పట్టణం వరకు గంజాయి వంటి మత్తు పదార్థాల విస్తరణ ఆందోళనకరంగా మారిందని అన్నారు. మత్తు పదార్థాల ప్రభావంతో హత్యలు, దోపిడీలు, మహిళలపై దాడులు వంటి నేరాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని విద్యాసంస్థల్లో కూడా మత్తు పదార్థాల ప్రభావం విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఇటీవల నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలో చోటుచేసుకున్న ప్రిన్సిపాల్ రూపా రెడ్డి హత్య ఘటనను ప్రస్తావిస్తూ, ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి నిందితులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని కోరారు. భవిష్యత్తులో విద్యాసంస్థల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వర్షాకాలంలో శిథిలావస్థకు చేరిన సంక్షేమ హాస్టళ్ల భవనాలు ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్నందున వాటిని వెంటనే పరిశీలించి, అవసరమైన చోట పాత భవనాలను తొలగించి నూతన భవనాలు నిర్మించాలని కోరారు. విద్యార్థులకు సంబంధించిన పెండింగ్ మెస్, కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని, ఖాళీగా ఉన్న ఎంఈఓ, టీచర్, డీఈవో పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి, విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఫీజుల భారాన్ని తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భవిష్యత్ విద్యార్థి ఉద్యమాల కార్యచరణకు హనుమకొండ వేదిక విద్యారంగ సమస్యలు, ప్రభుత్వ యూనివర్సిటీల పరిరక్షణ, విద్యార్థుల హక్కులు, సామాజిక సమస్యలపై క్షేత్రస్థాయిలో సమగ్ర చర్చ జరిగి, భవిష్యత్ విద్యార్థి ఉద్యమాలకు కార్యాచరణ రూపొందించేందుకు హనుమకొండ వేదిక కానుందని సంతోష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీపతి వినయ్, వేల్పుల చరణ్, కేయూ ఉపాధ్యక్షులు వంశీ, యాస్మిన్ సహాయ కార్యదర్శి అబ్బురబోయిన నాగరాజు, అనూష, జిల్లా సమితి సభ్యులు కందకట్ల అజయ్, రామ్ చరణ్ పాల్గొన్నారు.

## టిపిఈటిఎఫ్ నూతన జిల్లా అధ్యక్షుడిగా బొజ్జ జానీ ఏకగ్రీవ ఎన్నిక .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.టిపిఈటిఎఫ్ నల్గొండ జిల్లా నూతన కార్యవర్గాన్నీ ఎన్నుకొనుటకు, నల్గొండలోని ఎల్పిటి మార్కెట్లో వారి కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో నల్గొండ జిల్లా నూతన అధ్యక్షులుగా బొజ్జ జానీని ఎకగ్రీవంగా ఎన్నుకోగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వరాల స్వామి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శ కార్యవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికలు యూనియన్ సీనియర్ నాయకులు వరికుప్పల హనుమంతు, గౌరవ అధ్యక్షులు గుండా నాగయ్య సమక్షంలో నిర్వహించారు. తన కార్యవర్గంలో జనరల్ సెక్రటరీ వర్కల కృష్ణ, ఉపాధ్యక్షులు సముద్రాల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి అప్రోచ్, సహాయ కార్యదర్శిగా వంగాల రమేష్, సంయుక్త కార్యదర్శి షేక్ నదీమ్, ప్రచార కార్యదర్శిగా పట్టి కోటి పరమేష్, మల్లికార్జున్, కోశాధికారులు ఎండి జాహీర్,పైర్ల వెంకన్న,ఆర్గనైజర్ ఖాజా సలిముద్దీన్. ముఖ్య సలహాదారులుగా ఎండి షబ్బీర్ ఎండి గౌస్, మిట్ట కృష్ణారెడ్డి, వడ్డే దేవేందర్ రెడ్డి కూకుడాల చెన్నారెడ్డి, బుర్రి రవీందర్, సయ్యద్, అఖిల్,ఉద్దీన్ ఉన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం యూనియన్ అభివృద్ధికి కృషి చేయాలని కార్మికుల సమస్యల పరిష్కారంలో ముందు నడవాలని కోరారు.

## కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్.



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు ఆదిలాబాద్ : ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ ఏర్పాటు చేసినట్టు ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి తెలిపారు. పట్టణం లోని తన క్యాంపు కార్యాలయం ప్రజా సేవా భవన్ లో సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కు ఆయన హాజరయ్యారు. నియోజకవర్గంలోని ప్రజలు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ సమస్యల పై కంది శ్రీనివాస రెడ్డి కి వినతి పత్రాలు అందించారు. సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇప్పటివరకు ప్రజాదర్బార్ ద్వారా అనేక సమస్యలు పరిష్కారమయినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు, నాయకులు బండారి సతీష్ , ఇజ్జగిరి సంజయ్, ఖిజర్ పాషా, సుధాకర్ రెడ్డి లోక ప్రవీణ్ రెడ్డి, కొండ గంగాధర్ , మునిగెల నర్సింగ్ , మునిగెల విటల్, గుడిపల్లి నగేష్,శాంతన్ రావు,భోజారెడ్డి దాసరి ఆశన్న, షాహిద్ ఆలీ, మహబూబ్ , చరణ్ గౌడ్, రాందాస్ నాక్లే , బిక్కి గంగాధర్, అశోక్ ఠాక్రె, సుదర్శన్ అల్చెట్టి నాగన్న, కోలా నర్సింలు,సుఖేందర్ , అన్నపూర్ణ ,స్వాతి కాంబ్లే, మంచికట్ల ఆశమ్మ, శ్రీలేఖ,కావేటి జ్యోతి,సోనియా జుబేదా, రఫీఖ్, ఎంఏ షకీల్ ,వెంకట్ యాదవ్, బత్తుల శ్రీనివాస్, బాపూరావు,ఆత్రం నగేష్, కమలాబాయి, నితిన్ బోయర్,వేణుగోపాల రెడ్డి,వామన్,నిమ్మల గౌతం రెడ్డి ,ఆతిఖ్ , శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల మేరకే లే అవుట్లకు అనుమతులు జారీ జిల్లా కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట ఆగస్టు 24:ప్రభుత్వ నిబంధనలను అనుసరించి లే అవుట్లకు అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రియాంక స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో నిర్వహించిన జిల్లా లే అవుట్ కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లే అవుట్ల అనుమతుల జారీ విష యంలో అధికారులు అన్ని నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించి, పూర్తి స్థాయి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కమిటీ పరిశీ లనకు వచ్చిన జిల్లాలోని వివిధ ప్రాంతాలకు సంబం ధించిన 6 లే అవుట్ దర ఖాస్తులపై సంబంధిత శాఖల అధికారుల క్లియ రెన్స్ వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు.కమిటీ పరిశీలన అనంత రం 3 లే అవుట్లకు అను మతులు మంజూరు చేయ గా, మరో 3 లే అవుట్ల దర ఖాస్తులనుతిరస్కరించింది. లే అవుట్ అనుమతుల జారీ ప్రక్రియలో ఆన్‌లైన్ విధానం తీసుకురావడం వెనుక ప్రధాన ఉద్దేశ్యం ప్రక్రియను సులభతరం చేయడం, సమయాన్ని తగ్గించడం, అనవసరమైన భౌతిక సమావేశాలను నివారించడమేనని కలెక్టర్ తెలిపారు.ఆన్‌లైన్‌లో పరి శీలన పూర్తయిన తర్వాత కూడా ప్రతి దరఖాస్తుకు మళ్లీ భౌతిక సమావేశం నిర్వహిస్తే ప్రక్రియ రెట్టింపు అవుతుందని పేర్కొన్నారు. ఆన్‌లైన్ వెరిఫికేషన్ సమ యంలో ఏదైనా అధికారి లేదా కమిటీ సభ్యుడు అభ్యంతరం వ్యక్తం చేస్తే, ఆ అభ్యంతరాన్ని సిస్టమ్‌లోనే నమోదు చేసే విధానం ఉండాలని సూచించారు.అభ్యంతరం నమోదైన సందర్భంలో సంబంధిత ఫైల్‌ను తదుపరి స్థాయికి ఆటోమేటిక్‌గా పంపించేలా ప్రక్రియనురూపొందించవచ్చని తెలిపారు. అన్ని శాఖ ల అధికారులు ఆమోదించి న దరఖాస్తులకు మళ్లీ ప్రత్యేకంగా భౌతిక సమావేశం నిర్వహించా ల్సిన అవసరం లేకుండా, ఆన్‌లైన్‌లోనే తదుపరి ప్రక్రియకు ఫైల్‌ను పంపించే విధానం అమలు చేస్తే సమయం, శ్రమ రెండూ ఆదా అవుతాయని స్పష్టం చేశారు.ఏదైనా అంశంపై అభ్యంతరం ఉన్న దర ఖాస్తులను మాత్రమే భౌతిక సమావేశానికి తీసుకువచ్చి చర్చించి నిర్ణయం తీసుకునే విధానం మరింత సమర్థవం తంగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇకపై ప్రతి లే అవుట్‌లోనూ రహదారుల ఇరువైపులా మొక్కలు నాటే నిబంధనను ఖచ్చితం గా అమలు చేయాలని కలె క్టర్ సంబంధిత అధికారుల ను ఆదేశించారు. పర్యావర ణ పరిరక్షణకు, లే అవుట్ల లో పచ్చదనం పెంపొందిం చేందుకు ఈ నిబంధనను తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావే శంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను, పంచాయతీరాజ్ ఈఈ అశోక్, నీటిపారుదల శాఖ ఈఈ సాల్మన్, ఆర్‌అండ్‌బీ ఈఈ వెంకట రమణయ్య, డీటీసీపీఓ కిరణ్, కోస్గి, మక్తల్, మద్దూరు టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలి

కరువు పరిస్థితుల్లో తాగునీటి కోసం తక్షణ చర్యలు చేపట్టాలి

కేంద్రం, కర్ణాటక, ఏపీ ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలి

సి.పి.ఐ.(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ . ఎల్‌నినో ప్రభావంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కరువు పరిస్థితులు తీవ్రంగా మారాయని, చెరువులు, కుంటలు ఎండిపోవడంతో పాటు బోర్లు కూడా వట్టిపోతున్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ప్రజలు, పశువులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో నాగార్జునసాగర్ నుంచి సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి దాని పరిధిలోని రిజర్వాయర్లు, చెరువులు, కుంటలను నింపాలని డిమాండ్ చేశారు.సోమవారం నల్లగొండలోని సీపీఐ(ఎం) దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని అనేక ప్రాంతాల్లో తీవ్రమైన ఎండల కారణంగా నీటి వనరులు ఎండిపోయాయని తెలిపారు. రైతులు వర్షాలపై ఆశతో బోర్ల ఆధారంగా వరి, మెట్ట పంటలు సాగు చేశారని, ప్రస్తుతం నీటి కొరతతో పంటల పరిస్థితి ఆందోళనకరంగా మారుతోందన్నారు.నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం 534 అడుగుల వరకు నీరు ఉందని, 34,438 క్యూసెక్కుల వరద నీరు వస్తోందని జూలకంటి తెలిపారు. ఎగువన ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల ప్రాజెక్టులు నిండిన పరిస్థితుల్లో కృష్ణా జలాలను దిగువకు విడుదల చేయించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలతో చర్చించి నీటిని దిగువకు విడుదల చేసేలా ఒత్తిడి తేవాలని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వం, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ)పై కూడా ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ప్రాజెక్టులు పూర్తిగా నిండిన తర్వాతే దిగువకు నీటిని విడుదల చేస్తామనే విధానం కాకుండా, వచ్చిన నీటిని దామాషా పద్ధతిలో వినియోగించుకునేలా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.కృష్ణా నదిపై ఎగువ ప్రాంతాల్లోని ప్రాజెక్టుల నుంచి నీటి వినియోగం జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ దిగువ ప్రాంతాల




అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. కరువు తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని నీటి కోసం కేంద్రం, పొరుగు రాష్ట్రాలపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.నాగార్జునసాగర్ ఎడమ కాలువతో పాటు ఎస్-ఎల్‌బీసీకి కూడా నీటిని విడుదల చేయాలని జూలకంటి రంగారెడ్డి కోరారు. నల్లగొండ, దేవరకొండ, మునుగోడు, నకిరేకల్ తదితర ప్రాంతాల్లో తాగునీటి సమస్యను కొంతవరకు పరిష్కరించడంతో పాటు, మార్గమధ్యంలోని చెరువులను నింపేందుకు అవకాశం ఉంటుందన్నారు. చెరువులు నిండితే భూగర్భజలాలు పెరిగి బోర్ల ద్వారా నీటి లభ్యత మెరుగుపడుతుందని తెలిపారు.ప్రభుత్వం స్పందించకపోతే రైతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాల్సి వస్తుందని జూలకంటి రంగారెడ్డి హెచ్చరించారు. సాగర్ ఎడమ కాలువ, ఎస్ఎల్‌బీసీకి తక్షణమే నీటిని విడుదల చేయించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

**ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించకుండా ప్రభుత్వం కాలయాపన**

**కృష్ణా జలాల కోసం కేంద్రం, కర్ణాటక ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలి.**

**సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి.**

వర్షాభావ పరిస్థితులతో రైతాంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. వర్షాలు కురుస్తాయని ఆశించి రైతులు సాగు చేసిన పత్తి, మిర్చి తదితర పంటలు నీటి కొరతతో ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించకుండా కాలయాపన చేయడం విచారకరమన్నారు.కరువు పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే స్పందించి నీటి లభ్యతను పెంచేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. శ్రీశైలం నీటిని పక్క రాష్ట్రాలు వినియోగించుకుంటున్న సమయంలో తెలంగాణకు రావాల్సిన నీటిని ఎందుకు వినియోగించుకోలేకపోతున్నారని ప్రశ్నించారు. కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)పై ఒత్తిడి తీసుకువచ్చి తెలంగాణకు న్యాయంగా రావాల్సిన నీటి వాటాను సాధించాలని కోరారు.నీటి సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి సమగ్రంగా చర్చించాలని డిమాండ్ చేశారు. కర్ణాటకలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నందున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే ఆ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి తెలంగాణకు నీటిని విడుదల చేయించేలా చర్యలు చేపట్టాలన్నారు.నీటి సమస్యకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించకుండా రైతుల ప్రైవేట్ బోర్లు, బావులను స్వాధీనం చేసుకుంటామని అధికారులు నోటీసులు ఇవ్వడం, వారిని బెదిరించడం సరికాదని తుమ్మల వీరారెడ్డి అన్నారు. ముందుగా ప్రభుత్వం ఎగువ ప్రాంతాల నుంచి నీటిని తీసుకురావడానికి అన్ని ప్రయత్నాలు చేయాలని, అనివార్య పరిస్థితులు ఏర్పడితే రైతులతో చర్చించి వారి సహకారం తీసుకోవాలని సూచించారు.ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి నారీ ఐలయ్య, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ హాషం, వీరేపల్లి వెంకటేశ్వర్లు, చినపాక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత.. నెల రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే

4 వ డివిజన్ లో 1.కోటి19 లక్షల తో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని..



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు24(లోకల్ గైడ్ న్యూస్):పేదల సంక్షేమం, మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.హనుమాకొండ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 4వ డివిజన్ పరిధిలోని జ్యోతిబాస్ నగర్, పెద్దమ్మగడ్డ, అక్షర కాలనీ తదితర ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాలనీల్లో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం సుమారు రూ.1 కొటి.19 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు సోమవారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ 4వ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ తదితర మౌలిక వసతులను మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చేపట్టిన పనులకు కాలపరిమితిని నిర్దేశించి నెల రోజుల్లోగా పనులను పూర్తి చేసే విధంగా అధికారులకు, కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు.జ్యోతిబాస్ నగర్ కాలనీలో ఇప్పటికే ప్రధాన రహదారులు అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని, మిగిలి ఉన్న మరో రెండు చిన్న గల్లీల్లో కూడా ఈ నెలలోనే సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ వ్యవస్థ తదితర అంశాల్లో ఎక్కడా సమస్యలు లేకుండా సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో మౌలిక వసతుల కల్పనతో పాటు సంక్షేమ పథకాల అమలుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ కార్డులు, పెన్షన్లు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్ వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా పేదలు, స్లమ్ ప్రాంతాల్లో నివసించే కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పూర్తిస్థాయిలో అందేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు.ప్రజలు తమ హక్కులను వినియోగించుకోవడం తో పాటు తమ సమస్యలను నిర్భయంగా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే నాయిని పిలుపునిచ్చారు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ, వారి అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.కాలనీ అభివృద్ధి పనులకు స్థానిక ప్రజలు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారికి మెరుగైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం అభివృద్ధిలో కీలక భాగమని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని ప్రతి కాలనీని దశలవారీగా అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన జీవన వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు హనుమకొండ రాజేందర్,బాషాబోయిన కుమార్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, నాయకులు అంబేద్కర్ రాజు,మాజీ కార్పొరేటర్ బొద్ద డిన్న, అధికారులు, నాయకులు , కార్యకర్తలు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్
జనరల్ న్యూస్
మంగళవారం - 25 - ఆగష్టు - 2026

## బాపన్ పల్లిలో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ



నారాయణపేట ఆగస్టు 24:దామర్ గిద్ద మండలం బాపన్ పల్లి గ్రామంలో సోమవారంతో ఎస్ ఏ సి ఎస్, వై ఆర్ జి కేర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వ ర్యంలో ఎయిడ్స్ పైన అవగాహనా ర్యాలీ నిర్వహించారు.వాల్ పోస్టర్ విడుదల చేశారు.ఈ సంద ర్భంగా గ్రామ సర్పంచ్ గవినోళ్ల శ్రీనివాస్ సందర్భం గా మాట్లాడుతూ ఎయిడ్స్ పైన ప్రజలు పూర్తి అవగాహ నా కలిగి ఉండాలి అని అన్నారు. సురక్షత లైంగిక సంబంధం కలిగి ఉండాలి, ఆరోగ్య పద్ధతులు పాటించ లి అని కోరారు. ఈ కార్యక్ర మం లో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అశోక్, నర్సిం హా ఎరుకలి రాములు, గవి నోళ్ల జనార్దన్, ఉదయ్ కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## బంజారాహిల్స్, హైదరాబాద్ కేంద్రం ముందు మోకరిల్లి స్మార్ట్ మీటర్లు పెట్టే కుట్ర చేస్తున్న రేవంత్ సర్కార్

స్మార్ట్ మీటర్ల ద్వారా ఫ్రీ కరెంట్, ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే ఫ్రీ కరెంట్ ఎత్తివేసే కుట్రఎట్టి పరిస్థితుల్లో స్మార్ట్ మీటర్లు పెడితే ఊరుకునేది లేదుప్రభుత్వాన్ని హెచ్చరించిన తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవితకవిత గారి కామెంట్స్కేంద్రం తెచ్చిన కొత్త పథకంపై సంతకం పెట్టి రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు పెట్టే ప్రయత్నం రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తోందిగతంలో రైతులను ఇబ్బంది పెట్టేలా చేసిన నల్ల చట్టాల్లో భాగంగా తేవాలనుకున్న స్మార్ట్ మీటర్లను మళ్లీ తేవాలని కేంద్రం చేస్తున్న కుట్రలకు రేవంత్ సర్కార్ మోకరిల్లిందిఅదానీ వ్యాపారాన్ని ప్రోత్సహించేందుకు, ప్రజలకు నష్టం చేసేందుకు ఈ స్మార్ట్ మీటర్లను తెస్తున్నారుదీనికి సంబంధించి ప్రజల మైండ్ వాష్ చేసేందుకు ఇటీవలే నెక్లెస్ రోడ్ లో డెమో కార్యక్రమం పెట్టారుఎలక్ట్రిసిటీ డిపార్ట్ మెంట్ సీఎండీ కూడా స్మార్ట్ మీటర్లు తెస్తున్నామని చెప్పారుగతంలో మనం ఈఆర్సీలో గొడవ చేస్తే రైతుల బావికాడ మోటార్లకు మీటర్లు పెట్టమని చెప్పారుకానీ ఇప్పుడు ప్రతి ఇంటికి స్మార్ట్ మీటర్లు పెట్టే ప్రయత్నం చేస్తున్నారుతెలంగాణలో ఇప్పుడున్నవన్నీ కూడా స్మార్ట్ మీటర్లే. కానీ కొత్తగా తేనున్న స్మార్ట్ మీటర్ల ద్వారా చాలా నష్టం ఉంటుందిఈ మీటర్ల పెడితే మనం ముందే ఫోన్ లో రీఛార్జ్ చేసుకున్నట్లు ప్రీ పెయిడ్ రీఛార్జ్ చేసుకోవాలిదీని ద్వారా మనకు ఎప్పుడు రీఛార్జ్ అయిపోతే అప్పుడు కరెంట్ పోతుందియూపీలో ఇదే విధంగా మీటర్లు పెడితే ఆ మీటర్లను తీసి ఎలక్ట్రిసిటీ డిపార్ట్ మెంట్ ఆఫీస్ లలో ప్రజలు వేసి వెళ్తున్నారుపైగా స్మార్ట్ మీటర్ల కారణంగా ప్రభుత్వం ఇస్తామన్న 2 వందల యూనిట్ల ఫ్రీ కరెంట్ ఎత్తివేసే పరిస్థితి ఉంటుందిసెలూన్లకు ఇచ్చే ఫ్రీ కరెంట్ కు కూడా ఇబ్బంది అవుతుందిరేవంత్ రెడ్డి సర్కార్ కేంద్రం ముందు మోకరిల్లి తెలంగాణ ప్రజలకు నష్టం చేసే పనిచేస్తుందిస్మార్ట్ మీటర్ల కారణంగా ఫ్రీ కరెంట్, సెలూన్లకు ఇచ్చే కరెంట్, ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే సబ్సిడీ కరెంట్ ను ఎత్తివేసే ప్రమాదం ఉందికనుక ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ రక్షణ సేన ఇందుకు ఒప్పుకోదని హెచ్చరిస్తున్నాంముందు ఇప్పుడున్న మీటర్ల ద్వారానే 24 గంటల కరెంట్ ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేయాలిఆటిజన్లు, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేసి కరెంట్ సరఫరా బాగా ఉండేలా చూడాలిఎప్పుడు ప్రజల జేబులకు చిల్లు పెట్టే కార్యక్రమం కాకుండా వారికి మేలు చేసే పనిచేయాలిస్మార్ట్ మీటర్లు పెట్టాలన్న ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని హెచ్చరిస్తున్నాం

## 55 వ రోజుకు చేరిన లయన్స్ క్లబ్ నిరంతర 'అన్న దానం'



నారాయణపేట, ఆగస్టు వ 24 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణపే ట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం 55వ రోజు క్లబ్ అధ్య క్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కొనసాగింది.సోమవారం లయన్ సుధాకర్ గౌడ్ జన్మదినం సందర్భంగా అన్నదానాన్ని స్పాన్సర్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించారు.సత్యనారాయణ స్వామి కమాన్ వద్ద బాటసారులకు అన్నదానం చేశారు. లైన్స్ క్లబ్ అధ్యక్షు డు రవికుమార్ గౌడ్ మాట్లా డుతూ సమాజంలో అవస రమైన వారికి అండగా నిలవడం,సామాజిక బాధ్యతగాభావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ సభ్యులు హరినారాయ ణభటాడ్,భీమ్ చందర్ గౌడ్,ఆంజనేయులు,చక్రవర్తి,కృష్ణమూర్తి,కన్నా జగదీష్, శ్రీనివాస్ లాహో టి,రాజేష్ ,జనార్ధన్,సాయినాథ్ తదితరులు పాల్గొ న్నారు.

## మహనీయుల స్ఫూర్తితో భాగ్యనగర్ తండా అభివృద్ధికి కృషి

### సర్పంచ్ బానోత్ హీరాలాల్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో మహనీయుల చిత్రపటాల ఏర్పాటు



ఖమ్మం జిల్లా, కారేపల్లి, ఆగస్టు 24 (లోకల్ గైడ్) : స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయుల త్యాగాలు, వారి ఆశయాలు నేటి తరానికి నిరంతరం స్ఫూర్తినిచ్చేలా భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో మహనీయుల చిత్రపటాలను ఏర్పాటు చేశారు. స్వాతంత్ర్య పోరాటంలో ఎంతోమంది మహనీయులు చేసిన త్యాగాల ఫలితంగానే నేడు దేశ ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని సర్పంచ్ బానోత్ హీరాలాల్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ హీరాలాల్ మాట్లాడుతూ.. మహనీయుల చిత్రపటాలను కార్యాలయంలో ఏర్పాటు చేయడం ద్వారా వారి త్యాగాలను నిత్యం స్మరించుకునే అవకాశం ఉంటుందన్నారు. మహనీయుల చిత్రాలను చూసినప్పుడు స్వార్థానికి తావులేకుండా ప్రజల కోసం సేవ చేయాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో కలగాలన్న ఉద్దేశంతోనే చిత్రపటాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహనీయుల స్ఫూర్తితో భాగ్యనగర్ తండా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ బానోత్ హీరాలాల్ పిలుపునిచ్చారు.

## ఐటీడీఏ ముట్టడికి భారీ బందోబస్తు..

### ఎస్పీ ఆధ్వర్యంలో పర్యవేక్షణ..300 మందికి పైగా పోలీస్ బలగాలు



ఆదిలాబాద్ ఉట్నూర్,లోకల్ గైడ్ ఆగస్టు:ఆదివాసుల చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, పోలీస్ పోస్టుల భర్తీలో 75 శాతం రిజర్వేషన్ అవకాశం కల్పించాలని తదితర డిమాండ్లతో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలతో పాటు 300 మందికి పైగా పోలీస్ బలగాలను మోహరించారు.ఉదయం నుంచే ఎస్పీ అఖిల్ మహాజన్ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఐటీడీఏ కార్యాలయానికి వెళ్లే ప్రవేశ ద్వారాల వద్ద భారీ గేట్లను ఏర్పాటు చేసి పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ముట్టడి కార్యక్రమానికి ఆదివాసీలు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందని సమాచారం అందడంతో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ప్రధాన కూడళ్లలో కూడా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ప్రజలు ఒకే చోట గుమిగూడకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఐటీడీఏ ముట్టడి నేపథ్యంలో ఉట్నూర్ మార్కెట్లో బంద్ పాటించారు. ప్రధాన కూడళ్లతో పాటు ఐటీడీఏ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్, ఏఎస్పీ రిత్విక్ సాయి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు కొనసాగుతోంది.

## 12వ వార్డులో రూ.25 లక్షలతో సీసీ రోడ్డు పనులు

### నాణ్యతతో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి: మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్



లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 24:రంగారెడ్డి జిల్లాఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మున్సిపాలిటీ 12వ వార్డులో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో రూ.25 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్



పత్యా నాయక్ పరిశీలించారు.మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ నాగిళ్ల జగన్, కోఆప్షన్ సభ్యులు చుక్క అల్లాజీ గౌడ్, స్థానిక నాయకులు రాజు, వెంకటేష్లతో కలిసి చైర్మన్ పత్యా నాయక్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా? పనులు ఏ మేరకు పూర్తయ్యాయి? అనే అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్ మాట్లాడుతూ.. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టడం తమ ప్రధాన బాధ్యత అని అన్నారు. రూ.25 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఎలాంటి జాప్యం లేకుండా, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులను పర్యవేక్షించాలని మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డిని కోరారు.వినాయక చవితి నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలివినాయక చవితి పండుగను దృష్టిలో ఉంచుకుని రోడ్డు పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చైర్మన్ సూచించారు. పండుగ సమయంలో ప్రజలకు రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు.మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిర్దేశిత ప్రమాణాల ప్రకారం రోడ్డు నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వార్డు ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా పనులను వేగవంతం చేస్తామని పేర్కొన్నారు.కౌన్సిలర్ నాగిళ్ల జగన్, కోఆప్షన్ సభ్యులు చుక్క అల్లాజీ గౌడ్ మాట్లాడుతూ.. వార్డులో సీసీ రోడ్డు నిర్మాణంతో ప్రజలకు రాకపోకల సౌకర్యం మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతున్న మున్సిపల్ పాలకవర్గానికి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాలిగం రాకేష్‌కు ఆత్మీయ ఆహ్వానం



హైదరాబాద్ ,ఆగస్టు 24 (లోకల్ గైడ్ ప్రతినిధి) నూతన గృహప్రవేశ శుభకార్యానికి ముఖ్య అతిథిగా హాజరై ఆశీస్సులు అందించాలని కోరుతూ జాలిగం రాకేష్ గారిని శ్రీ చిన్నారెడ్డి--శ్రీమతి భారతి దంపతులు ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గృహప్రవేశ ఆహ్వాన పత్రికను అందజేసి, శుభకార్యానికి విచ్చేసి తమను ఆశీర్వదించాలని సాదరంగా కోరారు.

## సింగంపల్లిలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం

### పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 24:రంగారెడ్డి జిల్లా: ఆమనగల్లు మండలం సింగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, అర్హులైన లబ్ధిదారుల కుటుంబాలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా కటికర్ల నిర్మల, కీర్తిశేషులు రవీందర్ కుటుంబం, బండారి స్వప్న--శేఖర్, గండికోట రోజా--సత్యనారాయణ కుటుంబాలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించి, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. సొంతింటి కల సాకారం కావడంతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది.పేదల సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇల్లు అనేది జీవితంలో ఎంతో ముఖ్యమైన కల అని అన్నారు. ఆ కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత గూడు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పేదలకు సొంత ఇల్లు అందించడం ద్వారా వారి కుటుంబాలకు భరోసా కల్పించడంతో పాటు, గౌరవప్రదమైన జీవనానికి ప్రభుత్వం బాటలు వేస్తోందన్నారు.అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతకల్వకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పనులతో పాటు పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీఐ, ఎస్‌హెచ్ఓ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ సనమోని సత్యం, ఉపసర్పంచ్ రవీంద్ర, పంచాయతీ సెక్రటరీ కాటమయ్య, ఆదివాసీ రాష్ట్ర నాయకుడు కృష్ణ నాయక్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్ పాల్గొన్నారు.అలాగే కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, పర్వతాలు, వగ్గు మహేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఫరీద్, హీరా సింగ్ పాల్గొన్నారు.గ్రామస్తులు బండారి సత్తయ్య, చింతకింది కృష్ణయ్య, ఆమనగంటి నర్సింహ, బోడిగల రాంబాబు, ఆమనగంటి నరేందర్, కాటమోని రామకృష్ణ, దేరంగుల రాజు, కొండల్ రెడ్డి, రాఘవేందర్, దేవరశెట్టి మహేష్, నాజర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యేకు, అధికారులకు తమ అభినందనలు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంతో సింగంపల్లి గ్రామంలో లబ్ధిదారుల కుటుంబాల్లో సంతోషం నెలకొంది. తమ సొంతింటి కలను సాకారం చేసిన ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## సాగునీరు అందక ఎండుతున్న పంటలు... మాగనూరు పెద్దవాగు పరివాహక రైతుల ఆందోళన

### ఎల్నినో ప్రభావంతో సగానికి తగ్గిన సాగు

### సంగంబండ ప్రాజెక్టు నీటిని వాగులో వదిలి ఆదుకోవాలంటున్న రైతులు



నారాయణపేట ఆగస్టు 24:నారాయణపేట జిల్లా రైతులు ఈ సారి ఎల్నినో ప్రభావంతో కకావికలం అవుతున్నారు.వర్షాలు లేక బోరు బావులు ఇంకిపోయి రైతులే స్వచ్ఛందంగా పంట సాగు ను సగానికి కుదించు కున్నారు.వర్షాకాలం ఇంకా కేవలం ఒక నెల రోజులు మాత్రమే మిగిలి ఉంది. కడిచిన మూడు నెలల కాలంలో ఇంతవరకు సాధారణ వర్షపాతం నమోదు కాలేదు.ఎల్నినో ప్రభావం ఉండడంతో భారీ వర్షాలు రానున్న రోజుల్లో కురిసే అవకాశాలు లేవని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.దాంతో రైతులు ఇప్పటికే ఎకరాకు 20 వేల వరకు పెట్టుబడి పెట్టి సాగు చేశారు.కాగా బోర్లలో నీటి మట్టం రోజు రోజుకు పడిపో తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నా రు.ప్రధానంగా జిల్లాలోని మక్తల్ నియోజకవర్గంలో మక్తల్,మాగనూర్ మండ లాల్లో మాగనూరు పెద్ద వాగు పరివాహక ప్రాంతా ల్లో రైతులు 15 నుంచి 20 వేల ఎకరాల వరకు వరి సాగు చేశారు.అయితే ఈ సారి వర్షాలు లేక అలాగే ఇసుక తోడేయడంతో మాగనూరు పెద్దవాగు పూర్తిగా వట్టిపోయింది. దాంతో వాగు పరివాహక ప్రాంతా ల్లో ఉన్న బోర్లు మొత్తంగా అడుగంటి పోయాయి.దాంతో వరి పంట కలుపు తీసే వరకు పెరిగింది.అయితే ఇప్పుడే బోర్లు ఇంకిపోయి వరి మడులు బీటలు వారి ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తమ పంటలను కాపాడాలంటే సంగంబండ ప్రాజెక్టు నీటిని మాగనూర్ పెద్దవాగు కు వదిలితే పెద్ద వాగు పరివా హక ప్రాంతాల్లో ఉన్న బోర్లు రీఛార్జి అయి బోర్లలో నీటి మట్టం పెరిగి తమ పంటల కు సాగునీరు అందుతుం దని కోరుతున్నారు.తమ పరిస్థిని గమనించి ప్రభుత్వం,అధికారులు చొరవ తీసుకుని సంగంబండ ప్రాజెక్టు నీటిని పెద్ద వాగులోకి విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.పంట ఎండిపోయింది రైతు అంజప్ప మాగనూరు పెద్దవాగు పరివాహక ప్రాంతా ల్లో సాగు చేసిన తమ వరి పంట సాగు నీరు అందక ఎండిపోతోందని రైతు టి.అంజప్ప ఆవేదన వ్యక్తం చేశారు.ఎకరాకు 20 వేల పెట్టుబడి పెట్టామని బోర్లలో నీరు లేక పంటకు నీరు అందడం లేదు.దాంతో ఏపుగా పెరిగిన వరి బీటలు వాడుతున్నది.సాగునీరు అందించాలని ఆదికారులను కోరారు.సంగంబండ నీరే శరణ్యం రైతు సిరిపే రాజయ్యమాగనూరు పెద్దవాగు పరివాహక ప్రాంతాల్లో రైతులు సాగు చేసిన వరి పంటలను కాపాడాలంటే సంగంబండ ప్రాజెక్టు నీటిని విడుదల చేయడమే శరణ్య మని రైతు,ఉపరస్పంచ్ సిరె పె రాజయ్య తెలిపారు. ఇప్పటికే పెద్దవాగు పరి వాహక ప్రాంతాల్లో సాగు చేసిన వరి పంట కు సాగు నీరు అందక బీటలు వారి ఎండిపోతున్నాయని ఆందో ళన వ్యక్తం చేశారు. పంటల ను కాపాడాలంటే సంగం బండ ప్రాజెక్టు నీటిని పెద్ద వాగులోకి విడుదల చేయా లని అధికారులను కోరారు.

## వన మహోత్సవ లక్ష్యాలు గడువులోగా పూర్తి చేయాలి

### రాష్ట్ర అటవీ,దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం 2026 కార్యక్రమంలో భాగంగా కేటాయించిన లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర అటవీ,పర్యావరణ,దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సూచించారు.సోమవారం రాష్ట్ర మంత్రి ఛాంబర్,ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వినయ్ కుమార్ లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు,జిల్లా అటవీ అధికారులతో వనమహోత్సవం లక్ష్యసాధనపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంలో రాష్ట్ర వ్యాప్తంగా 56శాతం లక్ష్యాలను పూర్తి చేసామని,కేటాయించిన లక్ష్యాలను100శాతం పూర్తి చేయాలని తెలిపారు.శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో కృషి చేసి మొక్కలు నాటి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.లోటు వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా నిర్దేశిత లక్ష్యాలను చేరుకోలేకపోయామని,ఇక నుండి కురిసే వర్షాల నీటిని ఒడిసిపట్టి,నిల్వచేసి సెప్టెంబర్ చివరి వారం లోగా 100శాతం లక్ష్యాలను సాధించాలని తెలిపారు.అటవీ శాఖ నర్సరీలలో తగినన్ని మొక్కలు అందుబాటులో ఉన్నాయని,గుర్తించిన ప్రాంతాలలో ఎంపిక చేసిన మొక్కలు నాటాలని తెలిపారు.మొక్కలను నాటడమే కాకుండా సంరక్షణ కూడా చేపట్టాలని,నాటిన ప్రతి మొక్క బ్రతికేలా చూడాలని,పశువులు, జంతువుల నుండి కాపాడేందుకు నాటిన మొక్కలకు ట్రీగార్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు.అర్బన్ ఫారెస్ట్ లలో విరివిగా మొక్కలు నాటాలని,మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేయాలని,దేవాలయాల ప్రాంగణాలలో ప్రత్యేకమైన ఎంపిక చేసిన మొక్కలను నాటేందుకు అటవీశాఖ అధికారులు కృషి చేయాలని తెలిపారు.వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయడంలో భాగంగా ప్రజలందరికీ తెలిసే విధంగా మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతు జిల్లాలో వనమహోత్సవంలో భాగంగా 41లక్షల మొక్కలను లక్ష్యంగా నిర్ణయించగా,ఇప్పటి వరకు 27లక్షల మొక్కలను నాటామని,నిర్ణీత గడువులోగా 100శాతం లక్ష్యాలను సాధించే దిశగా అధికారుల సమన్వయంతో కృషి చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిజ్ఞాసరాష్ట్రస్థాయి ప్రదర్శన పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు పంపిణీ"



ములుగు జిల్లా ఏటూరు నాగారం లోకల్ గైడ్ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరునాగారం నందుతేదీ 24.08.26 న ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 19 20 వ తేదిలలో హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్ ప్రదర్శనపోటీలలో పాల్గొని ప్రదర్శన ఇచ్చి వచ్చిన చరిత్ర, తెలుగు, కంప్యూటర్ సైన్స్ విభాగాల విద్యార్థులకు సిసిఈ అధికారుల చేతుల మీదుగా పొందిన ప్రశంస పత్రాలను కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్, బి. రేణుక చేతుల మీదుగా అందించటం జరిగింది . తదనంతరం ఈ పోటీలలో పాల్గొని ప్రశంస పత్రాలు పొందిన విద్యార్థులను మరియు ఆయా విషయాల విభాగ అధిపతులను ప్రిన్సిపల్ తో సహా అధ్యాపకులు అందరూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిజ్ఞాస కోఆర్డినేటర్ పి. జీవవేణి, చరిత్ర విభాగ అధిపతి సిహెచ్. వెంకటయ్య, తెలుగు విభాగ అధిపతి కె .సంపత్, కంప్యూటర్ విభాగ అధిపతి ఎమ్ .శ్రీధర్ మరియు అధ్యాపక బృందం డాక్టర్ ,డి. నవీన్, డాక్టర్ ,పి. జ్యోతి, కనీస్ ఫాతిమా, రమేష్, రాజశేఖర్, భావన, భారతి, భాస్కర్, శ్రీకాంత్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్‌ను కలిసిన కంది శ్రీనివాస్ రెడ్డి.



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టుఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీ కంది శ్రీనివాస్ రెడ్డి గారు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ రాజర్షి షా గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లాలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కలెక్టర్ గారిని శ్రీ కంది శ్రీనివాస్ రెడ్డి గారు అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారిని కోరారు.ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి, గృహజ్యోతి, చేయూత, కళ్యాణమస్తు--షాదీ ముబారక్ వంటి సంక్షేమ కార్యక్రమాల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం పై ప్రత్యేకంగా చర్చిస్తూ, ఆదిలాబాద్ నియోజకవర్గంలో ఇల్లు లేని అర్హులైన పేద కుటుంబాలందరినీ గుర్తించి, వారికి విడతల వారీగా ఇళ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఆదిలాబాద్ నియోజకవర్గంలో సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబం ఒక్కటీ ఉండకూడదనేది ప్రభుత్వ లక్ష్యమని కంది శ్రీనివాస్ రెడ్డి గారు పేర్కొన్నారు.అదేవిధంగా రైతులు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేదలు, యువత మరియు వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు.ఆదిలాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం కృషి చేస్తానని శ్రీ కంది శ్రీనివాస్ రెడ్డి గారు తెలిపారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బెలకపల్లి రాంరెడ్డి



మంగళవారం - 25 - ఆగష్టు - 2026

## నారాయణ పాఠశాలలో ఘనంగా వరలక్ష్మి వ్రతం వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ ఆగస్టు 24, (లోకల్ గైడ్):దక్షిణ భారత ఆధ్యాత్మిక సాంస్కృతిక జీవనంలో వరలక్ష్మి వ్రతానికి విశిష్ట స్థానం ఉంది. ఈ వ్రతం భక్తి ,సౌభాగ్యం, కుటుంబ సభ్యుల సమహారం ఈ సందర్భంగానే చౌటుప్పల పట్టణ కేంద్రంలోని నారాయణ పాఠశాలలో వరలక్ష్మి వ్రతం పూజలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవనీత, క్రాంతి , మాధవి, హై స్కూల్ డీన్ వెంకన్న ఏవో బాతరాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందిస్తున్న అల్పాహారం పోషక విలువలతో సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రం కాలేజీ రోడ్డులోని కేంద్రీకృత వంటశాల ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిందని,హరే కృష్ణ ఫౌండేషన్ వారు కార్యక్రమం నిర్వహణకు ముందుకు రావడం అభినందనీయం అని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు ఉదయం వేళలో పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం,ఏకాగ్రత,విద్యాభ్యాసానికి తోడ్పడుతుందని తెలిపారు.అనంతరం ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 23.75కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న క్రిటికల్ కేర్ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ప్రజల సంక్షేమంలో భాగంగా చేపట్టిన పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి...

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు



ఖమ్మం, ఆగస్టు- 24: లోకల్ గైడ్:ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ సమర్పించిన అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.వేంసూరు మండలం లింగపాలెం ఎస్సి కాలనీ వాసులు గ్రామపంచాయతీలో నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది కొత్త ఇల్లు నిర్మాణం చేపట్టుట కొరకు గ్రామ పంచాయతీ రోడ్డు ఇరువైపుల డ్రైనేజీ లను పూడ్చివేశారని, డ్రైన్ లో అక్రమంగా బోరు వేసారని, ఈ పరిస్థితులకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం వైఎస్సార్ నగర్ కాలనీ కు చెందిన కాలనీ వాసులు అంబేద్కర్ విగ్రహం ప్రక్కన ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమించేందుకు ఆగస్టు 23న అర్ధరాత్రి సేవా లాల్ విగ్రహం పెట్టడం జరిగిందని, గొడవలు అయ్యే అవకాశం ఉన్నదని, ఈ సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు .వైరా మండలం గన్నవరం గ్రామానికి చెందిన అశోక్ తాను ఆధార్ ఆపరేటర్ సూపర్వైజర్ పరీక్షలో ఉత్తీర్ణుడై ఉన్నానని, తనకు ఆధార్ సేవలు అందించేందుకు వీలుగా అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఈడీఎం కు రాస్తూ పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈవో దీక్షా రైనా, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాందాస్ నాయక్

## చొరవతో నూతన షాదిఖాన కమిటీ ఏర్పాటు

మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కృషి అభినందనీయం

సింగరేణిలో షాదిఖాన అభివృద్ధికి నూతన కమిటీ నియామకం




ఖమ్మం జిల్లా, కారేపల్లి , ఆగస్టు 24 (లోకల్ గైడ్) : రాష్ట్ర ప్రభుత్వం, వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు సింగరేణి మండలంలో నూతన షాదిఖాన కమిటీని నియమించారు. నూతన కమిటీ సభ్యులకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను సింగరేణి మండల మెజిస్ట్రేట్, రెవెన్యూ అధికారికి ఓరుగంటి వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైరా నియోజకవర్గ అభివృద్ధితో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా మైనారిటీ వర్గాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వారి సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా షాదిఖాన వంటి సౌకర్యాలను మరింత అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే చొరవ చూపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మైనారిటీ వర్గాల ప్రజలకు వివాహాలు, ఇతర శుభకార్యాలు నిర్వహించుకునేందుకు షాదిఖాన ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, నూతన కమిటీ ఆధ్వర్యంలో దాని నిర్వహణను మరింత మెరుగుపరిచి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. షాదిఖానకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, నిర్వహణపై కమిటీ ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.

### నూతన కమిటీ వివరాలు:

చైర్మన్‌గా ఎండీ యాకుబ్ అలీ, వైస్ చైర్మన్‌గా షేక్ మజీద్ పాషా (షేరు), కార్యదర్శిగా ఎండీ సల్మా, సభ్యులుగా షేక్ యాకుబ్ పాషా, షేక్ ఖదీర్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, సింగరేణి గ్రామ సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ), మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ హనీఫ్, నాయకులు బద్దులాల్, షేక్ షఫీ, షేక్ సద్దాం హుస్సేన్, షేక్ ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ విక్టర్



కామారెడ్డి జిల్లా ఆగస్టు 24 లోకల్ గైడ్సోమవారం65 ఫిర్యాదులు స్వీకరించిన అదనపు కలెక్టర్ విక్టర్ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 65 ఫిర్యాదులు అందాయి.ప్రజలు తమ సమస్యలను అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సంబంధిత శాఖల అధికారులకు వాటిని పంపించి నిబంధనల ప్రకారం పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా పరిశీలించి, అర్హత ఉన్న సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ప్రజలకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు, భూ సంబంధిత సమస్యలు తదితర అంశాలపై అవసరమైన సహకారం అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి, సీఈఓ చందర్, డిఆర్ఓ పాండు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలి:

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 24:రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం మండల పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఉత్సాహంగా జరిగింది. ఈ సమావేశానికి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి నిజమైన బలమని, వారి కష్టాన్ని, సేవను పార్టీ ఎప్పటికీ గుర్తిస్తుందని పేర్కొన్నారు.పార్టీలో ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తూ అందరినీ కలుపుకొని ఐక్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా వివరించాలని సూచించారు.తలకొండపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలమైన పునాదులు ఏర్పడేలా నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే ప్రతి ఒక్కరికీ తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాలకు చెందిన ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి నాయకులు, ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ భవిష్యత్ కార్యక్రమాలు, సంస్థాగత బలోపేతం, కార్యకర్తల సమన్వయం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.

## నేడు జిల్లాల్లో ప్రత్యేక వనమహోత్సవ కార్యక్రమం...

## రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

వన మహోత్సవంలో నిర్దేశించిన లక్ష్యాలను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలి

మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి

ఖమ్మం జిల్లాలో 31.30 లక్షల లక్ష్యానికి గాను 20.90 లక్షల మొక్కలు నాటి 67 శాతం లక్ష్యం పూర్తి

ఆగస్టు 25న మంగళవారం ఖమ్మం జిల్లాలో ఒకే రోజు లక్ష మొక్కలు నాటేలా కార్యాచరణ



ఖమ్మం, ఆగస్టు -24: లోకల్ గైడ్:రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 25న మంగళవారం భారీ స్థాయిలో మొక్కలు నాటే ప్రత్యేక వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల్లో పచ్చదనం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్లను, డిఎఫ్ఓ లను ఆదేశించారు.వన మహోత్సవ కార్యక్రమంపై సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, డిఎఫ్ఓలతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరంలో వన మహోత్సవం కార్యక్రమం క్రింద రాష్ట్ర వ్యాప్తంగా 16.06 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించగా, ఇప్పటి వరకు 9.06 కోట్ల మొక్కలు నాటినట్లు తెలిపారు. తక్కువ ప్రగతి సాధించిన జిల్లాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశించిన లక్ష్యాలను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. మేడ్చల్ జిల్లాలో ఇప్పటి వరకు కేవలం 9 శాతం లక్ష్యం మాత్రమే పూర్తయిందని, హెచ్ఎండీఏ, సూర్యాపేట, 3 గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్లు, సంగారెడ్డి ప్రాంతాల్లో 50 శాతం కంటే తక్కువ లక్ష్యం పూర్తయిందని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో లక్ష్య సాధనకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వేగంగా మొక్కలు నాటాలని ఆదేశించారు.వన మహోత్సవంలో మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు కూడా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని మంత్రి సూచించారు. మొక్కల మనుగడ శాతం అధికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా మొక్కలు చనిపోతే వెంటనే వాటి స్థానంలో కొత్త మొక్కలను నాటాలని అన్నారు. ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని, మొక్కల పరిస్థితిపై ప్రతిరోజూ పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.ఇటీవల కురుస్తున్న వర్షాలు, రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ అనుకూల వాతావరణాన్ని పూర్తిగా వినియోగించుకొని పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని మంత్రి సూచించారు. సెప్టెంబర్ చివరి నాటికి అన్ని లక్ష్యాలను పూర్తి చేసేలా కలెక్టర్లు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.వన మహోత్సవంలో భాగంగా ఆగస్టు 25న మంగళవారం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో భారీ స్థాయిలో సామూహికంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి ప్రాంతానికి స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించి, ప్రజా ప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు, యువత, ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. మంగళవారం నిర్వహించే సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం ద్వారా జిల్లాలో చేపడుతున్న వన మహోత్సవ కార్యక్రమాలపై ప్రజలకు మంచి సందేశం వెళ్లేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులను వ్యక్తిగతంగా ఆహ్వానించి కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న భూములను గుర్తించి మొక్కలు నాటాలని, పట్టణ ప్రాంతాల్లో సాధ్యమైన చోట అర్బన్ ఫారెస్ట్రీని ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. దేవాలయ పరిసర ప్రాంతంలో, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ప్రభుత్వ సంస్థల ప్రాంగణాల్లో కూడా ప్రణాళికా బద్ధంగా మొక్కలు నాటాలని అన్నారు.బ్లాక్ ప్లాంటేషన్ ప్రాంతాల్లో నీటి సౌకర్యం కల్పించాలని, అవసరమైన మొక్కలను సకాలంలో తరలించాలని, నాణ్యమైన మొక్కలను మాత్రమే నాటాలని మంత్రి ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించి, మీడియాను కూడా భాగస్వామ్యం చేయాలని సూచించారు.ఖమ్మం జిల్లాలో 67 శాతం లక్ష్యం పూర్తిజిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో వన మహోత్సవం క్రింద 31.30 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం కాగా, ఇప్పటివరకు సుమారు 20.90 లక్షల మొక్కలు నాటి 67 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు.మంత్రి సూచనల మేరకు మంగళవారం జిల్లాలో భారీ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఇప్పటికే 2 లక్షలకు పైగా గుంతలు సిద్ధం చేసినట్లు తెలిపారు. మంగళవారం ఒకే రోజు 1 లక్ష మొక్కలు నాటేలా లక్ష్యంగా పెట్టుకున్నామని, ఖమ్మం నుంచి వ్యవసాయ శాఖ మంత్రి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.మండల, గ్రామ స్థాయిల్లో కూడా ప్రత్యేకంగా మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, పాఠశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, అంగన్‌వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులను కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ మంగళవారం 1 లక్ష మొక్కలు నాటే లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలని ఆదేశించారు. మండలాల వారీగా స్పష్టమైన లక్ష్యాలు కేటాయించి, ముందస్తు ప్రణాళికతో కార్యక్రమాన్ని నిర్వహించాలని డిఎఫ్ఓకు సూచించారు. కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, అన్ని వర్గాల ప్రజలను కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ డీఆర్‌డీఓ బి. శిరీష, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ఉద్యోగులు సాలరీ బ్యాంక్ అకౌంట్ ద్వారా లభించే ప్రయోజనాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి... అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

సాలరీ అకౌంట్ ద్వారా లభించే భీమా, బ్యాంకింగ్ ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలి

సహజ మరణానికి రూ.10 లక్షలు, ప్రమాదవశాత్తు మరణానికి రూ.1 కోటి, విమాన ప్రమాదానికి రూ.1.60 కోట్ల వరకు భీమా రక్షణ

శాశ్వత పూర్తి వైకల్యానికి రూ.1 కోటి, పాక్షిక వైకల్యానికి రూ.80 లక్షల వరకు భీమా కవరేజ్

ప్రతి ఉద్యోగి తన ఎస్‌బిఐ ఖాతాను ఎస్జీఎస్పి ఖాతాగా కొనసాగుతోందో లేదో పరిశీలించుకోవాలి

శాలరీ అకౌంట్ లాభాలపై నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్లు



ఖమ్మం, ఆగస్టు -24: లోకల్ గైడ్:ప్రభుత్వ ఉద్యోగులకు సాలరీ బ్యాంక్ అకౌంట్ ద్వారా అందుతున్న భీమా, బ్యాంకింగ్ తదితర ప్రయోజనాలపై ప్రతి ఉద్యోగి పూర్తి అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సూచించారు. సోమవారం



ప్రజావాణి అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉద్యోగులకు సాలరీ అకౌంట్ ప్రయోజనాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి పాల్గొన్నారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల బ్యాంకులతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం ద్వారా ఉద్యోగుల సాలరీ అకౌంట్ లకు భీమా ప్రయోజనాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఉద్యోగి విధి నిర్వహణలో ఉండగా సహజ మరణం సంభవిస్తే రూ.10 లక్షల వరకు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.1 కోటి వరకు, విమాన ప్రమాదంలో మరణిస్తే రూ.1.60 కోట్ల వరకు భీమా రక్షణ లభిస్తుందని తెలిపారు. శాశ్వత పూర్తి వైకల్యానికి రూ.1 కోటి వరకు, శాశ్వత పాక్షిక వైకల్యానికి రూ.80 లక్షల వరకు భీమా కవరేజ్ అందుబాటులో ఉందని వివరించారు.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తున్న స్టేట్ గవర్నమెంట్ శాలరీ ప్యాకేజీ (రా+త్రా)లో ఉద్యోగుల నికర నెలవారీ వేతనం ఆధారంగా రోడియం, ప్లాటినం, డైమండ్, గోల్డ్, సిల్వర్ అనే ఐదు కేటగిరీలు ఉన్నాయని తెలిపారు. రూ.2 లక్షలకు పైగా వేతనం పొందే వారికి రోడియం, రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు ప్లాటినం, రూ.50 వేల నుంచి రూ.1 లక్ష వరకు డైమండ్, రూ.25 వేల నుంచి రూ.50 వేల వరకు గోల్డ్, రూ.10 వేల నుంచి రూ.25 వేల వరకు వేతనం పొందే వారికి సిల్వర్ కేటగిరీలు వర్తిస్తాయని వివరించారు.ఉన్నత విద్య, బాలిక వివాహ ప్రయోజనాలుసాలరీ అకౌంట్ ద్వారా ఉన్నత విద్యకు రూ.10 లక్షల వరకు, బాలిక వివాహానికి రూ.10 లక్షల వరకు ప్రయోజనం అందుబాటులో ఉందని తెలిపారు. బాలిక వివాహ ప్రయోజనం 18 నుంచి 25 సంవత్సరాల వయస్సు గల గరిష్టంగా ఇద్దరు బాలికలకు వర్తిస్తుందని వివరించారు.బ్యాంకింగ్ సౌకర్యాల్లో భాగంగా లాకర్ ఛార్జీలపై 50 శాతం రాయితీ, ఎస్‌బీఐ ఏటీఎంలలో అపరిమిత ఉచిత లావాదేవీలు, నెలకు 25 లీవుల మల్టీ-సిటీ చెక్‌బుక్, రూ.50 వేల థ్రెషోల్డ్‌తో ఆటో స్వీప్ సదుపాయం, నిర్దిష్ట సేవలపై ఉచిత ఛార్జీలు, డీడీ/ఆర్‌టీజీఎస్/నెఫ్ట్ ద్వారా నాలుగు రెమిటెన్స్‌ల వంటి ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు.రూపే డెబిట్ కార్డు ద్వారా అర్హత కలిగిన ఉద్యోగులకు దేశీయ విమానాశ్రయ లాంజ్ సదుపాయం, అంతర్జాతీయ లాంజ్ సదుపాయం, మేక్‌మై ట్రిప్‌పై 10 శాతం రాయితీ, వార్షిక ఆరోగ్య పరీక్ష, అర్హత కలిగిన ఉన్నత కేటగిరీ కార్డులకు ఒక సంవత్సరం అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ వంటి అదనపు ప్రయోజనాలు అందుబాటు లో ఉన్నాయని తెలిపారు. కార్డు ద్వారా రూ.10 లక్షల వరకు వ్యక్తిగత ప్రమాద, వైకల్య బీమా, రూ.1 కోటి వరకు విమాన ప్రమాద బీమా కూడా లభిస్తుందని వివరించారు.ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కూడా ప్రయోజనాలు కల్పించే రిష్తే అకౌంట్ సూట్ క్రింద గరిష్టంగా నాలుగు ప్రత్యేక కుటుంబ ఖాతాలు తెరవవచ్చని తెలిపారు. ప్రతి ఖాతాకు ఉచిత డెబిట్ కార్డు, లాకర్ అద్దెలో 10 శాతం రాయితీ, ప్రతి వయోజన కుటుంబ సభ్యునికి రూ.5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా వంటి ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు.

### ప్రతి ఉద్యోగి తన సాలరీ అకౌంట్ ను పరిశీలించుకోవాలి:

ప్రతి ఉద్యోగి తన ఎస్‌బీఐ ఖాతా సాలరీ అకౌంట్ గా కొనసాగుతోందో లేదో తప్పని సరిగా పరిశీలించుకోవాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సూచించారు. శాలరీ అకౌంట్ ద్వారా లభించే అన్ని ప్రయోజనాలను ఉద్యోగులు పూర్తిగా తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని, ఖాతా విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత బ్యాంకు మేనేజర్లను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు.

### అందరు ఉద్యోగులకు సాలరీ అకౌంట్ ప్రయోజనాలపై అవగాహన కల్పించాలి:

అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన శాలరీ అకౌంట్ ద్వారా పొందుతున్న ప్రయోజనాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సాలరీ అకౌంట్ ప్రయోజనాలపై సందేహాలు ఉన్న ఉద్యోగులు బ్యాంకు మేనేజర్లను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని తెలిపారు. అన్ని కార్యాలయాల్లోని సిబ్బందికి ఈ శాలరీ ప్యాకేజీకి సంబంధించిన సమాచారాన్ని అందించాలని సూచించారు.సాలరీ అకౌంట్ సంబంధిత వివరాలు, సందేహాల నివృత్తి కోసం ఐడీఓసీ ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ సునీతను 9573350305 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.ఈ సమావేశంలో ఎస్‌బీఐ ఆర్‌బీఓ చీఫ్ మేనేజర్ రామ్ బరణ్, ఎల్డిఎం రవి ప్రసాద్, ఎస్‌బీఐ జెడ్‌పీ బ్రాంచ్ మేనేజర్ ఇబ్రహీం, రోటరీ నగర్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ గౌతమి, ట్రెజరీ బ్రాంచ్ మేనేజర్ సునీత, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


## ఘనంగా డాక్టర్ రవి పుట్టినరోజు వేడుకలు
## సేవా కార్యక్రమాల్లో ముందంజలో డాక్టర్ బాధావత్ రవి

ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న డాక్టర్ రవికి శుభాకాంక్షల వెల్లువ




ఖమ్మం జిల్లా, కారేపల్లి, ఆగస్టు 24 (లోకల్ గైడ్) : కారేపల్లి మండల మిషన్ వాక్ టీమ్ ఆధ్వర్యంలో డాక్టర్ బాధావత్ రవి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మిషన్ వాక్ టీమ్ సభ్యులు, అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకుంటూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ బాధావత్ రవి వైద్య సేవలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ తనదైన ముద్ర వేస్తున్నారని కొనియాడారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం, పేదలు, నిరుపేద కుటుంబాలకు తన వంతు సహాయ సహకారాలు అందించడం, ప్రజల ఆరోగ్యంపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాల ద్వారా సేవా స్ఫూర్తిని చాటుకుంటున్నారని తెలిపారు. ప్రజా సేవను బాధ్యతగా భావిస్తూ ముందుకు సాగుతున్న డాక్టర్ రవి సేవా కార్యక్రమాలు పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా యువతను సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తూ సమాజ అభివృద్ధికి తన వంతు కృషి చేయడం అభినందనీయమన్నారు. మిషన్ వాక్ టీమ్ నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలకు డాక్టర్ రవి అందిస్తున్న సహకారం, ప్రోత్సాహం ప్రశంసనీయమని సభ్యులు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అభిమానులు, యువత పెద్ద ఎత్తున డాక్టర్ రవికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ మరింత ఉన్నత స్థాయిలో ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.

## వన మహోత్సవ లక్ష్యాలను
## సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలి కలెక్టర్ ప్రియాంక




నారాయణపేట ఆగస్టు 24:రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకువన మహోత్సవంలో జిల్లాలకు నిర్దేశించిన మొక్కలు నాటే లక్ష్యాలను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని నారాయ ణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు.సోమవారం మంత్రి కొండా సురేఖ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ లోని వీసీ నుంచి జిల్లా కలెక్టర్ ప్రియాంక ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ వన మహోత్సవ కార్యక్ర మంలో జిల్లా అధికారులు అన్ని వర్గాల ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేసి, జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాలను వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవా లని సూచించారు.ఈ వీడి యో కాన్ఫరెన్స్‌లో డి ఆర్ డి ఓ వెంకట్ రాములు, జెడ్పీ సీ ఈ వో శ్రీనివాస్ రావు, ఎస్ డీ సీ రాజేందర్ గౌడ్, అటవీ శాఖ అధికారి గణేశ్, కమలుద్దీన్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్,బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డీ ఐ ఈ వో సుదర్శన్, మున్సిపల్ కమిషనర్ శంకర్, సంబం ధిత అధికారులు పాల్గొ న్నారు.

## బెల్ట్ షాపులు అరికట్టాలి ప్రజావాణిలో వినతి



నారాయణపేట ఆగస్టు 24:మాగనూర్ మండలంలో అక్రమ మద్యం వ్యాపారాలు,బెల్ట్ షాపులు విచ్చల విడిగా నడుస్తున్నాయని దాంతో ప్రజల జీవితాలు చిత్రం అవుతున్నాయని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దండు ఆనంద్ అన్నారు.వాటిని వెంటనే అరికట్టాలని కోరుతూ సోమవారం జరిగిన మండల ప్రజావాణి లో వినతి పత్రం సమర్పించా రు.

## మిలాద్ ఉన్ నబి సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు

పోలీస్ సంఘం ఎన్ని కలు పారదర్శకంగా నిర్వహించాలి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్




నారాయణపేట ఆగస్టు 24:నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరె న్స్ హాల్లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పోలీస్ అధికారుల తో ప్రత్యేక సమావేశం నిర్వహించి మిలాద్ ఉన్ నబి బందోబస్తు ఏర్పాట్లు, పోలీస్ సంఘం ఎన్నికలు, లాంగ్ పెండింగ్ కేసులపై సమీక్షించారు. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూబుధవారం రోజు జరిగే మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా జిల్లా పరిధిలో ముందస్తు శాంతి మత పెద్దలు, ఇతర శాఖ అధికా రులతో సమావేశాలు ఏర్పాటు చేసి శాంతియు తంగా పండుగ జరుపుకునే విధంగా చూడాలని అలాగే జెండాలు కట్టే సమయంలో మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకొని జెండాలను ఏర్పాటు చేసు కునేలా చూడాలని ఎలాం టి ఘర్షణలకు తావు లేకుం డా చూడాలని, మిలాద్ ఉన్ నబీ ర్యాలీలకు ముం దస్తు పర్మిషన్ తీసుకునేలా చూడాలని, ప్రార్థన మంది రాల వద్ద ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, ర్యాలీ నిర్వహించి ప్రధాన మార్గాన సీసీ కెమెరాల నిఘా ఉంచా లని, డ్రోన్ కెమెరాలు, వీడి యోగ్రఫీతో రికార్డు చేయాల ని, ప్రధాన చౌరస్తాల వద్ద పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయాలని, ర్యాలీ నలువై పులా బందోబస్తు ఉండాలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించా రు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ పోలీసు ల ప్రధాన బాధ్యత అని ప్రతి అధికారి సిబ్బంది సమన్వయంతో పనిచేసి పండుగ ప్రశాంతంగా నిర్వహించేలా కృషి చేయా లని ఎస్పీ సూచించారు.పోలీస్ సంఘం ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి.జిల్లా పరిధిలో మంగళవా రం రోజు జరిగే పోలీస్ సంఘం ఎన్నికలు పార దర్శకంగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని నోడల్ అధికారి డి డి ఆర్ బి డీఎస్పీ మహేష్, అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, సీఐ లకు ఆదేశించారు. పోలీసు సంఘం ఎన్నికలు సర్కిల్ పోలీస్ స్టేషన్లో సర్కిల్ వారిగా నిర్వహించా లని మిగతా విభాగాలకు హెడ్ క్వాటర్స్, జిల్లా కాన్ఫ రెన్స్ హాల్లో ఎన్నికలు నిర్వ హించాలని, ఎన్నికలు సీసీ కెమెరా నిఘాలో నిర్వహిం చాలని ఎస్పీ ఆదేశించారు. ఎన్నికల రోజు అందరూ యూనిఫాంలోనే గుర్తింపు కార్డ్ తో రావాలని, బయట డ్యూటీలో ఉన్న పోలీసు లకు వాట్సాప్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించు కోవాలని సూచించారు. ఉదయం 8:00 గంటల నుండి 2:00 గంటల వరకు ఎన్నికలను నిర్వహించి అనంతరం బ్యాలెట్ బాక్స్ లు ఎస్పీ కార్యాలయంలోనీ కౌంటింగ్ కేంద్రం వద్ద కౌంటిం గ్ నిర్వహించి ఫలితాలు వెల్లడించాలని సూచించా రు.డిజిపి ఆఫ్ ఇయర్లీ క్రైమ్ రివ్యూ మీటింగ్ కు అధికారులు అందరూ తగిన రిపోర్ట్స్ తో సన్నద్ధం కావాలని తెలిపారు. అలా గే జిల్లాలో లాంగ్ పెండింగ్ కేసులను, ప్రాపర్టీ దొంగత నం కేసులు, డీజీపీ ఆఫ్ ఇయర్లీ క్రైమ్ రివ్యూ సమా వేశానికి అధికారులు అందరూ తమ పరిధిలోని నేరాలు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు తదితర అంశాలపై సమగ్ర నివేదికలతో సన్నద్ధంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.జిల్లాలోని లాంగ్ పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పరిష్కరించా లని సూచించారు. అలాగే ప్రాపర్టీ దొంగతనం కేసుల్లో నేరస్తులను గుర్తించి, దొంగి లించిన ఆస్తులను రికవరీ చేయడానికి ప్రత్యేక చర్య లు చేపట్టాలని ఆదేశించా రు.సి డి టి విలు, సాంకేతిక ఆధారాలను సమర్థవంతం గా వినియోగిస్తూ నేరాల నియంత్రణకు పటిష్ట చర్య లు చేపట్టాలని, పోలీస్ అధికారులు తమ పరిధి లోని కేసులపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఎస్పీ సూచించారు.ఈ సమావే శంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ మహేష్, సీఐ లు శివ శంకర్, రామ్ లాల్, భగవంత్ రెడ్డి, సైదులు, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు సతీష్ రెడ్డి, నరేష్, విజయ్ కుమార్, రాజు, రమేష్, నవీద్, అశోక్ బాబు, గాయత్రి, రేవతి తది తరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో ప్రజలు
## అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే రాందాస్ నాయక్

దోమలు, కలుషిత నీటితో వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన



ఖమ్మం జిల్లా, ఆగస్టు 24 (లోకల్ గైడ్): తెలంగాణలో రాబోయే ఏడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, రానున్న మూడు రోజుల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాల హెచ్చరికలు ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సూచించారు. వర్షాల కారణంగా దోమల ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఇళ్ల తలుపులు, కిటికీలకు దోమతెరలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు మంచాలు, తొట్టెలకు దోమతెరలు ఉపయోగించాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా మురుగునీటి కాలువలను శుభ్రంగా ఉంచాలని, సెప్టిక్ ట్యాంకులను జాలీలతో కప్పి ఉంచాలని తెలిపారు. ప్రతి శుక్రవారం ఇంటి పరిసరాల్లో నిలిచిన నీటిని తొలగిస్తూ 'శుక్రవారం పొడి దినం' పాటించాలని కోరారు.

### కలుషిత నీటితో వచ్చే వ్యాధులపై అప్రమత్తత

వర్షాకాలంలో గ్యాస్ట్రోఎంటరైటిస్, కామెర్లు, టైఫాయిడ్ వంటి నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సూచించారు. వడపోసిన లేదా మరిగించిన నీటినే తాగాలని, భోజనానికి ముందు, తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు. బయట నిల్వ ఉంచిన ఆహారాన్ని తీసుకోవద్దని సూచించారు. జ్వరం, వాంతులు, విరేచనాలు, ఒళ్లు నొప్పులు వంటి అనారోగ్య లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు
## ప్రాధాన్యత ఇచ్చి పరిష్క రించాలికలెక్టర్ ప్రియాంక



నారాయణపేట ఆగస్టు 24:ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి వీలైనంత త్వరగా వాటిని పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రజా వాణి సమావేశ మందిరం లో సోమవారం నిర్వహించి న ప్రజావాణి కార్యక్రమానికి 14 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదా రులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ప్రజావాణి అర్జీల ను పెండింగ్ లో పెట్టకుండా సత్వరంపరిష్కరించాలన్నారు. శాఖల వారీగా ఆయా అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి వెంటనే పరిష్క రించాలని కలెక్టర్ సూచిం చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డి.ఆర్.ఓ.రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికా రులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం 2005 ను
## చట్టాలను నియమ నిబంధనను
## సమర్ధవంతంగా అమలు చేయాలని కోరుతూ

ప్రతి కార్యాలయంలో బోర్డు పూర్తి వివరాలతో పెట్టాలి

భోజన విరామ సమయాన్ని తప్పనిసరిగా కార్యాలయంలో ప్రజలు వీక్షించేలా ప్రదర్శించాలి .

వ్యవస్థాపక అధ్యక్షులు ఎర్రమద కృష్ణారెడ్డి



తెలంగాణ ఆగస్టు 24 .మునుగోడు. గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ కు సమాచార హక్కు వికాస సమితి సభ్యులు వినతి పత్రము మరియు ఫిర్యాదు పత్రము ఇవ్వడం జరిగింది ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డులను పూర్తి వివరాలతో అధికారి పేరు హోదా సెల్ నెంబర్ పూర్తి చిరునామాతో ఉండాలి సమాచారం కోరిన దరఖాస్తులుదారులకు సకాలంలో గడువు లోపల 30 రోజుల్లో సమాచారం అందించాలి ప్రతి కార్యాలయంలో ఉద్యోగులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలి భోజన విరామ సమయాన్ని తప్పనిసరిగా కార్యాలయంలో ప్రజలు వీక్షించేలా ప్రదర్శించాలి ఉద్యోగులు సిబ్బంది వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్ళినప్పుడు తప్పనిసరిగా మూమెంట్ రిజిస్టర్ లో వివరాలు నమోదు చేయాలి ఉద్యోగులకు సౌకర్యం విషయంలో అద్దె వాహనాలను వాడుకోవడానికి అనుమతించిన క్రమంలో సంబంధిత ఉద్యోగం తప్పనిసరిగా టాక్స్ ప్లేట్ అనుమతి కలిగి ఉన్న వాహనాలను మాత్రమే వాడాలి ఆదేశాలు జారీ చేయగలరు జిల్లా పరిధిలో గల పిఐఓ లకు ఏపీవోలకు గ్రీవెన్స్ హాల్లో నందు ఒక గంట సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన పెంపు సందేహాల నివృత్తికి కొరకు సదస్సు నిర్వహణకు అనుమతి ఇవ్వగలరని కోరడం జరిగింది కార్యక్రమంలో బోగరి రామకృష్ణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరు సైదులు గౌడ్ జిల్లా అధ్యక్షులు చిత్ర శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి గంట కంపు గణేష్ తిప్పర్తి మండల అధ్యక్షులు పాల్గొన్నారు

## ఈనెల 25న తెలంగాణ బ్రాహ్మణ ఐక్యవేదిక తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో ఇంద్ర పార్క్ వద్ద దీక్ష.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. తెలంగాణ బ్రాహ్మణ ఐక్యవేదిక , తెలంగాణ బ్రాహ్మణుల ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవ దీక్ష 25 ఆగస్టు న ఇందిరా పార్క్ వద్ద ధర్నా చౌక్ లో దీక్ష నిర్వహిస్తున్నట్లు0 రాష్ట్ర నాయకులు పోచంపల్లి రమణారావు వెల్లడించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇట్టి దీక్షలో అనేక బ్రాహ్మణ సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, బ్రాహ్మణ మేధావులు ,సబ్బండ వర్గాల సోదర సోదరీమణులు అందరూ పాల్గొంటున్నారు. కావున అందరూ హాజరై దీక్షను విజయవంతం చేయాలని మనవి.

# కొండెక్కిన నిత్యావసర ధరలు.. సామాన్యుడి బతుకు భారమవుతోంది!

ధరల నియంత్రణలో మోదీ సర్కార్ విఫలం --- సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆవుల అశోక్




ఖమ్మం జిల్లా, కారేపల్లి, ఆగస్టు 24 (లోకల్ గైడ్): నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతూ సామాన్య ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆవుల అశోక్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి. ఝాన్సీ ఆవేదన వ్యక్తం చేశారు. ధరల మంటను అదుపు చేయడంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు. కారేపల్లి--కామేపల్లి సంయుక్త మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం టేకులగూడెంలో రంగయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ వంట నూనెలు, చక్కెర, బియ్యం, పప్పులు, ఉప్పు, కూరగాయలతో పాటు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు పెరుగుతుండటంతో సామాన్యుడి కుటుంబ బడ్జెట్ తలకిందులవుతోందన్నారు.

### కార్పొరేట్ నిల్వలపై చర్యలు తీసుకోవాలి :

దేశంలో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు ఎల్‌నినో, పంటల దిగుబడి తగ్గుదల వంటి కారణాలను చూపుతూ కేంద్ర ప్రభుత్వం అసలు సమస్యను పక్కదారి పట్టిస్తోందని వారు ఆరోపించారు. పెద్ద కార్పొరేట్ సంస్థలు భారీగా ధాన్యాలను నిల్వచేసి కృత్రిమ కొరత సృష్టిస్తున్నాయనే ఆరోపణలపై కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని, అక్రమ నిల్వలు, కృత్రిమ కొరతకు అడ్డుకట్ట వేయాలని వారు కోరారు. సామాన్యుల ప్రయోజనాలను పక్కనపెట్టి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా విధానాలు రూపొందించడం మానుకోవాలని అన్నారు.

### కోతుల బెడదకు శాశ్వత పరిష్కారం చూపాలి :

కారేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో కోతులు పంటలను తీవ్రంగా నష్టపరచడంతో పాటు ఇళ్లలోకి ప్రవేశించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని నాయకులు తెలిపారు. కోతుల నియంత్రణకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టి రైతులను, గ్రామీణ ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లను నిర్ణీత సమయంలో పూర్తి చేసిన లబ్ధిదారులకు ఫైనల్ బిల్లులు చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టడం వల్ల పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. పూర్తయిన ఇళ్లకు వెంటనే బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో సీనియర్ నాయకులు గుగులోత్ తేజ నాయక్, మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, సహాయ కార్యదర్శి రాకేష్, భాస్కరరావు, అనుసూర్య, సరోజినీ, పుల్లకాని సత్తిరెడ్డి, రావుల నాగేశ్వరరావు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ ఓపెన్ తైక్వాండో చాంపియన్‌షిప్‌లో రుత్విక్ నాయక్ ప్రతిభ




లోకల్ గైడ్ ఆగస్టు 23 బయ్యారం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం బంజారా తండాకు చెందిన 9 ఏళ్ల రుత్విక్ నాయక్ సురేష్ నాయక్) అంతర్జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో సత్తా చాటాడు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని +.వీ.జ. బాలయోగి ఇండోర్ స్టేడియంలో ఆగస్టు 21 నుంచి 23 వరకు నిర్వహించిన 1వ వరల్డ్ ఓపెన్ తైక్వాండో చాంపియన్‌షిప్--2026లో పాల్గొని మెడల్, ప్రశంసాపత్రాన్ని అందుకున్నాడు. చిన్న వయసులోనే తైక్వాండోపై ఆసక్తి పెంచుకుని క్రమం తప్పకుండా శిక్షణ పొందుతున్న రుత్విక్.. అంతర్జాతీయ వేదికపై ప్రతిభ కనబరచడం పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, కోచ్‌లు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం బంజారా తండాకు చెందిన బాలుడు అంతర్జాతీయ తైక్వాండో వేదికపై రాణించడం గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. రుత్విక్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి, జిల్లాకు, తన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని గ్రామస్థులు ఆకాంక్షించారు. పేరు: రుత్విక్ నాయక్తండ్రి: సురేష్ నాయక్వయసు: 9 సంవత్సరాలుజిల్లా: మహబూబాబాద్మండలం: బయ్యారంగ్రామం: బంజారా తండా గ్రామ ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు

# కమ్యూనిటీ ట్రైనింగ్ అండ్ ప్రొడక్షన్ సెంటర్ ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం...

## జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్

**మైనారిటీ మహిళలకు శిక్షణ, ఉపాధి కల్పనకు సెంటర్ ఏర్పాటుకు అర్హులైన మైనారిటీస్/ముస్లిం ఎన్జీవోలు/బైతుల్‌మాల్ సంస్థలు దరఖాస్తులను ఆగస్టు 31లోగా సమర్పించాలి**

ఖమ్మం, ఆగస్టు- 24: లోకల్ గైడ్:తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో మైనారిటీ మహిళలకు శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కమ్యూనిటీ ట్రైనింగ్ అండ్ ప్రొడక్షన్ సెంటర్ ఏర్పాటు కొరకు ఖమ్మం జిల్లాకు చెందిన అర్హులైన మైనారిటీస్/ముస్లిం ఎన్జీవోలు/బైతుల్‌మాల్ సంస్థల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే సంస్థలు మైనారిటీలు అధికంగా ఉన్న ప్రాంతంలో 240 చదరపు గజాల భూమిని కలిగి ఉండాలని, పూర్తి ప్రాజెక్టు రిపోర్టుతో పాటు గత మూడు సంవత్సరాల వార్షిక నివేదికలు, ప్రోగ్రెస్ రిపోర్టు, వర్క్ ఆర్డర్ల విలువ, ప్రొడక్షన్ వివరాలను సమర్పించాలని తెలిపారు. అలాగే ప్రొవిజినల్ బ్యాలెన్స్ షీట్‌తో పాటు గత 3 సంవత్సరాల ప్రాఫిట్ అండ్ లాస్ అకౌంట్లు, ఆడిట్ నివేదికలు, బ్యాంక్ స్టేట్‌మెంట్లు సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ట్రైనింగ్ సెంటర్ నిర్వహణ కోసం ప్రత్యేక బ్యాంక్ ఖాతా, కమిటీ ఏర్పాటు చేయడంతో పాటు ట్రస్ట్ డీడ్ కాపీ, ట్రస్టీల వివరాలు, ప్రతిపాదిత ప్రదేశం, అక్కడ ఉన్న ప్రాథమిక సౌకర్యాల ఫొటో కాపీలను దరఖాస్తుతో పాటు సమర్పించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి తెలిపారు. అర్హతలు కలిగిన ముస్లిం మైనారిటీలు తమ దరఖాస్తులను ఆగస్టు 31వ తేదీలోపు కలెక్టరేట్ లో ఉన్న జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం, రెండవ అంతస్థు, రూమ్ నెం. ఎ-29లో సమర్పించాలని ఆయన సూచించారు. ఇతర వివరాలకు 9704003002 నంబర్ లో సంప్రదించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఓటు హక్కుకు భంగం కలిగిస్తారా..! నాయకులు అందే లక్ష్మణరావు



గండిపేట్, ఆగస్టు 24 లోకల్ గైడ్: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ భాగంగా ప్రజలకు నోటీసుల జారీ చేసి వివరాలను అడగడం ఓటు హక్కు భంగం కలిగిస్తున్నారని మణికొండ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అందే లక్ష్మణరావు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....( స్పెషల్ ఇంటెన్సివ్) రివిజన్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో సమయంలో తల్లిదండ్రుల వివరాలు పొందుపరిచి మ్యాపింగ్ చేసిన వారికి కూడా కొంతమందికి నోటీసులు జారీ చేసి అందులో తాతల వివరాలు అడగడం వింతగా గోచరిస్తుంది అని అన్నారు. చదువుకున్న తరగతి సర్టిఫికెట్లను జతపరచమని కోరుతూ అది కూడా ఐదు రోజుల్లో జవాబు ఇవ్వాలని కోరుతున్నారని ఆయన పేర్కొన్నారు. గడువు ఇచ్చిన కొద్దిరోజుల సమయంలోనే సమాచారం ఇవ్వని ఎడల ఓటు హక్కును కోల్పోవాల్సి వస్తుందా అని ప్రజలు ప్రశ్నిస్తున్నట్లు ఆయన తెలిపారు. నిబంధనాలను సడలించి ప్రజా సౌకర్యార్థం సరళీకరణ చేయాలని నాయకులు లక్ష్మణరావు డిమాండ్ చేశారు. ఓటు నమోదు, అభ్యంతరాలు దిద్దుబాట్లు ఆగస్టు 17 మొదలుకొని వచ్చేనెల 16 వరకు గడువు గడిచిన అధికారుల పాత్ర నిర్లక్ష్య ధోరణి వలనే ఫారం 6 భౌతికంగా అందుబాటులో లేకపోవడంతో 18 సంవత్సరాలు నిండిన యువత ఓటు హక్కును పొందలేకపోతున్నారని ఆయన తెలిపారు. అధికారులు స్పందించి ప్రజా సౌకర్యార్థం వెంటనే ఫారం 6 7 8 అందుబాటులోకి తీసుకురావాలని ప్రజా సంక్షేమం , హక్కుల సాధన కోసం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అందే లక్ష్మణరావు డిమాండ్ చేస్తున్నారు.

# ఆగస్టు 25న చంద్రధనలో మెగా హెల్త్, రక్తదాన శిబిరం

**లయన్ కొత్త శంకరయ్య స్మారకార్థం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో నిర్వహణ**




లోకల్ గైడ్ -- ఆమనగల్లు, ఆగస్టు 24:రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఈ నెల ఆగస్టు 25న రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామంలో మెగా హెల్త్ క్యాంప్ మరియు రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధ్యక్షులు లయన్ ఎంగలి బాలకృష్ణ తెలిపారు. లయన్ కొత్త శంకరయ్య గారి స్మారకార్థం నిర్వహిస్తున్న ఈ మెగా వైద్య శిబిరంలో ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, వైద్యుల సలహాలు, అవసరమైన మందుల పంపిణీ, డయాబెటిస్ పరీక్షలు, కంటి పరీక్షలు తదితర వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. అదే సమయంలో అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి అండగా నిలిచేందుకు స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు, ప్రమాదాలు, అత్యవసర వైద్య పరిస్థితుల్లో రక్తం కొరతతో ఇబ్బందులు పడుతున్న వారికి సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు లయన్ ఎంగలి బాలకృష్ణ తెలిపారు. పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలిచంద్రధన గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మెగా హెల్త్ క్యాంప్ లో అందించే ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ పీఆర్వో లయన్ పాషా పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతులైన యువత, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు తమ వంతు సహకారం అందించాలని కోరారు.

## రక్తదానం మహాదానం -- ఆరోగ్య సేవల్లో లయన్స్ క్లబ్ ముందడుగు

సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండే లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ నిర్వహిస్తున్న ఈ మెగా హెల్త్ క్యాంప్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఎంపీ మల్లు రవి

**తెలంగాణ అభివృద్ధి కోసం సీఎం చేస్తున్న కృషికి అభినందనలు**



లోకల్ గైడ్ -- ఆమనగల్లు, ఆగస్టు 24:విదేశీ పర్యటనను విజయవంతంగా ముగించుకుని సోమవారం తెలంగాణ రాష్ట్రానికి తిరిగి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డికి హైదరాబాద్ శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ మల్లు రవి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక స్వాగతం పలికారు. విదేశీ పర్యటనలో రాష్ట్రానికి పెట్టుబడులు, అభివృద్ధి అవకాశాలను ఆకర్షించే దిశగా ముఖ్యమంత్రి చేస్తున్న కృషిని ఎంపీ మల్లు రవి అభినందించారు. తెలంగాణను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ప్రగతికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి సాధిస్తుందనే విశ్వాసాన్ని ఎంపీ మల్లు రవి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎంపీ మల్లు రవి శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషికి అభినందనలు తెలిపారు.

# సింగంపల్లికి బీటీ రోడ్డు, బస్సు సౌకర్యం కల్పించాలి

**గ్రామ ప్రజల వినతి**

**మేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం**

**సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే**



లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 24:సింగంపల్లి గ్రామానికి మెరుగైన రహదారి, బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామ ప్రజల వినతి మేరకు సర్పంచ్ సనమోని సత్యం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి స్థానిక ప్రజాప్రతినిధులకు వినతిపత్రం అందజేశారు. ఇందులో భాగంగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. గ్రామ ప్రజలు అందించిన వినతిపత్రంలో ఆకుతోటపల్లి గేట్ నుంచి సింగంపల్లి గ్రామం మీదుగా పోలేపల్లి గేట్ వరకు సుమారు 6 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మించాలని కోరారు. రహదారి సౌకర్యం సరిగా లేకపోవడంతో గ్రామ ప్రజలు, విద్యార్థులు, వృద్ధులు, రోగులు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో రహదారి పరిస్థితి మరింత అధ్వానంగా మారడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని పేర్కొన్నారు. అదేవిధంగా సింగంపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, రోగులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆమనగల్లు నుంచి సింగంపల్లి మీదుగా ఆకుతోటపల్లి గేట్ వరకు బస్సు సౌకర్యం కల్పిస్తే గ్రామ ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తెలిపిన సమస్యలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సానుకూలంగా విన్నారు. గ్రామ ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, రోడ్డు నిర్మాణం, బస్సు సౌకర్యం కల్పించే అంశంపై అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని సింగంపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు. తమ సమస్యలను ఎమ్మెల్యే సానుకూలంగా స్వీకరించి పరిష్కారానికి హామీ ఇవ్వడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# కొందుర్గులో 108, 102 అంబులెన్స్‌ల తనిఖీ

## ఆత్యవసర వైద్య వాహన సేవలు ప్రజలకు వరం.. ..

ఎల్లవేళల.రోగులకు అందుబాటులో ఉండాలి..



లోకల్ గైడ్ న్యూస్ 24 కొందుర్గ్..కొందుర్గు మండల కేంద్రంలో నీ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన అత్యవసర వైద్య వాహన సేవలైన 102 108 అంబులెన్స్ లను జిల్లా వాహన వైద్య సేవల అధికారులు రాజబాబు, జాన్ షాహిద్ ఆకస్మిక తనిఖీ చేశారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అంబులెన్స్‌లలోఉన్న అత్యవసర వైద్య పరికరాలు, మందులు, ఆక్సిజన్ సదుపాయాలు, ఇతర వైద్య సామగ్రితో పాటు వాహనాల నిర్వహణను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ఎలాంటి జాప్యం లేకుండా రోగులను ఆసుపత్రులకు తరలించేలా అంబులెన్స్‌లు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో 102,108 ఈయంటి రమేష్, పైలట్ నరేష్ కెప్టెన్ రాఘవేందర్ పాల్గొన్నారు...

# మంత్రి పొన్నం పిలుపు..

## ఆయిల్ ఫామ్ సాగుకు పెద్ద ఎత్తున ముందుకొచ్చిన రైతులు..



లోకల్ గైడ్: చిగురుమామిడి: ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులు అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని, ఇందుర్తి గ్రామ రైతులు పెద్ద ఎత్తున ఆయిల్‌ఫామ్ సాగువైపు అడుగులు వేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఎకరాకు సుమారు రూ.1.50 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు. మంత్రి పిలుపుతో ఇందుర్తి గ్రామానికి చెందిన రైతులు సానుకూలంగా స్పందించి దాదాపు 100 ఎకరాల్లో ఆయిల్‌ఫామ్ సాగు చేపట్టేందుకు ముందుకొచ్చారు. రైతులను మంత్రి అభినందించారు. చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో సోమవారం 'పల్లె పల్లెకు పొన్నం అన్న--పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయిల్‌ఫామ్‌తో పాటు నువ్వులు, వేరుశనగ, ఆముదం తదితర పంటల సాగుపై కూడా రైతులు దృష్టి సారించాలని మంత్రి సూచించారు. వ్యవసాయంలో వైవిధ్యాన్ని పెంచుకుని అధిక ఆదాయం సాధించే దిశగా రైతులు ముందుకు సాగాలని కోరారు. ప్రతి ఇంటికీ సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలిగ్రామంలోని ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకునేలా ప్రజలు ముందుకు రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సోలార్ విద్యుత్‌ను వినియోగించుకో వడం ద్వారా విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు ప్రభుత్వం అందించే సబ్సిడీని కూడా సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. రైతులు, గ్రామ ప్రజలు సోలార్ విద్యుత్ ఏర్పాటుపై దృష్టి సారించి పునరుత్పాదక ఇంధన వనరులను వినియోగించుకో వాలని పిలుపునిచ్చారు. ఇందుర్తి అభివృద్ధే లక్ష్యంఇందుర్తి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటానని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు 'పల్లె పల్లెకు పొన్నం అన్న' కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మంత్రి సూచించారు. వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని, ప్రజలు అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. గ్రామస్తులు వ్యక్తిగత సమస్యలతో పాటు సామాజిక సమస్యలపై మంత్రికి పెద్ద ఎత్తున సమర్పించారు. ఇందుర్తి గ్రామ ప్రగతి నివేదిక- గ్రామంలో 32 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, రెండో దశలో మరిన్ని ఇళ్లు మంజూరు కానున్నాయి.- మహాలక్ష్మి పథకం కింద 673 మంది లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ అందుతోంది.- 91 స్వశక్తి సంఘాల మహిళలకు రూ.32.61 లక్షల వడ్డీలేని రుణాలు అందించారు.- శ్రీనిధి కింద 11 సంఘాలకు రూ.40 లక్షలు అందించారు.- 1,431 మందికి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు.- గృహజ్యోతి పథకం కింద 793 కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందుతోంది.- 1,249 మంది రైతులకు రైతుభరోసా కింద రూ.8.06 కోట్లు విడుదలయ్యాయి.- 532 మంది రైతులకు రైతు రుణమాఫీ కింద రూ.4.38 కోట్ల ప్రయోజనం కలిగింది.- ఆరుగురికి రైతుబీమా కింద రూ.30 లక్షలు అందించారు.- గ్రామంలో 862 పింఛన్లు ఉండగా, ప్రతి నెల రూ.19.61 లక్షలు పంపిణీ చేస్తున్నారు.- గ్రామంలో 1,126 రేషన్ కార్డులు ఉండగా, ప్రజా ప్రభుత్వంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు.- కొత్తగా 175 రేషన్ కార్డులు మంజూరు చేశారు.- కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద 66 మంది లబ్ధిదారులకు రూ.66.06 లక్షలు అందించారు.- అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు.

# పవర్ ఎగ్జిబిషన్--2026కు విశేష స్పందన

**విద్యుత్ రంగ ప్రగతిని ప్రతిబింబిస్తున్న ప్రదర్శనపై టి ఎస్ ఈ ఆర్ సి చైర్మన్, సభ్యుల ప్రశంసలు**

**ఆధునిక సాంకేతికత, స్మార్ట్ గ్రిడ్‌లు, డిజిటల్ సేవలు, విద్యుత్ భద్రతపై అవగాహనకు వేదికగా ఎగ్జిబిషన్**



హైదరాబాద్ ఆగస్టు 24 (లోకల్ గైడ్ ప్రతినిధి)తెలంగాణ విద్యుత్ రంగం సాధించిన ప్రగతి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, వినియోగదారులకు అందుతున్న సేవలను ప్రజలకు పరిచయం చేసే ఉద్దేశంతో హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా వేదికగా టీజీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పవర్ ఎగ్జిబిషన్--2026కు విశేష స్పందన లభిస్తోంది. తెలంగాణ విద్యుత్ రంగం గత 120 సంవత్సరాల ప్రస్థానం నుంచి నేటి ఆధునిక సాంకేతిక యుగం వరకు సాధించిన పురోగతిని ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ డా. జస్టిస్ దేవరాజు నాగార్జున, సభ్యులు రఘు కంచర్ల (టెక్నికల్), చెరుకూరి శ్రీనివాసరావు (ఫైనాన్స్) సోమవారం సందర్శించారు. టీఎస్ ఈఆర్సి , చైర్మన్, సభ్యులకు టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ తరఫున సంస్థ డైరెక్టర్లు వి. శివాజీ, కృష్ణారెడ్డి, డాక్టర్ ఎన్. నరసింహులుతో పాటు మెట్రో జోన్, రంగారెడ్డి జోన్, మేడ్చల్ జోన్‌కు చెందిన ముఖ్య అధికారులు, టీజీఎస్పీడీసీఎల్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు పవర్ ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను ఆసక్తిగా, క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యుత్ రంగానికి సంబంధించిన చారిత్రక పరిణామాలు, విద్యుత్ ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ వ్యవస్థల అభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల వినియోగం వంటి అంశాలను అధికారులు వారికి వివరించారు. 120 ఏళ్ల విద్యుత్ ప్రస్థానానికి అద్దంతెలంగాణలో విద్యుత్ రంగం గత 120 సంవత్సరాలుగా సాధించిన ప్రగతిని ప్రజలకు తెలియజేసే విధంగా ప్రదర్శనను రూపొందించారు. విద్యుత్ ఉత్పత్తి నుంచి వినియోగదారుడి ఇంటి వరకు విద్యుత్ చేరే ప్రక్రియ,ప్రసారవ్యవస్థలోవచ్చినమార్పులు, పంపిణీ నెట్‌వర్క్‌లో ఆధునికీకరణ, సాంకేతిక పరిజ్ఞానంలో చోటుచేసుకున్న విప్లవాత్మక మార్పులను వివిధ స్టాళ్లలో ప్రదర్శించారు. ప్రత్యేకంగా స్మార్ట్ గ్రిడ్‌లు, డిజిటల్ సేవలు, ఆధునిక విద్యుత్ పంపిణీ వ్యవస్థలు, వినియోగదారులకు అందిస్తున్న ఆన్‌లైన్ సేవలు, భద్రతా ప్రమాణాలు తదితర అంశాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో ప్రదర్శించడం సందర్శకులను ఆకట్టుకుంటోంది. పంపిణీ వ్యవస్థ బలోపేతంపై అధికారుల వివరణఈ సందర్భంగా టీజీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో చేపడుతున్న విద్యుత్ పంపిణీ వ్యవస్థ ఆధునికీకరణ కార్యక్రమాలపై అధికారులు టీఎస్ ఈఆర్సి చైర్మన్, సభ్యులకు వివరించారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తగ్గించడం, వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచడం, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడం కోసం అమలు చేస్తున్న పలు చర్యలను వివరించారు. అలాగే విద్యుత్ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తూ సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందించేందుకు తీసుకుంటున్న చర్యలను కూడా అధికారులు వివరించారు. విద్యార్థులు, యువతకు విజ్ఞాన వేదికపవర్ ఎగ్జిబిషన్‌ను కేవలం విద్యుత్ శాఖకు సంబంధించిన ప్రదర్శనగా కాకుండా విద్యార్థులు, యువత, సాధారణ ప్రజలకు విద్యుత్ రంగంపై సమగ్ర అవగాహన కల్పించే విజ్ఞాన వేదికగా తీర్చిదిద్దారు. విద్యుత్ ఎలా ఉత్పత్తి అవుతుంది? ఎలా ప్రసారం అవుతుంది? ఎలా పంపిణీ అవుతుంది? భవిష్యత్‌లో విద్యుత్ రంగంలో ఎలాంటి సాంకేతిక మార్పులు రానున్నాయి? వంటి అంశాలను తెలుసుకునే అవకాశం సందర్శకులకు కల్పించారు. విద్యుత్ భద్రతపై అవగాహన అవసరంవిద్యుత్ వినియోగంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విద్యుత్ ప్రమాదాల నివారణ, సురక్షిత విద్యుత్ వినియోగ పద్ధతులపై అవగాహన కల్పించడానికీ ప్రదర్శనలో ప్రాధాన్యత ఇచ్చారు. ముఖ్యంగా విద్యుత్ తీగలు, విద్యుత్ పరికరాలు, గృహ విద్యుత్ వినియోగం తదితర అంశాల్లో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలను ప్రజలకు వివరించేలా స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టీఎస్ ఈఆర్సి చైర్మన్ డా. జస్టిస్ దేవరాజు నాగార్జున, సభ్యులు రఘు కంచర్ల, చెరుకూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యుత్ రంగంలో తెలంగాణ సాధించిన ప్రగతిని ప్రజలకు పరిచయం చేసే విధంగా పవర్ ఎగ్జిబిషన్--2026ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వద్యుత్రంగంలో చోటుచేసుకుంటున్న సాంకేతిక పురోగతి, ఆధునిక వ్యవస్థలు, వినియోగదారులకు అందుతున్న సేవలపై ప్రజల్లో అవగాహన పెంచడంలో ఇటువంటి ప్రదర్శనలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో ప్రదర్శనను సందర్శించి విద్యుత్ రంగ అభివృద్ధి, ఆధునిక సాంకేతికత, భద్రతా ప్రమాణాలపై అవగాహన పొందాలని వారు సూచించారు. తెలంగాణ విద్యుత్ రంగ చరిత్ర, వర్తమానం, భవిష్యత్ సాంకేతిక ప్రగతిని ఒకే వేదికపై ఆవిష్కరిస్తున్న పవర్ ఎగ్జిబిషన్--2026 విద్యుత్ రంగంపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు భవిష్యత్ తరాలకు సాంకేతిక విజ్ఞానాన్ని చేరువ చేసే వేదికగా నిలుస్తోంది.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి



# అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నోటీసులు జారీ చేసే సమయంలోనే అవసరమైన పత్రాలపై ఓటర్లకు అవగాహన కల్పించాలి

ఎస్ఐఆర్‌పై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్




ఖమ్మం, ఆగస్టు- 24: లోకల్ గైడ్:అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని 5 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లకు కలిపి సుమారు 1.75 లక్షల నోటీసులు జారీ చేయాల్సి ఉందని తెలిపారు. ఇప్పటికే 75 వేల నోటీసులు జనరేట్ చేసినట్లు వివరించారు. అనామలీస్ క్రింద సుమారు 80 వేల మంది ఓటర్ల పేర్లలో వ్యత్యాసాలు ఉన్నట్లు తెలిపారు.అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు జారీ చేసి, అవసరమైన ఓటర్లను విచారణకు పిలిచేలా పకడ్బందీ ప్రణాళిక రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. నోటీసులు జారీ చేసే సమయంలోనే సంబంధిత ఓటర్లు విచారణకు హాజరయ్యే సమయంలో సమర్పించాల్సిన అవసరమైన పత్రాలు, ఆధారాలపై అవగాహన కల్పిస్తున్నామని, ఎస్ఐఆర్ ప్రక్రియపై మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు.వీడియో సమావేశం అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నోటీసులో విచారణ తేదీ, విచారణ జరిగే ప్రదేశం, సమయాన్ని స్పష్టంగా పేర్కొనాలని, నోటీసు జారీ చేసిన తేదీకి, విచారణ తేదీకి మధ్య కనీసం 7 రోజుల వ్యవధి ఉండేలా చూడాలని తెలిపారు. నోటీసులు అందజేసిన వివరాలను బీఎల్ఓ యాప్‌లో ఫొటోతో సహా నమోదు చేయాలని, విచారణకు సంబంధించిన వివరాలతో పాటు ఓటర్లు సమర్పించిన ఆధారాలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ ఎన్. శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ. రాజు, డీటీ అన్సారీ, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు

# సుల్తానాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం పాట



పెద్దపల్లి జిల్లా ప్రతినిధిఆగస్టు 24 (లోకల్ గైడ్)పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలకు తేదీ: 25.08.2026 (మంగళవారం) ఉదయం 10:00 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు సుల్తానాబాద్ ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్ తెలిపారు.ఈ వేలం పాటను జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారి (డీపీఈఓ), పెద్దపల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.వేలం పాటలో పాల్గొనదలిచిన వారు తమ ఆధార్ కార్డు జిరాక్స్ వెంట తీసుకురావాలని, అలాగే తాము బిడ్ చేయదలిచిన వాహన విలువలో 50% ఈఎండీ (ఈఎండి) మొత్తాన్ని ముందుగా డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనాలని సూచించారు.ఆసక్తి గల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సుల్తానాబాద్ ఎక్సైజ్ అధికారులు కోరారు.”

# విద్యార్థుల భద్రతే లక్ష్యం డ్రైవర్లకు యూనిఫామ్‌లు అందజేత

రహదారి భద్రతపై డ్రైవర్లకు అవగాహన



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (లోకల్ గైడ్)విద్యార్థుల సురక్షిత ప్రయాణానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ఇండియన్ పబ్లిక్ పాఠశాల యాజమాన్యం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పాఠశాలలో పనిచేస్తున్న డ్రైవర్లకు యూనిఫామ్‌లను అందజేయడంతో పాటు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ కార్యక్రమంలో పాల్గొని డ్రైవర్లకు యూనిఫామ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని అన్నారు.




పాఠశాల బస్సుల్లో ప్రయాణించే విద్యార్థులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరేలా డ్రైవర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో రహదారి పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ జాగ్రత్తగా వాహనాలను నడపాలని తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ముఖ్యంగా పాఠశాల వాహనాలను నడిపే డ్రైవర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిర్ణీత వేగ పరిమితిని మించకుండా వాహనాలను నడపాలని, విద్యార్థులు ఎక్కే సమయంలో, దిగే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. డ్రైవింగ్ చేస్తున్న సమయంలో సెల్‌ఫోన్ వినియోగించడం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు.వాహనాల్లో విద్యార్థుల భద్రతకు సంబంధించిన అన్ని అంశాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని, వాహనాల పరిస్థితిని ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని తెలిపారు. రహదారిపై ఇతర వాహనదారులు, పాదచారులు, విద్యార్థుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సమయస్ఫూర్తితో వ్యవహరించేలా డ్రైవర్లు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాఠశాల విద్యార్థుల విద్యతో పాటు వారి భద్రతకు కూడా సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. పాఠశాల బస్సుల్లో విద్యార్థుల ప్రయాణం సురక్షితంగా ఉండేలా డ్రైవర్లకు ఎప్పటికప్పుడు సూచనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డ్రైవర్లు యూనిఫామ్ ధరించడం వల్ల పాఠశాల వాహన సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన సేవా భావం పెంపొందుతుందని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో మర్యాదగా వ్యవహరిస్తూ పాఠశాల ప్రతిష్ఠకు అనుగుణంగా విధులు నిర్వహించాలని సూచించారు.అలాగే వర్షాలు, రద్దీ ప్రాంతాలు, పాఠశాల సమయాల్లో ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వాహనాలను మరింత జాగ్రత్తగా నడపాలని సూచించారు. విద్యార్థుల సురక్షిత ప్రయాణం కోసం పాఠశాల యాజమాన్యం, డ్రైవర్లు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని చైర్మన్, ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత మేనేజర్ శివ,పాఠశాల సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఎస్సీ వెల్ఫేర్ కమిటీ ప్రిలిమినరీ సమావేశం

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు24(లోకల్ గైడ్ న్యూస్).శాసనసభ స్పీకర్ ఛాంబర్ లో సోమవారం ఎస్సీ వెల్ఫేర్ కమిటీ ప్రిలిమినరీ చైర్మన్ మేడిపల్లి సత్యం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, కే ఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, శాసనసభ కార్యదర్శి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, శాసన మండల సభ్యులు, శాసనసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షుడిగా మొరిగేషన్ వేలు నియామకం.




లోకల్ గైడ్ శేరిలింగంపల్లి, : - తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని 227--శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షుడిగా మొరిగేషన్ వేలు నియమితులయ్యారు.తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు, శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వాసిరి చంద్రశేఖర్ ప్రసాద్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, క్రియాశీల కార్యకర్తగా పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు వేలు సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.నూతనంగా నియమితులైన ముద్దగని వేలు పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ టీఆర్ఎస్ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని వాసిరి చంద్రశేఖర్ ప్రసాద్ ఆకాంక్షించారు.

# 12వ జూనియర్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కేరళ మోడల్ హై స్కూల్ విద్యార్థులు ఎంపిక.




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (లోకల్ గైడ్)12వ జూనియర్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కేరళ మోడల్ హై స్కూల్ విద్యార్థులు ఎంపిక. అభినందించిన ప్రిన్సిపల్ సీజు ఎస్ నాయర్ సుల్తానాబాద్ లో పెద్దపల్లి అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అథ్లెటిక్స్ పోటీలు జరిగినాయి.అండర్ అండర్ 14 విభాగంలో ట్రైతలాన్ --సి లో జీ.చరిత మొదటి స్థానం ,ట్రైతలాన్-- బి లో అవంతిక తృతీయ స్థానం అండర్ 16 బాలుర విభాగంలో 60 మీటర్ పరుగులో వి. అశ్విద్ మొదటి స్థానం, 600 మీటర్ల పరుగులో టి.సాయి విష్ణు రెండవ స్థానం అండర్--16 బాలికల విభాగంలో ఎ వైశాలి లాంగ్ జంప్ లో మొదటి స్థానం,600 మీటర్ల పరుగులో రెండవ స్థానం,60 మీటర్ల పరుగులో రెండవ స్థానం సాధించారు.వీరు ఈ నెల 26,27వ తేదీన హనుమకొండలో జరిగే 12 వ జూనియర్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొననున్నారు. అని పెద్దపల్లి అథ్లెటిక్స్ సెక్రటరీ కె గట్టయ్య తెలిపారు. వీరిని కేరళ మోడల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సీజు ఎస్ నాయర్,వైస్ ప్రిన్సిపాల్ స్మిత ఎస్ నాయర్, పి.ఈ.టి ఎ. అజయ్,రాజు ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు అభినందించారు.

# సింగరేణికి సీతారామ నీళ్లెప్పుడు?

ప్రాజెక్టు కాలువల కోసం భూములు ఇచ్చిన రైతులకు సాగునీరు అందించాలి --- సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు




ఖమ్మం జిల్లా, కారేపల్లి, ఆగస్టు 24 (లోకల్ గైడ్) : సింగరేణి మండలానికి సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగు, తాగునీరు ఎప్పుడు అందిస్తారని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రాజెక్టు కాలువల కోసం సింగరేణి మండలంలోని రైతుల భూములను తీసుకుంటున్నప్పటికీ, అదే ప్రాంతంలోని వ్యవసాయ భూములకు చుక్క నీరు అందకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. సీపీఎం సీనియర్ నాయకులు, బాజుమల్లాయిగూడెం మాజీ సర్పంచ్ అమరబోయిన కాంప్లెక్ కరపటి రాములు 13వ వర్ధంతి సభ ఆదివారం రాత్రి వజ్రా రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు పూర్తవుతున్నా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్దం దాటినా ఏజెన్సీ ప్రాంతమైన సింగరేణి మండలానికి శాశ్వత నీటి వనరులు అందుబాటులోకి రాలేదన్నారు. మండలంలో గిరిజన, గిరిజనేతర పేద రైతులు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారని, వర్షపు నీరు, చెరువులు, కుంటలు, బోర్లు, బావులే వారికి ప్రధాన ఆధారమని తెలిపారు. వర్షాలు సకాలంలో కురవకపోతే పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీతారామ ప్రాజెక్టు కాలువల నిర్మాణం కోసం మధ్యతరగతి, పేద రైతుల భూములను సేకరిస్తున్నప్పటికీ, 2013 భూ నిర్వాసితుల చట్టం ప్రకారం వారికి పూర్తి న్యాయం జరగడం లేదని ఆరోపించారు. సింగరేణి మండల భూముల మీదుగా కాలువలు వెళ్తున్నా, ఆ నీటిని స్థానిక రైతులకు అందించేందుకు సరైన చర్యలు చేపట్టకపోవడం అన్యాయమన్నారు. గుట్టలు, భౌగోళిక పరిస్థితులను దాటుకుంటూ కాలువల్లో నీరు ఎక్కడికి వెళ్తుందో తెలియని పరిస్థితి ఉందని, ప్రాజెక్టు నీటిలో సింగరేణి మండలానికి న్యాయమైన వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి మండలం పట్ల నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నాయని నున్న నాగేశ్వరరావు విమర్శించారు. సాగునీటితో పాటు తాగునీరు, విద్య, వైద్యం, భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. కామ్రేడ్ కరపటి రాములు ప్రజాప్రతినిధిగా, కమ్యూనిస్టు నాయకుడిగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించారని, ప్రజలకు అనేక సౌకర్యాలు కల్పించడంలో ముందుండి ప్రజల మనసుల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యపరిచి, ప్రజా సమస్యలపై పోరాటాలను కొనసాగించడమే కరపటి రాములుకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే. నరేంద్ర, ప్రజానాట్యమండలి నాయకులు కరకపల్లి రాయమల్లు, మండల కమిటీ సభ్యులు సురభాక ధనమ్మ, యనమనగండ్ల రవిబాబు, శాఖ కార్యదర్శి సూరబాక సర్వయ్య, సోషల్ మీడియా కన్వీనర్ ధరావత్ విజయ్ కుమార్, పార్టీ సభ్యులు సీత వెంకటేశ్వర్లు, బచ్చల బుజ్జమ్మ, బచ్చల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కరపటి రంబాయమ్మ, భారత లక్ష్మి, బజ్జల వంశీకృష్ణ, ధరావత్ సరిత, కరపటి రాములు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డ్స్ పంపిణి



నారాయణ పేట ఆగస్టు 24: మాగనూరు మండలం లోని గురురావు లింగం పల్లి గ్రామంలో సోమవారం స్థానిక సర్పంచ్ ఈడిగ లక్ష్మి దేవమ్మ, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఆనంద్ గౌడ్ లు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు, ఈ కార్య క్రమం లో నాయకులు వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు,

# ట్రాక్టర్ డ్రైవర్ల యూనియన్ కమిటీ ఎన్నిక



నారాయణపేట ఆగస్టు 24:మాగనూరు మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ట్రాక్టర్ ,డ్రైవర్ యూనియన్ (సిఐటియు) అనుబంధంతో ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకోవడం జరిగింది.గౌరవాధ్యక్షులు భరత్ కుమార్,అధ్యక్షులు పెద్దింటి నర్సింలు, ఉపా ధ్యక్షులు దండు వాజయ్య, ఉపాధ్యక్షులు పుంజనూరు నరసింహులు,కార్యదర్శి కొనింటి రమేష్ . సహాయ కార్యదర్శి బులిమిని అంజనేయులు,సహకార కారిదర్శి పసుల సాయిబ స్న,కోశాధికారి దాకలి మారుతి,55 మందితో కమిటీ సభ్యులుగా ఎన్ను కోవడం జరిగింది. నూతనం గా ఎన్నుకోబడిన కమిటీకి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పుంజనూరు ఆంజనేయులు అభినంద నలు తెలిపారు.

# ప్రజావాణికి 103 ఫిర్యాదులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగస్టు 24 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 103



ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ భుజంగరావు తో పాటు ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, డీపీఓ శ్రీనివాస్ రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో గ్రామ/వార్డు సభలు నిర్వహించాలి



లోకల్ గైడ్ ఆగస్టు 24,మహబూబాబాద్ జిల్లా,మహబూబాబాద్ జిల్లా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 27 వ తేదీన గ్రామ/వార్డు సభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు,ఈ.ఆర్.ఓ లు, ఎ.ఈ.ఆర్.ఓ. లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గ్రామ/వార్డు సభల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎస్ఐఆర్ లో భాగంగా ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో గ్రామ/వార్డు సభలు నిర్వహించి ముసాయిదా ఓటర్ల జాబితా, ఎ.ఎస్.డి.(అబ్సెంట్, షిఫ్ట్, డెత్) జాబితా బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్ల సమక్షంలో చదివి వినిపించాలని తెలిపారు. గ్రామ/వార్డు సభల నిర్వహణ సమయంలో బూత్ స్థాయి అధికారులు ఫారం-6, 7, 8 అందుబాటులో ఉంచుకోవాలని, ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే నోట్ చేసుకోవాలని తెలిపారు. అనామలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించిన వివరాలు బూత్ స్థాయి అధికారుల ద్వారా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించాలని, పెండింగ్ లో ఉన్న నోటీసుల జనరేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసి నోటీసులు అందించాలని తెలిపారు. అనంతరం ఎ.ఈ.ఆర్.ఓ.ల సంబంధిత ప్రతిపాదనలు రేపటి లోగా పంపించాలని తెలిపారు. అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో అనామలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించిన నోటీసులు జనరేషన్ దాదాపు పూర్తి స్థాయిలో జరిగిందని అయినదని,నోటీసులను సంబంధిత ఓటర్లకు 3 రోజులలోగా అందించాలని తెలిపారు. కార్యాచరణ ప్రకారం గ్రామ/వార్డు సభల నిర్వహించడం జరుగుతుందని, అదనపు ఎ.ఈ.ఆర్.ఓ. ల సంబంధిత ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ కె అనిల్ కుమార్, మహబూబాబాద్, తొర్రూరు రాజస్వ మండలఅధికారులు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిల్, అన్ని మండలాల తహసిల్దార్లు, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్ కె. హైమావతి



సిద్దిపేట, ఆగస్టు 24(లోకల్ గైడ్): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హతల మేరకు సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్‌తో కలిసి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంతో ప్రజలు ప్రజావాణికి వచ్చి అందజేసిన ఫిర్యాదులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, అర్హతల మేరకు వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం మొత్తం 90 దరఖాస్తులు సమర్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో నాగరాజమ్మ, ఎస్‌డీసీ సుదర్శన్‌రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత కేంద్రం పై అవగాహన




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (లోకల్ గైడ్)ఎలిగేడు మండలంలోని ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలో సర్పంచ్ శ్రీమతి మద్దెల రమాదేవి సంపత్  అధ్యక్షతణ జిల్లా మహిళా సాధికారత కేంద్ర ఆధ్వర్యంలో కోఆర్డినేటర్ దయా అరుణ మహిళా శిశు సంక్షేమ శాఖ సేవల గురించి, టోల్ ఫ్రీ నెంబర్లు- 1098, 181, 14567, 155326, 112, 1908 ల గురించి, ఉన్నత విద్య, ఉపాధి అవకాశాల గురించి, లేబర్ కార్డు వినియోగం, గవర్నమెంట్ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె అశోక్, ప్రధానోపాధ్యాయులు వేణు, శశికళ, పుష్పలత, అతివ న్ జీ ఓ అధ్యక్షురాలు కె. దీప్తి, అంగన్వాడీ టీచర్ కె కోదేశ్వరి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 22-ఏ భూ భారతి

## భూముల విషయంలో బ్రోకర్లను నమ్మి మోసపోవద్దు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి.**




రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): రంగారెడ్డి జిల్లాలో 22-ఏ జాబితాలో ఉన్న భూములు, భూ భారతి రికార్డులకు సంబంధించిన భూముల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి సూచించారు.కొంతమంది మధ్యవర్తులు, బ్రోకర్లు భూముల రికార్డులను సరిచేస్తామని, 22-ఏ జాబితా నుంచి భూములను తొలగిస్తామని, భూ భారతి ద్వారా భూమిపై హక్కులు కల్పిస్తామని చెబుతూ ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం అందుతోందన్నారు. ఇలాంటి వ్యక్తుల మాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దని ఆయన సూచించారు. భూమిని కొనుగోలు చేసే ముందు లేదా భూమికి సంబంధించిన ఏదైనా లావాదేవీలు నిర్వహించే ముందు సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించి సర్వే నంబర్, భూమి స్థితి, 22-ఏ జాబితాలోని వివరాలు, భూ భారతి రికార్డులు, ఇతర చట్టపరమైన అంశాలను అధికారికంగా నిర్ధారించుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేయిస్తామని చెప్పే మధ్యవర్తులు, బ్రోకర్లను నమ్మి ఎలాంటి డబ్బులు చెల్లించవద్దన్నారు. భూములకు సంబంధించిన సమస్యలు లేదా అనుమానాలు ఉన్నట్లయితే సంబంధిత తహసీల్దార్ కార్యాలయం లేదా అధికారిక రెవెన్యూ కార్యాలయాలను సంప్రదించి వివరాలు, స్పష్టత పొందాలని సూచించారు.ప్రజలు భూములకు సంబంధించిన వ్యవహారాల్లో అధికారిక విధానాలను మాత్రమే అనుసరించాలని, మధ్యవర్తులు లేదా బ్రోకర్ల ద్వారా జరిగే అనధికారిక లావాదేవీలకు దూరంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి కోరారు.

# కుకునూరుపల్లి ప్రభుత్వ ఐటీఐలో వాక్-ఇన్ అడ్మిషన్లు



సిద్దిపేట ఆగస్టు24(లోకల్ గైడ్): కుకునూరుపల్లి ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీలో వివిధ ట్రేడుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు ఈ నెల 27వ తేదీ నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు వాక్-ఇన్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డి.వెంకట్ రమణ తెలిపారు. ఐటీఐలో ప్రవేశం పొందాలనుకునే అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా ఐటీఐ కార్యాలయానికి హాజరై ప్రవేశం పొందవచ్చని పేర్కొన్నారు. అభ్యర్థుల సౌకర్యార్థం రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఐటీఐ కార్యాలయంలో ఉచితంగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రవేశ రుసుము రూ.100, వర్తించే పన్నులు అదనంగా ఉంటాయని వెల్లడించారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు నిర్ణీత తేదీల్లో ఒరిజినల్ సర్టిఫికెట్లతో కుకునూరుపల్లి ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీని సందర్శించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

# మహేశ్వరంలో నషా ముక్త భారత్ అభియాన్ పై పీఐబీ వార్తా మీడియా వర్క్ షాప్.

**ఆగస్టు 25న జరిగే కార్యక్రమానికి స్థానిక విలేకరులందరికీ ఆహ్వానం.**

రంగారెడ్డి జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ ): దుష్ప్రభావాలు కలిగించే మాదక ద్రవ్యాల నివారణ పై ప్రజలను చైతన్యవంతులను చేయడంలో మీడియా, పత్రికా విలేకరుల పాత్ర పై అవగాహన కోసం ఈ నెల 25వ తేదీన వర్క్ షాపును నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ సమాచార కార్యాలయం ఒక ప్రకలో తెలిపింది. మహేశ్వరంలోని ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. మాదక ద్రవ్య రహిత సమాజాన్ని రూపొందించడంలో భాగంగా మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలను ప్రజల్లోకి ఎలా తీసుకుపోవాలన్న అంశంపై విలేకరులకు అవగాహన కల్పిస్తారు.మాదక ద్రవ్యాలు సమాజంపై ఎలాంటి చెడు ప్రభావాన్ని చూపిస్తున్నాయన్న అంశాన్ని ఐపీఎస్ అధికారి కె.నారాయణ రెడ్డి (మహేశ్వరం జోన్ డీసీపీ) విలేకరులకు వివరించడంతోపాటు, ఈ అంశంపై వచ్చే వార్తలకు పత్రికల్లో ఇవ్వాల్సిన ప్రాధాన్యాత, సవాళ్లను ఎదుర్కోవడంలో విలేకరులు పోషించాల్సిన పాత్రను తెలియజేస్తారు. తెలంగాణలో మాదక ద్రవ్యాల తాజా పరిస్థితి గురించి 'ఈగల్ బృందం' నుంచి వస్తున్న ఓ అధికారి విలేకరులకు వివరిస్తారు. ఉదయం పది గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా కోరుతూ హైదరాబాద్- పీఐబీ విలేకరులందరినీ ఆహ్వానిస్తున్నది. మరిన్ని వివరాల కోసం హైదరాబాద్- పీఐబీ, మీడియా కమ్యూనికేషన్ అధికారి వి గాయత్రిని సెల్ నెం: 9052565123 లో సంప్రదించాలని తెలిపారు.

# లాలపల్లిలో పారిశుద్ధ్య నిర్వహణకు డ్రమ్స్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (లోకల్ గైడ్) లాలపల్లి గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా చెత్తను క్రమబద్ధంగా సేకరించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామంలో వివిధ కార్యక్రమాలు, ఫంక్షన్లు జరిగే సమయంలో ఏర్పడే ఫేస్ గ్లాసులు, ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థాలను వేయడానికి ప్రత్యేకంగా డ్రమ్స్‌ను ఏర్పాటు చేశారు.చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలు ఈ డ్రమ్స్‌ను వినియోగించాలని సర్పంచ్ సూచించారు. గ్రామంలో పరిశుభ్రతను కాపాడటంతో పాటు చెత్త నిర్వహణను సమర్థవంతంగా చేపట్టేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏలేటి వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ పంచాయతీ కార్యదర్శి ప్రజలు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలు సీజ్




గండిపేట్ ఆగస్టు 24 లోకల్ గైడ్ : నిబంధనలకు విరుద్ధంగా అనధికార నిర్మాణాలు భవనాలను నార్సింగి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేశారు. సోమవారం నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారి ప్రసిద్ధ, టిపిఓ రమేష్ పోలీస్ సిబ్బందితో కలిసి నార్సింగి సర్కిల్ పరిధిలోని నెక్నాంపూర్ సర్వేనంబర్.31 గల సెక్రటేరియట్ వైయస్సార్ కాలనీలోని పార్కు స్థలంలో జరిగిన అనధికార ఆక్రమణలపై చర్యలు చేపట్టారు. అలాగే కృష్ణారెడ్డి ఎన్‌క్లేవ్‌లో నార్సింగి 60 యార్డ్స్ కాలనీ, గిరిగిరిగడ్డ ప్రాంతంలో అనుమతులు లేకుండా నిర్మించిన జి ప్లస్ వన్ అప్పర్ ఫ్లోర్ భవనాన్ని టౌన్ ప్లానింగ్ సిబ్బంది నిబంధనల ప్రకారం సీజ్ చేశారు. అనధికార నిర్మాణాలు ప్రభుత్వ,పార్కు స్థలాల ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం అవసరమైన చర్యలు కొనసాగుతాయని డిప్యూటీ కమిషనర్ హెచ్చరించారు.

# ఎల్లారెడ్డిలో మెగా జాబ్ మేళా--2026 ఘనంగా ప్రారంభం!

**మెగా జాబ్ మేళాకు యువత నుంచి విశేష స్పందన**

**10వేలకు పైగా యువతీ యువకులు పాల్గొన్నారు**



కామారెడ్డి జిల్లా ఆగస్టు 24 లోకల్ గైడ్ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో, మదన్ మోహన్ ట్రస్ట్ నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా--2026, ఎల్లారెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా ప్రారంభమైంది.ఈ మెగా జాబ్ మేళాకు నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల యువతీ యువకుల నుంచి విశేష స్పందన లభించింది. ఇప్పటికే 10 వేలకు పైగా యువతీ యువకులు పాల్గొన్నారు.జాబ్ మేళా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ సందర్శించి, వివిధ ప్రముఖ కంపెనీలు నిర్వహిస్తున్న ఉద్యోగ ఇంటర్వ్యూల ప్రక్రియను పరిశీలించారు. ఇంటర్వ్యూలకు హాజరైన యువతీ యువకులతో స్వయంగా మాట్లాడి, వారి విద్యార్హతలు, ఆసక్తులు, ఉద్యోగ అవకాశాల గురించి తెలుసుకున్నారు. ఈ ఉద్యోగ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# ఫీజు బకాయి -- బీజేపీ లడాయి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (లోకల్ గైడ్)పెద్దపల్లిలో బీజేపీ ఆధ్వర్యంలో రాస్తారోకోపెండింగ్‌లో ఉన్న రూ.15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు చేపట్టిన 48 గంటల నిరాహార దీక్షకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి నిరాకరించిన నేపథ్యంలో, బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో పెద్దపల్లిలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, తెలంగాణలో విద్యార్థి విద్రోహ ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్‌లను విడుదల చేయకుండా వారి జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని మండిపడ్డారు.జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు శ్రీ ఎన్. రామచందర్ రావు చేపట్టిన 48 గంటల నిరాహార దీక్షకు ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పతనానికి నాంది అని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేస్తున్న ఈ ప్రభుత్వం త్వరలోనే కుప్పకూలిపోతుందని హెచ్చరించారు. ఇంజినీరింగ్ విద్యార్థులను "క్రిమినల్ వేస్ట్" అని పేర్కొనడం రేవంత్ రెడ్డి దురహంకారానికి పరాకాష్ట అని విమర్శించారు. అలాగే, జీవో 97 ద్వారా పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చారని దుయ్యబట్టారు.రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రామచందర్ రావు ఆధ్వర్యంలో బీజేపీ విద్యార్థుల పక్షాన మరింత ఉధృతంగా ఉద్యమిస్తుందని తెలిపారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థుల హక్కుల కోసం బీజేపీ పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ నెల 25 న నిజామాబాదు కు తెలంగాణ గవర్నర్ రాక



నిజామాబాదు జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగష్టు 24: తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆగస్టు 25న (మంగళవారం) నిజామాబాద్ జిల్లా లో పర్యటించనున్నారు. నగరంలోని పసుపుబోర్డు కార్యాలయంలో రైతులతో మార్కెట్? లింకేజ్? కార్యక్రమంతో పాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఆ రోజు ఉదయం 10.20 గంటలకు ఇందూరుకు వస్తారు . ఆగస్టు 25న ఉదయం 9:15 గంటలకు లోక్ భవన్ నుంచి బయలుదేరి బేగంపేట్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా నిజామాబాద్ ఐడీవోసీ హెలిప్యాడ్‌కు 10:20 గంటలకు వస్తారు. ఆ తర్వాత పోలీస్ పరేడ్ గ్రౌండ్?లో యాంటీ-డ్రగ్ అవేర్‌నెస్ ప్రోగ్రాం, నేషనల్ టర్మరిక్? బోర్డులో రైతులతో మార్కెట్ లింకేజ్ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం పీహెచ్‌ఆర్ కన్వెన్షన్ సెంటర్?లో అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్ ద్వారా చేపట్టనున్న ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు. సాయంత్రం 3:20 గంటలకు తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరుతారు.

# వన మహోత్సవం

## లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

**రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**



కామారెడ్డి జిల్లా, ఆగస్టు 24 లోకల్ గైడ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం -2026 కార్యక్రమంలో భాగంగా కేటాయించిన లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం రాష్ట్ర మంత్రి ఛాంబర్ నుండి, హైదరాబాద్ నుండి ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వినయ్ కుమార్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా అటవీ అధికారులతో వనమహోత్సవం- 2026 లక్ష్యసాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి మాట్లాడుతూ భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 56 శాతం లక్ష్యాలను పూర్తి చేయడం జరిగిందని, కేటాయించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో కృషి చేసి మొక్కలు నాటి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. లోటు వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా నిర్దేశిత లక్ష్యాలను చేరుకోలేకపోయామని, ఇక నుండి కురిసే వర్షాల నీటిని ఒడిసిపట్టి, నిల్వచేసి సెప్టెంబర్ చివరి వారం లోగా 100 శాతం లక్ష్యాలను సాధించాలని తెలిపారు. అటవీ శాఖ నర్సరీలలో తగినన్ని మొక్కలు అందుబాటులో ఉన్నాయని, గుర్తించబడిన ప్రాంతాలలో ఎంపిక చేసిన మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కలను నాటడమే కాకుండా సంరక్షణ కూడా చేపట్టాలని, నాటిన ప్రతి మొక్క బ్రతికేలా చూడాలని, పశువులు, జంతువుల నుండి కాపాడేందుకు నాటిన మొక్కలకు ట్రీగార్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అర్బన్ ఫారెస్ట్ లలో విరివిగా మొక్కలు నాటాలని, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేయాలని, దేవాలయాల ప్రాంగణాలలో ప్రత్యేకమైన ఎంపిక చేసిన మొక్కలను నాటేందుకు అటవీశాఖ అధికారులు కృషి చేయాలని తెలిపారు. వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయడంలో భాగంగా ప్రజలందరికీ తెలిసే విధంగా మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.




జిల్లా కలెక్టర్ కుమార్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ జిల్లాలో వనమహోత్సవం- 2026 లో భాగంగా 24.66.లక్షల మొక్కలను లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటి వరకు 17.78 లక్షల మొక్కలను నాటడం జరిగిందని, నిర్ణీత గడువులోగా 100 శాతం లక్ష్యాలను సాధించే దిశగా అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దామోదర్ రెడ్డి, అదనపు స్థానిక సంస్థలు కలెక్టర్ చీ గిరి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి ఒక మొక్క అందించేలా విస్తృతంగా వన మహోత్సవం చేపట్టాలి

**--- అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.**




రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): ప్రతి ఇంటికి ఒక మొక్క నాటేలా విస్తృతంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 56.46 శాతం మొక్కల పెంపకం పూర్తయిందని తెలిపారు. ఈ నెల 25న నిర్వహించనున్న ప్రత్యేక వన మహోత్సవ కార్యక్రమం ద్వారా నిర్దేశిత లక్ష్యానికి అదనంగా కనీసం 10 శాతం మేర మొక్కలు నాటేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని మంత్రి సూచించారు.వన మహోత్సవం కార్యక్రమం అమలు పై సోమవారం అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా వారీగా మొక్కలు నాటే లక్ష్యాలుఇప్పటి వరకు సాధించిన పురోగతిని సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ నెల 23వ తేదీ నాటికి రంగారెడ్డి జిల్లాలో 78.540 లక్షల మొక్కలు నాటే లక్ష్యానికి గాను 45.287 లక్షల మొక్కలు నాటి 57.66 శాతం సాధన నమోదైనట్లు సమీక్షలో వెల్లడైంది.రాష్ట్రవ్యాప్తంగా 1606.286 లక్షల మొక్కల లక్ష్యానికి గాను 906.853 లక్షల మొక్కలు నాటి 56.46శాతం సాధన నమోదైంది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 25న నిర్వహించనున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించి, "ఒక్క వ్యక్తికి ఒక మొక్క -- ఒక్క ఇంటికి ఒక మొక్క" అనే విధంగా ప్రజల భాగస్వామ్యంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృతం చేయాలని సూచించారు.ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఎన్‌సీసీ విద్యార్థులు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, పరిశ్రమల ప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామ ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వీఐపీలు, రైతులు, యువత, సామాజిక సంస్థలు, మీడియా ప్రతినిధుల ను కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని ఆదేశించారు.దేవాలయాల్లో ప్రత్యేకంగా మొక్కలు నాటాలిదేవాలయాలకు ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన వృక్ష జాతులను గుర్తించి, ఆయా చెట్ల మొక్కలను సేకరించి దేవాలయ ప్రాంగణాల్లో నాటాలని మంత్రి సూచించారు.




దీనివల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు సంప్రదాయంగా ప్రాధాన్యత కలిగిన వృక్ష జాతులను సంరక్షించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ఆరోగ్యకరమైన, నాణ్యమైన మొక్కల పంపిణీఅన్ని నర్సరీల్లో తగినంత మొక్కలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలకు ఆరోగ్యకరమైన, నాణ్యమైన మొక్కలను మాత్రమే పంపిణీ చేసి నాటించాలని అధికారులను ఆదేశించారు. మొక్కల సేకరణ, రవాణా, గుంతల ఏర్పాటు, నాటడం, అనంతరం నీటి వసతి కల్పించడం వంటి అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.పట్టణ ప్రాంతాల్లో అర్బన్ ఫారెస్టులకు ప్రాధాన్యతపట్టణ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంచేందుకు అర్బన్ ఫారెస్టుల ఏర్పాటును ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. మున్సిపాలిటీల పరిధిలో ప్రజల భాగస్వామ్యంతో పెద్దఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టి పట్టణాల్లో పచ్చదనాన్ని మరింత పెంచాలని ఆదేశించారు.చెరువుల పరిసరాల్లో తాటి మొక్కల పెంపకంతాటి మొక్కలను చెరువుల పరిసర ప్రాంతాల్లో, అలాగే గౌడ సమాజానికి చెందిన భూముల్లో నాటేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.భూగర్భ జలాల పెంపుపై ప్రత్యేక దృష్టిఈ సీజన్‌లో తక్కువ వర్షపాతం నమోదైన నేపథ్యంలో మొక్కల పెంపకంతో పాటు భూగర్భ జలాల పెంపుపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి తెలిపారు. నీటి సంరక్షణకు అనువైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ నీటి నిల్వ మరియు భూగర్భ జలాల పెంపునకు అవసరమైన గుంతలు, ఇతర చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ నెల 25న నిర్వహించనున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, మొక్కల సేకరణ, రవాణా, గుంతల ఏర్పాటు, మొక్కలు నాటడం, నీటి సదుపాయం తదితర ఏర్పాట్లను పూర్తిచేసి కార్యక్రమాన్ని పెద్దఎత్తున విజయవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కే. కిరణ్మయి, జిల్లా అటవీ అధికారి (డి ఎఫ్ ఓ ) శివ ఆశిష్ సింగ్, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, పరిశ్రమల శాఖ అధికారి శ్రీలక్ష్మి, డి. ఈ.ఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారి సుజాత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: ఊలకమ్మ రంరెడ్డి



## ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి: అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



భూపాలపల్లి: (లోకల్ గైడ్ ప్రతినిధి)ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు ప్రాధాన్యత క్రమంలో తీసుకుని వేగంగా పరిష్కరించాలని భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) భవనంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి ఆయన అధికారులతో కలిసి మొత్తం 27 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల సమస్యల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా స్పందించాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యానికి తావులేకుండా ఎప్పటికప్పుడు చర్యలు పూర్తి చేసి, ఆ వివరాలను పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డిలతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ పాల్వంచ విద్యార్థులకు 730 ఉచిత నోటు పుస్తకాల పంపిణీ

**విద్యతోనే శాస్త్రీయ దృక్పథం.. ప్రతి విద్యార్థి ఐన్‌స్టీన్‌లా ఆలోచించాలి: అరుణ్ అన్న**



హైదరాబాద్ ఆగస్టు 24 ( లోకల్ గైడ్ ప్రతినిధి)విద్యార్థులకు అండగా నిలుస్తూ, వారిలో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో అరుణ్ అన్న సేవా సమితి ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా పాల్వంచలోని పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్ఫూర్తిదాయక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు 730 ఉచిత నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. విద్యార్థులు చదువుతో పాటు సృజనాత్మకత, పరిశోధనా దృక్పథాన్ని అలవర్చుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. దేశంలో 'ఐన్‌స్టీనైజేషన్' తీసుకురావాలన్నదే అరుణ్ అన్న సేవా సమితి ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి భారతీయ విద్యార్థి గొప్ప శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్‌లా ఆలోచిస్తూ, ప్రశ్నిస్తూ, కొత్త విషయాలను అన్వేషిస్తూ ఎదగాలన్న ఆశయంతో ఈ కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి అరుణ్ అన్న మాట్లాడుతూ.. ప్రతి భారతీయ విద్యార్థి ఒక ఐన్‌స్టీన్ కావాలని ఆకాంక్షించారు. శాస్త్రవేత్తలను, ఆవిష్కర్తలను తయారు చేసే దేశమే భవిష్యత్తులో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. విద్యార్థుల కలలను సాకారం చేసుకునేందుకు అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందించడమే తమ సేవా సమితి లక్ష్యమని తెలిపారు. స్ఫూర్తిదాయక కార్యక్రమం: ప్రధానోపాధ్యాయులుపాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ రెడ్డి అరుణ్ అన్న సేవా సమితి చేపట్టిన కార్యక్రమాన్ని అభినందించారు. విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను అందించడం ఎంతో ఉపయోగకరమైన సేవ అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఐన్‌స్టీన్‌లా ఆలోచించి ఉన్నత స్థాయికి ఎదగాలన్న సమితి ఆశయం స్ఫూర్తిదాయకమన్నారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడంతో పాటు వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్ అన్న సేవా సమితి సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉచిత నోటు పుస్తకాలు అందుకోవడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఇటువంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించాలని పలువురు ఆకాంక్షించారు.

## ప్రజావాణిలో 9 దరఖాస్తులు.. స్వీకరణ

## ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరిస్తాం:ఎంపిడిఓ రవీంద్రనాథ్




భూపాలపల్లి: (లోకల్ గైడ్ ప్రతినిధి)స్థానిక మహాదేవపూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి 9 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ రవీంద్రనాథ్ తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ ప్రజావాణిలో పంచాయతీరాజ్, రెవెన్యూ, సెర్ప్, గ్రంథాలయ శాఖలకు సంబంధించి మొత్తం 09 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, వేగవంతమైన పరిష్కారం నిమిత్తం ఆయా శాఖల అధికారులకు పంపించనున్నట్లు ఎంపీడీఓ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీంద్రనాథ్, తహసీల్దార్ సత్యనారాయణతో పాటు వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నేడు నిజామాబాద్ లో గవర్నర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, సీ.పీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగస్టు 24 : రాష్ట్ర గవర్నర్ సి.శివ్ ప్రతాప్ శుక్లా మంగళవారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. హైదరాబాద్ నుంచి బయలుదేరి ఉదయం 10.20 గంటల సమయంలో నిజామాబాద్ కు చేరుకోనున్నారు. రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహం వద్ద జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు గవర్నర్ కు స్వాగతం పలుకుతారు. అక్కడి నుండి కట్టుదిట్టమైన బందోబస్తు మధ్యన కాన్వాయ్ ద్వారా ఉదయం 11.00 గంటలకు భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ కు చేరుకుని, నషా ముక్త్ భారత్ అభియాన్ (యాంటీ డ్రగ్స్ అవగాహన) కార్యక్రమంలో గవర్నర్ పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 12.15 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలో సునహరీ మిట్టీ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని పసుపు రైతులతో భేటీ అవుతారు. కార్యక్రమం ముగిసిన అనంతరం డిచ్‌పల్లి మండలం బర్దిపూర్-ధర్మారం శివారులోని పీహెచ్ఆర్ కన్వెన్షన్ లో అరవింద్ ధర్మపురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో గవర్నర్ పాల్గోనున్నారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో కలెక్టర్ భవేష్ మిశ్రా, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సోమవారం క్షేత్రస్థాయిలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. గవర్నర్ పర్యటించనున్న ప్రతీ చోట పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్, సీ.పీలు సమావేశమై గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ప్రొటోకాల్ ను పాటిస్తూ గవర్నర్ పర్యటనకు ఎక్కడ కూడా ఏ దశలోనూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, మెడికల్ టీం, 108, 104, ప్రత్యేక డాక్టర్ల బృందంను అందుబాటులో ఉంచాలని, వేదిక, సీటింగ్ ను సరి చూసుకోవాలని, తాగునీరు, శానిటేషన్ పక్కాగా ఉండాలని సంబంధిత అధికారులకు బాధ్యతలు పురమాయించారు. జిల్లా పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మాట్లాడుతూ, గవర్నర్ పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత ఉంటుందని, ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. అనుమతి ఉన్న వారిని మాత్రమే గవర్నర్ కార్యక్రమాలకు హాజరయ్యేందుకు అనుమతిస్తామని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ట్రైనీ ఆర్డీఓ సందీప్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం రిసైక్లింగ్... మిలర్లకు వరం...

నిజామాబాదు జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగష్టు 24: నిజామాబాదు జిల్లాలో అక్రమ రవాణా మిల్లర్లకు వరంగా మారింది. జిల్లాలో రేషన్? బియ్యం రిసైక్లింగ్ దందా జోరుగా సాగుతోంది. కొందరు మిల్లర్లు దళారుల ద్వారా బియ్యం సేకరించి రీసైక్లింగ్? చేస్తున్నారు. పేద ప్రజలకు అందిస్తున్న రేషన్ బియ్యం దళారుల ద్వారా రైస్ మిల్లులకు చేరుతోంది. మూడు నెలల ఉచిత రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేయడం దళారులకు వరమైంది. బియ్యం తీసుకోని లబ్దిదారులకు కిలోకు 15 రూ : డీలర్లు చెల్లిస్తున్నారు. డీలర్ల నుండి గుట్టు చప్పుడు కాకుండా దళారులు కిలోకు రూ.18కే కొనుగోలు చేస్తూ మిల్లులకు రహస్యంగా తరలిస్తున్నారు. అదే బియ్యాన్ని రీ-సైక్లింగ్ ద్వారా ప్రభుత్వానికే సీఎంఆర్ కింద అప్పగించేందుకు మిల్లర్లు యత్నిస్తున్నారు. నిఘా వర్గాలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల కళ్లు గప్పి కోట్ల రూపాయల అక్రమ దందా కొనసాగడం గమనార్హం. ప్రస్తుతం రేషన్ షాపుల ద్వారా మూడు నెలల సన్నబియ్యం ఒకేసారి పంపిణీ చేస్తున్నారు. దీంతో దళారులు రేషన్? బియ్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించే ప్రక్రియను జోరుగా సాగిస్తునారు. బైక్?లు, ఆటోలతో పల్లెల్లోకి వెళ్లి లబ్ధిదారుల నుంచి తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేస్తున్నారు. ఇలా గ్రామాల్లో సేకరించిన బియ్యం మళ్లీ వ్యాపారుల చేతులు మారి రైస్‌మిల్లర్లకు చేరుతున్నట్లు తెలుస్తోంది. అక్కడి నుంచి అధిక ధరలకు విక్రయించడం, సీఎంఆర్?గా చూపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పౌరసరఫరాల అధికారులు ఇటీవల మిల్లుల్లో తనిఖీలు చేస్తున్నారు. ప్రభుత్వం సరఫరా చేసిన ధాన్యం పక్కదారి పట్టించిన మిల్లులపై చర్యలకు సిద్ధం అవుతున్నారు. సకాలంలో సీఎంఆర్? బియ్యం అందించాలని ఆదేశిస్తున్నారు. దీంతో రైస్? మిల్లర్లు రేషన్? బియ్యం కొనుగోలు చేసి రీ సైక్లింగ్ ?చేస్తున్నారు. తనిఖీలకు వచ్చే సమాచారాన్ని ముందుగానే తెలుసుకుంటున్న సిండికేట్ మిల్లుల్లోని నిల్వలను రాత్రికి రాత్రే సర్దుబాటు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పీడీఎస్ బియ్యాన్ని పాలిషింగ్ చేసి, సాధారణ నోటిఫైడ్ బియ్యంతో కలిపి ప్యాక్ చేయడంతో అధికారులు సైతం ఇది పీడీఎస్ బియ్యమా లేక సీఎంఆర్ బియ్యమా అనేది గుర్తించలేకపోతున్నారు.

### మచ్చుకు కొన్ని ఉదంతాలు.....



ఏప్రిల్ నెలలో డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి)లోని గణేష్ రైస్ మిల్లులో అధికారులు 304 క్వింటాళ్ల రేషన్ సన్నబియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రైస్‌మిల్లు కాంట్రాక్టర్లు, వాహన డ్రైవర్ల పై కేసులు నమోదు చేసిన సందర్భాలు ఉన్నాయి . సిరికొండ మండలం కొండాపూర్ శ్రీ బాలాజీ రైస్ మిల్ యజమాని బెజగం భాస్కర్ ప్రజా పంపిణీ బియ్యాన్ని అక్రమంగా రీసైక్లింగ్ చేసి 284 క్వింటాళ్ల బియ్యాన్ని లారీలో లోడ్ చేస్తున్న సమయంలో పోలీసులకు పట్టుబడ్డారు . భాస్కర్ పై కేసు నమోదు చేసి బియ్యంతో పాటు లారీని సీజ్ చేశారు. ఇలా రైస్ మిల్లుల్లో రిసైక్లింగ్ చేసిన బియ్యాన్ని అధిక ధరలకు విక్రహించుటకై రహస్యంగా జిల్లా సరిహద్దులు దాటిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నిజామాబాద్ జిల్లాలో 205 రా రైస్, 59 బాయిల్డ్ మిల్లులు ఉన్నాయి. జిల్లాకు సరిహద్దుగా మహారాష్ట్ర పక్కన ఉండడంతో అక్రమంగా సేకరించిన బియ్యం సరిహద్దులు దాటి తరలిస్తున్నట్లు సమాచారం. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకోవాలంటే అడపాదడపా దాడులు చేసి కేసులు నమోదు చేయడం సరిపోదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. గ్రామస్థాయిలో బియ్యం కొనుగోలు చేస్తున్న దళారుల నుంచి రైస్‌మిల్లుల వరకు మొత్తం గొలుసు కట్టు వ్యవహారం గుర్తించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. పౌరసరఫరాలు, రెవెన్యూ, పోలీసు, టాస్క్‌ఫోర్స్ విభాగాలు సమన్వయంతో పని చేస్తే ఈ దందాను కొంత వరకైనా అరికట్టవచ్చనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా రైతుల నుండి ప్రతియేటా ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న వడ్లు రైస్ మిల్లులకు తరలిస్తుంటారు. మిల్లర్ల నుండి ప్రభుత్వానికి రావాల్సిన బియ్యం వెనువెంట సేకరించాల్సి ఉంది. కానీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకొని మిల్లర్లు బియ్యం నిలువలను అధిక ధరలకు దొడ్డిదారిన విక్రహించుకొని అధిక లాభాలు గాడిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఏదో మొక్కుబడిగా రైస్ మిల్లుల పై అడపాదడపా సివిల్ సప్లై విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు చేస్తూ కేసులు నమోదు చేసి చేతులు దులుపుకొంటున్నారనే విమర్శలు ఉన్నాయి.

# ఆగస్టు 27న "ఖేలో ఇండియా సంవాద్ -- ఖేల్ కి బాత్ పీ ఎం కే సాథ్"

**వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ క్విజ్ కార్యక్రమం.**




హైదరాబాద్, 24 ఆగస్టు ( లోకల్ గైడ్ ): యువజన వ్యవహారాల శాఖ, యువజన వ్యవహారాలు, క్రీడాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మేరా యువ భారత్, నేషనల్ సర్వీస్ స్కీమ్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 27న "ఖేలో ఇండియా సంవాద్ -- ఖేల్ కి బాత్ పీ ఎం కే సాథ్" కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ఆగస్టు 29న నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించబడుతోంది. దేశాన్ని ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణ కలిగిన, క్రీడా స్ఫూర్తితో కూడిన దేశంగా తీర్చిదిద్దాలన్నదే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యమన్నారు. దార్శనికతకు అనుగుణంగా, యువత ఆకాంక్షలు వారి భాగస్వామ్యాన్ని దేశ అభివృద్ధి కార్యాచరణలో కేంద్రంగా ఉంచుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన విద్యాసంస్థల్లో ఈ కార్యక్రమాన్ని ఏకకాలంలో నిర్వహించనున్నారు. తెలంగాణలో మొత్తం 46 ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఇందులో హైదరాబాద్‌లోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ కూడా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి యువతను ఉద్దేశించి వర్చువల్ ప్రసంగం నిర్వహించనున్నారు. అనంతరం ప్రముఖ క్రీడాకారుడితో మోడరేటెడ్ ఇంటరాక్షన్, స్థానిక ప్రజాప్రతినిధి ప్రసంగం మరియు "యువ సంవాద్" నిర్వహించబడుతుంది. యువ సంవాద్ ద్వారా క్రీడా రంగానికి సంబంధించిన అంశాలతో పాటు గుర్తించిన మరో నాలుగు అంశాలపై యువత తమ ఆలోచనలు, అభిప్రాయాలు, ఆకాంక్షలను పంచుకునే అవకాశం కల్పించబడుతుంది. విద్యార్థులతో ప్రముఖ క్రీడాకారుల ముఖాముఖి; యువ సంవాద్ ద్వారా యువత ఆలోచనలు, ఆకాంక్షలకు వేదికగా నిలుస్తుంది. తెలంగాణలో నిర్వహించే కార్యక్రమంలో ప్రముఖ క్రీడాకారులు విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించనున్నారు. నందిని అగసర (అథ్లెటిక్స్), ధనుష్ శ్రీకాంత్ మరియు ఈషా సింగ్ (షూటింగ్), శ్రీజా ఆకుల (టేబుల్ టెన్నిస్) తమ పాల్గొనడాన్ని ధృవీకరించారు. వీరు విద్యార్థులతో సంభాషించి, క్రీడా రంగంలో తమ అనుభవాలు మరియు ప్రేరణాత్మక విషయాలను పంచుకోనున్నారు. అదేవిధంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి హైదరాబాద్‌లోని ఎంపిక చేసిన కార్యక్రమ వేదికల్లో ఒకదానిలో పాల్గొనేందుకు తన సమ్మతిని తెలియజేశారు. యువ సంవాద్ ద్వారా విద్యార్థులు మరియు యువత తమ ఆలోచనలు, అభిప్రాయాలు మరియు ఆకాంక్షలను పంచుకునే అవకాశం పొందుతారు. ఇందుకోసం అన్ని కార్యక్రమ వేదికల్లో క్యూ ఆర్ కోడ్‌లు అందుబాటులో ఉంచబడతాయి. వీటి ద్వారా యువత తమ ఆలోచనలు మరియు సూచనలను నేరుగా మై భారత్ పోర్టల్ ద్వారా సమర్పించవచ్చు. తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ శ్రీ అన్వేష్ చింతల విద్యార్థులు, యువత యువ సంవాద్‌లో చురుకుగా పాల్గొని క్యూ ఆర్ కోడ్ ద్వారా తమ ఆలోచనలు సూచనలను సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విధంగా అందే యువత అభిప్రాయాలు భవిష్యత్ విధానాలు మరియు కార్యక్రమాల రూపకల్పనలో ఉపయోగపడే విలువైన సమాచార వనరుగా నిలుస్తాయని ఆయన తెలిపారు. వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ క్విజ్‌లో యువత పాల్గొనాలని పిలుపుప్రస్తుతం కొనసాగుతున్న వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ క్విజ్లో విద్యార్థులు, యువత చురుకుగా పాల్గొనాలని అన్వేష్ చింతల పిలుపునిచ్చారు. అలాగే 46 కార్యక్రమ వేదికల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాలను యువత సద్వినియోగం చేసుకుని క్విజ్‌తో పాటు నిర్వహిస్తున్న ఇతర కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ దేశ యువత తమ ఆలోచనలను నేరుగా గౌరవనీయ ప్రధానమంత్రి ఎదుట ప్రదర్శించేందుకు, అలాగే వికసిత్ భారత్‌ఏ2047 లక్ష్య సాధనలో విధాన రూపకల్పన ప్రక్రియలో భాగస్వాములు కావడానికి ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. మై భారత్ రంగారెడ్డి డిప్యూటీ డైరెక్టర్ స్నేహల్ జ్ఞానేశ్వర్ బసుట్కర్ విద్యార్థులు, యువత మై భారత్ పోర్టల్ లో నమోదు చేసుకుని, మై భారత్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు. యువత నమోదు ద్వారా యువజన ఆధ్వర్యంలోని జాతీయ అభివృద్ధి ఉద్యమంతో నిరంతరం అనుసంధానమై, చురుకైన భాగస్వాములుగా కొనసాగవచ్చని ఆమె తెలిపారు .

# ఖమ్మం వైద్యరంగంలో నవశకం... 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ ప్రారంభానికి సిద్ధం..

- మంత్రి తుమ్మల చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- రూ.23.75 కోట్లతో అత్యాధునిక భవనాలు మరియు సదుపాయాల కల్పన
- కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ వైద్యం
- తీవ్ర అనారోగ్యంతో బాధపడే వారికి అత్యాధునిక క్రిటికల్ కేర్ సేవలు
- హైదరాబాద్‌కు తరలింపు అవసరం తగ్గే అవకాశం
- మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో సాకారమైన కీలక ప్రాజెక్టు



ఖమ్మం:ఆగస్టు,24, లోకల్ గైడ్:ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజారోగ్య చరిత్రలో మరో కీలక అధ్యాయానికి నాంది పలికేందుకు ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సిద్ధమైంది. ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రి గడప తొక్కే రోగులకు కార్పొరేట్ స్థాయి వైద్యం ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందుబాటులోకి వచ్చింది. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మించిన అత్యాధునిక 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్‌ను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అంగరంగ వైభవంగా ప్రారంభించనున్నారు. తీవ్రమైన అనారోగ్యంతో, ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి చేరుకునే రోగులకు సత్వరమే అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు ఈ సదుపాయం ఎంతో దోహదపడనుంది. ఇది కేవలం ఒక భవన ప్రారంభోత్సవం కాదు... ఖమ్మం జిల్లా ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం వేసిన మరో దృఢమైన అడుగుగా వైద్య వర్గాలు అభివర్ణిస్తున్నాయి. సామాన్యులకు సైతం కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా మంత్రి తుమ్మల వేసిన అడుగులు కృషి నేడు ఫలించింది.



### రూ.23.75 కోట్లతో రూపుదిద్దుకున్న అధునాతన నిర్మాణం...

ఈ క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటుకు ప్రభుత్వం రూ.23.75 కోట్ల భారీ పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. 2023 జూన్ 7న జారీ అయిన జీవో ఆర్‌టీ నంబర్ 311 ద్వారా ఈ అనుమతులు లభించడంతో నిర్మాణ పనులకు వేగం పెరిగింది. రూ.12.66 కోట్ల అంచనా వ్యయంతో టెండర్ ప్రక్రియ చేపట్టగా, 2.79 శాతం తక్కువ ధరకే కాంట్రాక్టు ఖరారు కావడం విశేషం. ఇప్పటివరకు నిర్మాణానికి సుమారు రూ.15.27 కోట్లు వెచ్చించినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.

### వైద్య పరికరాలకు రూ.8.48 కోట్లు కేటాయింపు..

మంజూరైన మొత్తం నిధుల్లో నిర్మాణ వ్యయం పోను మిగిలిన రూ.8.48 కోట్లను అత్యాధునిక వైద్య పరికరాల సమకూర్పుకు వినియోగించనున్నారు. దీనితో కేవలం భవనం మాత్రమే కాకుండా, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సాంకేతిక సదుపాయాలు కూడా అందుబాటులోకి రానున్నాయి. ఫలితంగా క్రిటికల్ కేర్ చికిత్సలో నాణ్యత మరింత మెరుగుపడనుంది.

### నాలుగంతస్తుల్లో సమగ్ర వైద్య సదుపాయాలు..

నాలుగు అంతస్తుల్లో విశాలంగా నిర్మించిన ఈ క్రిటికల్ కేర్ బ్లాక్‌లో రోగుల అవసరాలకు అనుగుణంగా వివిధ విభాగాలను ఏర్పాటు చేశారు.- రెండు ఐసీయూ విభాగాల్లో 20 పడకల చొప్పున 40 పడకలు- 20 పడకల జనరల్ వార్డు- 5 పడకల డయాలసిస్ వార్డుగుండెపోటు, రోడ్డు ప్రమాదాలు, తీవ్ర శ్వాసకోశ సమస్యలు, మూత్రపిండాల వైఫల్యం తదితర అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు అవసరమైన క్రిటికల్ కేర్ సేవలను ఒకే చోట అందించే అవకాశం ఏర్పడనుంది.

### హైదరాబాద్‌కు తరలింపు అవసరం తగ్గే అవకాశం..

ఇప్పటివరకు తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న రోగులను మెరుగైన క్రిటికల్ కేర్ కోసం హైదరాబాద్ వంటి నగరాలకు తరలించాల్సిన పరిస్థితి ఉండేది. ఈ క్రమంలో ప్రయాణ సమయం కీలకంగా మారేది. తాజాగా ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోనే అత్యాధునిక క్రిటికల్ కేర్ సేవలు అందుబాటులోకి రానుండటంతో అత్యవసర సమయంలో విలువైన సమయం ఆదా కావడంతో పాటు రోగుల ప్రాణాలను కాపాడే అవకాశాలు మెరుగుపడనున్నాయి.

### నేడు మంత్రి తుమ్మల చేతుల మీదుగా ప్రారంభం..

సుదీర్ఘ నిర్మాణ ప్రక్రియను పూర్తి చేసుకున్న 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా నేడు లాంఛనంగా ప్రారంభం కానున్న ఈ అత్యాధునిక వైద్య సదుపాయం ఖమ్మం ప్రభుత్వ వైద్య సేవల చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలకనుంది. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందించనుంది.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## మిలాద్ ఉన్ నబీ పండుగను శాంతియు తంగా నిర్వహించుకోవాలి లి రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి



నారాయణపేట ఆగస్టు 24: మిలాద్ అన్ నబీ పండుగ ను భక్తి శ్రద్ధ లతో జరుపు కోవాలని నారాయణపేట రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి సూచిం చారు. మండలం లోని కొల్లంపల్లి గ్రామంలో ముస్లిం మత పెద్దలతో ఎస్సై సతీష్ రెడ్డి శాంతి సమావేశం నిర్వహించారు. రానున్న మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా నిర్వహించే ర్యాలీని ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. పండుగ ర్యాలీ సందర్భం గా పోలీస్ శాఖ ఆధ్వర్యం లో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజల భద్రతకు అవసరమై న అన్ని చర్యలు చేపడుతు న్నట్లు తెలిపారు. ర్యాలీలో పాల్గొనే మత పెద్దలు, నిర్వాహకులు పోలీసులకు పూర్తిగా సహకరించాలని కోరారు.ర్యాలీ సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పోలీసుల సూచనలు పాటించాలని తెలిపారు. ర్యాలీలో పాల్గొనే ప్రతి ఒక్కరూ శాంతియుతంగా వ్యవహరిస్తూ, ఎలాంటి వివాదాలకు అవకాశం లేకుండా పండుగను సోదర భావంతో నిర్వహించు కోవాలని సూచించారు.అలాగే సామాజిక మాధ్య మాల్లో మత విద్వేషాలను రెచ్చగొట్టేలా, ఇతరుల మనోభావాలను దెబ్బతీ సేలా లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎలాంటి అనుచిత పోస్టు లు, వీడియోలు, వ్యాఖ్యలు చేయరాదని హెచ్చరించా రు. ఇతరులు చేసిన అభ్యంతరకరమైన పోస్టుల ను షేర్ చేయడం, ఫార్వర్డ్ చేయడం కూడా చేయరాద ని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పు డు సమాచారాన్ని నమ్మ కుండా, అధికారిక సమాచా రాన్ని మాత్రమే విశ్వసించా లని కోరారు.పండుగ సందర్భంగా గ్రామంలో మత సామరస్యం, సోద రభావం, శాంతి భద్రతలు కొనసాగేందుకు మత పెద్దలు, యువత గ్రామ ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్సై కోరారు.

## బాధితుల సమస్యలపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి సత్వర చర్యలు తీసుకోవాలి .

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లాలో వివిద పోలీస్ స్టేషన్ పరిదిలో నుంచి వచ్చిన దాదాపు 32 మంది బాధితులసమస్యలను, ఫిర్యాదులను సవివరంగా విని సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బాధితులు భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక లావాదేవీలు, మోసాలు, ఆస్తి సంబంధిత వివాదాలు తదితర అంశాలపై తమ ఫిర్యాదులను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి ఫిర్యాదును పరిశీలించిన ఎస్పీ , సంబంధిత పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు.బాధితుల ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారణ చేపట్టి, వాస్తవాలను నిర్ధారించిన అనంతరం చట్టపరమైన నిబంధనల ప్రకారం సత్వర చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకుండా, ప్రతి కేసు పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖపై నమ్మకంతో వస్తున్నందున, వారి ఫిర్యాదులను గౌరవంగా స్వీకరించి, నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ గారు అధికారులకు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా జిల్లా ఎస్పీని కలిసి తమ సమస్యలను వివరించే అవకాశం కల్పిస్తున్నామని, ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిశీలించి చట్ట పరిధిలో సత్వర పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.

## ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన హామీలను నెరవేర్చల బుద్ధి ప్రసాదించాలి.

టి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.టిఎంఆర్పిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్య క్షుడు ఇటిక రాజు మాదిగ పిలుపుమేరకు వుమ్మడి నల్గొండ జిల్లా కేంద్రంలో గల డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి మాదిగలకు ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చేలా బుద్ధి ప్రసాదించమని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.మాదిగలకు యెన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు 1) చెప్పు, డప్పుకు ప్రతి నేల 5000/- పెన్షన్ ఇవ్వాలి. 2) దళితబంధు స్థానంలో అంబేద్కర్ అభయ హస్తం కింద 12 లక్షల రూపాయలు వెంటనే అమలు చేయాలి. 3) ఒఎ లకు 15% నుండి 20% రిజర్వేషన్ పెంచాలి. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అద్యక్షులు యెడవల్లి మదుబాబు, నల్గొండ జిల్లా అద్యక్షులు ఉటుకూరి కృష్ణ, ప్రదాన కార్యదర్శి చిందాల సంపత్, సూర్యాపేట జిల్లా అద్యక్షుడు కత్తి ఉపేందర్, నల్లగొండ నియోజకవర్గ ఇంఛార్జి, కళ్లేపురం అశోక్ నల్లగొండ మండల అధ్యక్షులు తొంట రాములు, తిప్పర్తి మండల అద్యక్షుడు పల్లె నాగయ్య, బండారి ప్రసాద్, మేడి శ్రీను, బీమనబోయన సైదులు పాల్గొన్నారు.బి.ఆర్.అంబేద్కర్

## సర్పంచ్ పూసం ఎల్లయ్య ఆధ్వర్యంలో గేట్ కారేపల్లిలో ఫాగ్గింగ్

సీజనల్ వ్యాధుల నివారణకు పంచాయతీ ప్రత్యేక చర్యలు.. దోమల బెడద అరికట్టేందుకు ఫాగ్గింగ్



ఖమ్మం జిల్లా, కారేపల్లి, ఆగష్టు 24 (లోకల్ గైడ్): కారేపల్లి మండలం గేట్ కారేపల్లి గ్రామపంచాయతీలో సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు పంచాయతీ ఆధ్వర్యంలో ఫాగ్గింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ పూసం ఎల్లయ్య, ఉప సర్పంచ్ కందుల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కె. అనూష ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన వీధులు, నివాస ప్రాంతాల్లో ఫాగ్గింగ్ చేపట్టారు. వర్షాకాలంలో దోమల వృద్ధి అధికమై డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా ఫాగ్గింగ్ నిర్వహించినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా దోమల నివారణకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ అధికారులు సూచించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిరంతరం చర్యలు కొనసాగిస్తామని సర్పంచ్ పూసం ఎల్లయ్య తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం... పేదల సొంతింటి కల సాకారం...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33వ డివిజన్‌లో నూతనంగా నిర్మించిన 4ఇందిరమ్మ ఇళ్లను మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె లబ్ధిదారుల కుటుంబాలతో ఆప్యాయంగా మాట్లాడి,నూతన గృహాలను పరిశీలించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.పేద,మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ముందుకు సాగుతోంది అని పేర్కొన్నారు.కొత్త ఇంటి తలుపులు తెరుచుకున్న వేళ లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసిందని,తమ ఇంటి నిర్మాణం పూర్తయి,సొంత గృహంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా లబ్ధిదారులందరు ఆమెను శాలువాలతో ఘనంగా సన్మానించి,తమ ఆనందాన్ని పంచుకున్నారు.అనంతరం లబ్ధిదారులందరు తమకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య,కార్పొరేటర్లు ఎంబడి కుమారస్వామి,తాళ్ల సంపత్ రెడ్డి,ఖలీద్,టీపీసీసీ సభ్యులు,నస్పూర్ పట్టణ ఇన్చార్జి నూకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ఖమ్మం, ఆగస్టు-24: లోకల్ గైడ్:వైభవోపేతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.కలెక్టరేట్‌లో గణేష్ ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపై పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గణేష్ ఉత్సవాలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు అందిస్తున్న సహకారం అభినందనీయమని, గణేష్ ఉత్సవాల నిర్వహణకు అవసరమైన అనుమతులు నిబంధనల మేరకు అందిస్తామని తెలిపారు.ప్రతి గణేష్ మండపానికి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, మండపాలు ఏర్పాటు చేసే సమయంలో ప్రజలు, వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని, పూర్తి రోడ్డు ఆక్రమించేలా మండపాలు ఏర్పాటు చేయరాదని సూచించారు.వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ షాక్ ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్‌కు అవకాశం లేకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేయరాదని అన్నారు. అనవసరంగా భారీ సౌండ్ బాక్సులు ఏర్పాటు చేయకుండా నిబంధనలు పాటించాలని సూచించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు.ప్రస్తుతం నీటి లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో గణేష్ నిమజ్జనానికి అవసరమైన నీటి సరఫరాపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అన్నారు. నీటిని ఎక్కడి నుంచి తీసుకురావాలి, ఎలా నిల్వ చేయాలి అనే అంశాలపై ముందుగానే చర్యలు ప్రారంభించాలని, నీటి నిల్వ సాధ్యం కాని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.నిమజ్జనం పాయింట్ల వద్ద అవసరమైన బ్యారికేడ్లు, క్రేన్లు, త్రాగునీరు, లైటింగ్ తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎక్కడా మద్యం విక్రయాలు జరగకుండా మద్యనిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు.ప్రతి నిమజ్జన పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 108 వాహనం, పాము కాటు మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద మూడు షిఫ్ట్‌ల్లో పారిశుధ్య సిబ్బందిని నియమించి నిరంతరం పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు.నిమజ్జన పాయింట్ల వద్ద క్రేన్లకు అదనపు డ్రైవర్లు, క్రేన్ మరమ్మతులు చేసే మెకానిక్‌లను అందుబాటులో ఉంచాలని అన్నారు. నిమజ్జనం రోజున ఉదయం 6 గంటలకే క్రేన్లు సిద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. విగ్రహాల తరలింపుకు అడ్డుగా వచ్చే చెట్టు కొమ్మలను ముందుగానే తొలగించాలని అన్నారు.నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేరకు గజ ఈతగాళ్లను షిఫ్టుల వారీగా నియమించాలని, స్విమ్మర్లతో ముందుగానే చర్చించి వారికి విధుల షిఫ్ట్ వివరాలను తెలియజేయాలని అన్నారు. ప్రతి వినాయక మండపం వద్ద పోలీస్, ఫైర్, విద్యుత్, వైద్య తదితర అత్యవసర సేవల సంప్రదింపు వివరాలతో కూడిన చిన్న పోస్టర్ ఏర్పాటు చేయాలని సూచించారు.గణేష్ విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాప్‌ను ముందుగానే సిద్ధం చేయాలని, నిమజ్జన రూట్లలో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపును ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సూచించారు.నిమజ్జన పాయింట్లకు అప్రోచ్ రోడ్లు సక్రమంగా ఉండేలా చూడాలని, ప్రతి వినాయక మండపాన్ని రిజిస్టర్ చేసి, అక్కడ చేపడుతున్న ఏర్పాట్ల వివరాలను ముందుగానే సేకరించాలని అన్నారు. విగ్రహాల తరలింపుకు అడ్డుగా ఉన్న ఇంటర్నెట్, టీవీ కేబుళ్లను సరిచేయాలని సూచించారు.ప్రతి గణేష్ మండపానికి ప్రభుత్వం నిబంధనల మేరకు విద్యుత్ కనెక్షన్ అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. లైన్‌మ్యాన్ ద్వారా విద్యుత్ కనెక్షన్ అందించేలా చూడాలని, ప్రజలు స్వయంగా విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకుని ప్రమాదాలకు గురికావద్దని కలెక్టర్ కోరారు.పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ అన్ని శాఖలు, ఉత్సవ కమిటీలు సమన్వయంతో పనిచేసి గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరిగేలా శాంతి కమిటీ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. నిమజ్జనం రోజున శోభాయాత్ర, చివరి పూజ కార్యక్రమాలను ఉత్సవ కమిటీ సభ్యులు ప్రణాళిక చేసుకోవాలని కోరారు. విగ్రహాల తరలింపునకు అవసరమైన వాహనాలను ముందుగానే బుక్ చేసుకోవాలని, రూట్ మ్యాప్‌ను ముందుగానే ఖరారు చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్, ఉత్సవ కమిటీలు, పోలీస్ అధికారులు సమన్వయంతో నిమజ్జన రూట్ మ్యాప్‌ను ఖరారు చేయాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద తగినంత త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, అవసరమైన డ్రైవర్లు, మెకానిక్‌లను అందుబాటులో ఉంచాలని సూచించారు. నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు పోలీస్ శాఖ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ సెప్టెంబర్ 15లోగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తామని తెలిపారు. నిమజ్జన రూట్లలో స్ట్రీట్ లైటింగ్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ప్రతి సంవత్సరం అధికారులు అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. ఈసారి కూడా అధికారులు, పోలీస్, మున్సిపల్, విద్యుత్, ఫైర్, వైద్య శాఖలు సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు.ప్రస్తుతం మున్నేరు నదిలో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున వినాయక విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన నీటిని ముందుగానే అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిమజ్జన పాయింట్ల వద్ద కనీసం 7 ప్లాట్ ఫాం లు, 7 క్రేన్లు ఏర్పాటు చేయాలని కోరారు.సెప్టెంబర్ 14న వినాయక చవితి, సెప్టెంబర్ 23న నిమజ్జనం నిర్వహించనున్న నేపథ్యంలో ప్రతి గణేష్ మండపానికి అవసరమైన అనుమతులు త్వరగా మంజూరు చేయాలని, ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని ప్రతి మండపానికి అందేలా చూడాలని కోరారు. నిమజ్జనం రోజున నిర్వహించే శోభాయాత్ర రూట్‌లో రోడ్డు మరమ్మతులు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, విగ్రహాల తరలింపులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.గణేష్ మండపాల వద్ద అక్రమ విద్యుత్ కనెక్షన్లు లేకుండా, రోడ్లను పూర్తిగా ఆక్రమించకుండా ఉత్సవాలు నిర్వహించేలా కమిటీ సభ్యులు సహకరిస్తారని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు, నిమజ్జనం జరిగేలా పోలీస్, జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.అనంతరం గణేష్ మండపం నిర్వాహకులకు సూచనలు తెలుపుతూ ముద్రించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్, సిపి ఆవిష్కరించారు.ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, విద్యుత్ ఎస్ఇ శ్రీనివాసా చారి, జిల్లా పంచాయతీ అధికారి వినోద్ కుమార్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. రామారావు, జిల్లా రవాణా అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఎక్సైజ్ అధికారి జానయ్య, జిల్లా అగ్నిమాపక అధికారి అజయ్ కుమార్, స్తంభాద్రి ఉత్సవ సమితి ప్రెసిడెంట్ వినోద్ లహోటి, వర్కింగ్ ప్రెసిడెంట్ జి. విద్యాసాగర్, జనరల్ సెక్రటరీ కె. జయపాల్ రెడ్డి, కన్వీనర్ కన్నం ప్రసన్న కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ అల్లిక అంజయ్య, ట్రెజరర్ ఎం. శ్రీహరి, సెక్రటరీ దోవలె సాయికిరణ్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పవర్ ఎగ్జిబిషన్--2026కు విశేష ప్రజాదరణ

మూడు రోజుల్లో 12 వేల మందికి పైగా సందర్శకులు.. విద్యార్థులు, యువత నుంచి భారీ స్పందన

శాశ్వత పవర్ ఎగ్జిబిషన్ కేంద్రం ఏర్పాటుకు పరిశీలన: సీఎండీ జితేష్ వి. పాటిల్



హైదరాబాద్ ఆగస్టు 24 (లోకల్ గైడ్ ప్రతినిధి)హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా వేదికగా టీజీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో ఆగస్టు 22 నుంచి 24 వరకు నిర్వహించిన పవర్ ఎగ్జిబిషన్--2026కు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ ప్రదర్శనకు 12 వేల మందికి పైగా



సందర్శకులు హాజరై విజయవంతం చేశారు. విద్యార్థులు, యువత, విద్యుత్ వినియోగదారులు, సాంకేతిక నిపుణులు, వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు, కుటుంబాలతో వచ్చిన సందర్శకులు పెద్ద సంఖ్యలో ప్రదర్శనను సందర్శించారు.

### టీఎస్ ఈఆర్ సి ఛైర్మన్, సభ్యుల సందర్శన

ఎగ్జిబిషన్ చివరి రోజు తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీఎస్ ఈ ఆర్సి) ఛైర్మన్ డా. జస్టిస్ దేవరాజు నాగార్జున, సభ్యులు రఘు కంచర్ల (టెక్నికల్), చెరుకూరి శ్రీనివాసరావు (ఫైనాన్స్) ప్రదర్శనను సందర్శించారు. వివిధ స్టాళ్లను క్షుణ్ణంగా పరిశీలించి విద్యుత్ రంగ చరిత్ర, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, భద్రతా ప్రమాణాలకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు శ్రీ వి. శివాజీ, శ్రీ కృష్ణారెడ్డి, డాక్టర్ ఎన్. నరసింహులుతో పాటు మెట్రో, రంగారెడ్డి, మేడ్చల్ జోన్ల అధికారులు, సిబ్బంది వారికి స్వాగతం పలికారు.

### స్టాళ్లను పరిశీలించిన కల్వకుంట్ల కవిత

అదే రోజు కల్వకుంట్ల కవిత కూడా పవర్ ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. సుమారు 30 నిమిషాల పాటు ప్రతి స్టాల్‌ను పరిశీలిస్తూ విద్యుత్ రంగ చరిత్ర, ఆధునిక సాంకేతికతలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో మమేకమై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల్లో విద్యుత్ రంగంపై అవగాహన కల్పించే విధంగా ప్రదర్శనను రూపొందించినందుకు తెలంగాణ ప్రభుత్వం, టీజీఎస్పీడీసీఎల్యాజమాన్యాన్ని ఆమె అభినందించారు.

### 120 ఏళ్ల విద్యుత్ ప్రస్థానం ఆవిష్కరణ

పవర్ ఎగ్జిబిషన్‌లో తెలంగాణ విద్యుత్ రంగం 120 ఏళ్ల ప్రస్థానం, విద్యుత్ ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ వ్యవస్థల అభివృద్ధి, స్మార్ట్ గ్రిడ్‌లు, డిజిటల్ సేవలు, భద్రతా ప్రమాణాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, భవిష్యత్ విద్యుత్ అవసరాలకు అనుగుణంగా చేపడుతున్న చర్యలను ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో ప్రదర్శించారు.పాతకాలపు విద్యుత్ మీటర్ల నుంచి ఆధునిక స్మార్ట్ మీటర్ల వరకు వివిధ పరికరాలను ప్రదర్శనలో ఉంచడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాత విద్యుత్ మీటర్లను చూసిన పెద్దలు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. విద్యుత్ వ్యవస్థలో కాలానుగుణంగా చోటుచేసుకున్న సాంకేతిక మార్పులను ఆసక్తిగా తెలుసుకున్నారు.

### విద్యార్థులకు ప్రత్యక్ష సాంకేతిక అనుభవం

ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. విద్యుత్ రంగంలో వినియోగిస్తున్న అత్యాధునిక సాంకేతిక పరికరాలు, సబ్‌స్టేషన్లు, స్మార్ట్ వ్యవస్థలు, భద్రతా పరికరాలను ప్రత్యక్షంగా చూసి విద్యార్థులు ఆసక్తి వ్యక్తం చేశారు. పాఠ్యపుస్తకాల్లో చదివే అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా విద్యుత్ రంగంపై తమ అవగాహన మరింత పెరిగిందని పలువురు విద్యార్థులు తెలిపారు.వి ఎన్ ఆర్, వి జీ ఐ ఈ టి,సి ఎం ఆర్ , ఇంజినీరింగ్ కాలేజ్, బి బి ఆర్ ఐ టి, , విద్యాజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సి బి ఐ టి వాసవి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, మహావీర్ ఇంజినీరింగ్ కాలేజ్, మెథడిస్ట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, స్టాన్లీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజ్ తదితర విద్యాసంస్థల విద్యార్థులు ప్రదర్శనను సందర్శించారు. పాఠశాల విద్యార్థులు కూడా భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### లేజర్ షోకు విశేష ఆదరణ

ఎగ్జిబిషన్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన లేజర్ షోకు సందర్శకుల నుంచి విశేష స్పందన లభించింది. ప్రతి రోజు సాయంత్రం 7.30 గంటల నుంచి రాత్రి 9.30 గంటల వరకు నిర్వహించిన లేజర్ షోను చిన్నారులు, యువత, కుటుంబాలతో వచ్చిన సందర్శకులు ఆసక్తిగా వీక్షించారు.విద్యుత్ రంగ చరిత్ర, సాంకేతిక అభివృద్ధి, తెలంగాణ విద్యుత్ రంగ ప్రగతిని సృజనాత్మకంగా ప్రతిబింబించిన లేజర్ షో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ ప్రత్యేక కార్యక్రమాన్నిమరికొన్నిరోజులుకొనసాగించాలని పలువురు సందర్శకులు కోరారు.

### శాశ్వత ప్రదర్శన కేంద్రం దిశగా అడుగులు

పవర్ ఎగ్జిబిషన్‌కు లభించిన అపూర్వ స్పందన నేపథ్యంలో భవిష్యత్‌లో విద్యార్థులు, విద్యుత్ వినియోగదారులు, ప్రజల కోసం విద్యుత్ రంగ చరిత్ర, ఆధునిక సాంకేతికతలను ప్రతిబింబించే శాశ్వత ప్రదర్శన కేంద్రం ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ శ్రీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ తెలిపారు.ప్రజలు, విద్యార్థులు ఏడాది పొడవునా విద్యుత్ వ్యవస్థ, సాంకేతిక పరిణామాలు, భద్రతా ప్రమాణాల గురించి తెలుసుకునేలా ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.ప్రజల్లో విద్యుత్ భద్రత, విద్యుత్ వినియోగంపై అవగాహన పెంపొందించడం, విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం, తెలంగాణ విద్యుత్ రంగ ప్రగతిని ప్రజలకు చేరువ చేయడం లక్ష్యంగా నిర్వహించిన పవర్ ఎగ్జిబిషన్--2026 విజయవంతంగా ముగిసింది. మూడు రోజుల్లో 12 వేల మందికి పైగా సందర్శకులు హాజరు కావడం ఈ ప్రదర్శనకు లభించిన ఆదరణకు నిదర్శనంగా నిలిచింది.

## ప్రత్యేక సమగ్ర సవరణలో గ్రామవార్డు సభలు నిర్వహించాలి..

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 27న గ్రామ,వార్డు సభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు,జిల్లా ఎన్నికల అధికారులు,ఈ.ఆర్.ఓ లు,ఎ.ఈ.ఆర్.ఓ.లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గ్రామ,వార్డు సభల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతు ఎస్ఐఆర్ లో భాగంగా ఈనెల 27న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో గ్రామ,వార్డు సభలు నిర్వహించి ముసాయిదా ఓటర్ల జాబితా,ఎ.ఎస్.డి.(ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్)జాబితా బూత్ స్థాయి అధికారులు,సూపర్వైజర్ల సమక్షంలో చదివి వినిపించాలని తెలిపారు.గ్రామ,వార్డు సభల నిర్వహణ సమయంలో బూత్ స్థాయి అధికారులు ఫారం-6,7,8 అందుబాటులో ఉంచుకోవాలని,ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే నోట్ చేసుకోవాలని తెలిపారు.అనామోలీస్,మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించిన వివరాలు బూత్ స్థాయి అధికారుల ద్వారా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించాలని,పెండింగ్ లో ఉన్న నోటీసుల జనరేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసి నోటీసులు అందించాలని తెలిపారు.అవసరం ఉన్నచోట అదనపు ఎ.ఈ.ఆర్.ఓ.ల సంబంధిత ప్రతిపాదనలు రేపటి లోగా పంపించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతు జిల్లాలో అనామోలీస్,మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించిన నోటీసుల జనరేషన్ దాదాపు పూర్తి కావచ్చిందని,నోటీసులను సంబంధిత ఓటర్లకు 3రోజులలోగా అందిస్తామని తెలిపారు.కార్యాచరణ ప్రకారం గ్రామ,వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని,అదనపు ఎ.ఈ.ఆర్.ఓ ల సంబంధిత ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ,మంచిర్యాల రాజస్వ మండలాధికారి శ్రీనివాసరావు,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ,అన్ని మండలాల తహసిల్దార్లు,ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కారం చూపాలి - రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కె చంద్రారెడ్డి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ )పజావాణిలో వచ్చిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కారం చూపేలా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కి చంద్రారెడ్డి సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ విభాగాలకు చెందిన 53 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి తో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ--26, ఇతర శాఖలు --27, మొత్తం 53 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు యువకుడు మృతి



గండిపేట్, ఆగస్టు 24 లోకల్ గైడ్ : బిల్డింగ్ పైనుంచి ప్రమాదవశాత్తు యువకుడు మృతి చెందిన ఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. నార్సింగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్సింగి సర్కిల్ పుప్పాల గూడ పరిధిలోని ఆర్కె కన్స్ట్రక్షన్ నిర్మాణంలో ఉన్న మొదటి అంతస్తు భవనం పైనుంచి యువకుడు సాయి తేజ (25) ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడటంతో సమీప మెడికవర్ హాస్పటల్ కు తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై నార్సింగ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఈనెల 25న తెలంగాణ బ్రాహ్మణ ఐక్యవేదిక తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో ఇంద్ర పార్క్ వద్ద దీక్ష.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. తెలంగాణ బ్రాహ్మణ ఐక్యవేదిక , తెలంగాణ బ్రాహ్మణుల ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవ దీక్ష 25 ఆగస్టు న ఇందిరా పార్క్ వద్ద ధర్నా చౌక్ లో దీక్ష నిర్వహిస్తున్నట్లు0 రాష్ట్ర నాయకులు పోచంపల్లి రమణారావు వెల్లడించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇట్టి దీక్షలో అనేక బ్రాహ్మణ సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, బ్రాహ్మణ మేధావులు ,సబ్బండ వర్గాల సోదర సోదరీమణులు అందరూ పాల్గొంటున్నారు. కావున అందరూ హాజరై దీక్షను విజయవంతం చేయాలని మనవి.

## ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టుప్రజావాణిలో వచ్చే అర్జీలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు. వారి సమస్యలను శ్రద్ధగా ఆలకించి, త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో భూభారతి, చేయూత పింఛను, ఇందిరమ్మ ఇళ్లు, విద్య, వైద్యం, వివిధ శాఖలకు సంబంధించిన 63 అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. ఒకే సమస్యపై దరఖాస్తుదారులు పలుమార్లు అర్జీలు సమర్పించకుండా, క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జులపై తీసుకున్న చర్యలపై దరఖాస్తుదారులకు సమాధానాన్ని అందజేయాలన్నారు. అనంతరం సెన్సెస్ హ్యాండ్ బుక్ తయారీతో పాటు, వివిధ శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రూ, రాజేశ్వర్, డి.ఆర్.ఓ. స్రవంతి, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సదరం సర్టిఫికెట్స్ కోసం వికలాంగుల అవస్థలు.

- ఆసుపత్రి ముందు అధికారుల కోసం గంటల తరబడి పడిగాపులు.
- అధికారుల నిర్లక్ష్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
- జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య



లోకల్ గైడ్/తాండూర్: సదరం సర్టిఫికెట్ల కోసం తాండూర్ జిల్లా హాస్పిటల్ లో వికలాంగులు గంటల తరబడి పడిగాపులు కాస్తూ తీవ్ర ఇబ్బందులు, అవస్థలు ఎదుర్కొంటున్నారని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల్లి మల్లయ్య ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తాండూరు జిల్లా ప్రభుత్వ హాస్పిటల్లో సదరం సర్టిఫికెట్ల కోసం రుద్రారం,కొడంగల్, కోకట్,యాలాల గ్రామాలకు సంబంధించిన వికలాంగులు క్యాంప్ సందర్భంగా సదరం సర్టిఫికెట్ల కోసం వచ్చారు. ఈ నేపథ్యంలో అధికారులు సమయానికి లేక గంటల తరబడి పడిగాపులు కాసిన సర్టిఫికెట్ జారీ చేసే ఉద్యోగులు కానీ, సిబ్బంది గానీ ఎవరు పట్టించుకోకుండా కనీసం సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం వాహిస్తున్నారని అన్నారు. సంబంధిత అధికారుల పైన జిల్లా వైద్య అధికారి,జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా, సదరం సర్టిఫికెట్ల జారీ సమాచారం కోసం దివ్యాంగులు ఫోన్ చేసినా సంబంధిత అధికారులు స్పందించకపోగా...నిర్లక్ష్యం చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇకముందు క్యాంపులకు సంబంధించిన పూర్తి వివరాలు సూచిక బోర్డుపై వేయాలని డిమాండ్ చేశారు.

## పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయం: విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ప్రభుత్వ లక్ష్యం - జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనను వేగవంతం చేశామని, బాలురు, బాలికల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు, డైనింగ్ హాల్స్, తాగునీటి సదుపాయాలు వంటి పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. సోమవారం తాంసి మండలం కప్పర గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అత్యుత్తమ వసతులు కల్పించి, వారిని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేర్చడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్లు, డైనింగ్ హాల్స్ వంటి నిర్మాణ పనులను కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులు ప్యాకేజ్డ్ ఫుడ్స్ పూర్తిగా మానివేయాలని, ఇంటి వద్ద తయారుచేసిన ఆరోగ్యకరమైన భోజనం, మధ్యాహ్న భోజనం, రాగిజావను మాత్రమే తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించేందుకు 'స్పోకెన్ ఇంగ్లీష్' కార్యక్రమాలను మరింత ప్రభావవంతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లావ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లోని విద్యార్థుల మధ్య పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన 'ఖాన్ అకాడమీ', 'కోడ్ మిత్ర' వంటి లెర్నింగ్ లాబ్స్, కంప్యూటర్ పీరియడ్స్, లైబ్రరీలను విద్యార్థులు విధిగా సద్వినియోగం చేసుకొని సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరుచుకోవాలని కోరారు. ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహించే పేరెంట్-టీచర్ సమావేశాలకు తల్లిదండ్రులు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు తప్పకుండా హాజరై తమ పిల్లల చదువులు, ప్రోగ్రెస్ రిపోర్టులపై ఆరా తీయాలని సూచించారు. విద్యార్థులు ఏ విధమైన ప్రలోభాలకు లోనుకాకుండా కేవలం చదువుపై మాత్రమే దృష్టి సారించాలని, ఉపాధ్యాయుల సహకారంతో లక్ష్యాలను సాధించి తమ పాఠశాలను, జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులను కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో కంప్యూటర్ గది, కిచెన్ గార్డెన్, మరుగుదొడ్లను కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారుఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధిశాఖ అధికారి మాధవి, డిఆర్డిఓ రవీందర్, పంచాయతీ రాజ్ ఈఈ శివరాం, తహసిల్దార్ గణేష్, ఎంపీడీఓ గడ్డం మోహన్ రెడ్డి, ఎంఈఓ శ్రీకాంత్, సర్పంచ్ గంద్రత్ అరుణ్, ఎంపీఓ అవినాష్, హెచ్ఎం ఆనంద్, ఆత్మ చైర్మన్ నారాయణ, ఏఎంసి చైర్మన్ ఇందిరా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీఎల్ఏలతో సమీక్షా సమావేశం.

## - తాండూర్ నియోజకవర్గం కరణం పురుషోత్తం రావు.



లోకల్ గైడ్/తాండూర్: టీపీసీసీ ఆదేశాల మేరకు తాండూర్ నియోజకవర్గంలో సర్ ఫేజ్-2 ప్రక్రియపై బూత్ లెవల్ ఏజెంట్ల (దీూూ)తో నేడు(మంగళవారం) సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ తాండూర్ నియోజకవర్గ సర్ కన్వీనర్ కరణం పురుషోత్తం రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అధ్యక్షతన, డీసీసీ అధ్యక్షులు ధారాసింగ్, సర్ ప్రక్రియ పరిశీలకులు జగదీశ్వర్ రావు, వినయ్ రెడ్డి సమక్షంలో ఈ సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మధ్యాహ్నం 2:00 గంటలకు అంతారం రోడ్‌లోని శ్రీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో తాండూర్ నియోజకవర్గ పరిధిలోని 269 బూత్‌ల (పోలింగ్ స్టేషన్ల) బీఎల్‌ఏలతో సర్ ఫేజ్-2 ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కాగా సర్ ఫేజ్-2 ప్రక్రియకు సంబంధించి బీఎల్‌ఏలు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఓటర్ల జాబితా పరిశీలనతో పాటు అవసరమైన సమాచారాన్ని సేకరించి పార్టీకి సహకరించాలని సూచించారు. ఈ సమావేశానికి మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బీఎల్‌ఏలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, జిల్లా కార్యవర్గ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, చైర్మన్‌లు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు తప్పనిసరిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఈ నెల 27 న గ్రామ, వార్డు సభలు: జిల్లా కలెక్టర్ రాజర్షిషా




ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టురాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా ఈ నెల 27 న గ్రామ, వార్డు సభలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ పై అన్ని జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశ నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ విసి అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా జిల్లాలో ఈ నెల (ఆగస్టు) 27న గ్రామ, వార్డు సభలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్వైజర్లు ఈ ప్రక్రియను సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. గ్రామ, వార్డు సభల్లో ముసాయిదా ఓటరు జాబితా, ఏఎస్‌డీ జాబితాలను తప్పకుండా చదివి వినిపించాలని తెలిపారు. డెత్ కేసులు, షిఫ్టెడ్, డబుల్ ఎంట్రీలు ఏమైనా ఉంటే వాటిని వెంటనే ఏఎస్‌డీ జాబితాలో చేర్చాలని, ఒకవేళ పొరపాటున ఏఎస్‌డీ జాబితాలో వస్తే ఫారం-6 ద్వారా సరిచేయాలని చెప్పారు. ఫారం-6, డిక్లరేషన్ ఫారాలను ముందుగానే సిద్ధం చేసుకుని, ఆయా సభల్లో ఓటర్ల నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి, జీపీవో, బీఎల్‌వో, బీఎల్‌వో సూపర్వైజర్లు అందరూ కలిసికట్టుగా సమన్వయంతో పని చేసి ఓటర్ల జాబితా ప్రక్షాళనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పోలింగ్ స్టేషన్ వారీగా ఓటర్ల జాబితాను అందరి ముందు చదివి వినిపించి, రాజకీయ పార్టీల ప్రతినిధులకు ముందే సమాచారం అందించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ స్రవంతి, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, పర్యవేక్షకురాలు నలంద ప్రియా, తహసిల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవ లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలి రేపు పెద్ద ఎత్తున మాస్ ప్లాంటేషన్ కార్యక్రమం చేపట్టాలి

### రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ







ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు వన మహోత్సవం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె అటవీశాఖ ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వన మహోత్సవ్ కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అన్ని జిల్లాల్లో మంగళవారం పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు. జిల్లాల వారీగా నిర్దేశిత లక్ష్యాలు, ఇప్పటివరకు నాటిన మొక్కలు, పూర్తి చేయాల్సిన మిగిలిన లక్ష్యం, నర్సరీల్లో అందుబాటులో ఉన్న మొక్కలు, జియో ట్యాగింగ్ తదితర వివరాలపై ఆరా తీశారు. ప్రస్తుతం రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లక్ష్యాలకు చేరువ కావాలన్నారు. రేపటి మాస్ ప్లాంటేషన్ కార్యక్రమంలో విద్యార్థులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలు భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థలు, కార్యాలయాలు, అర్బన్ ఫారెస్ట్ పార్కులు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా వాటిని కంటికి రెప్పలా సంరక్షించాలని, ప్రతి మొక్కకూ రక్షణగా కంచె ఏర్పాటు చేసి తప్పనిసరిగా జియో ట్యాగింగ్ చేయాలని స్పష్టం చేశారు.

### కలెక్టరేట్ నుంచి వీసీ హాజరు..

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదిలాబాద్ కలెక్టరేట్ వీడియో హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. వీసీ ముగిసిన అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. మంగళవారం తలపెట్టిన భారీ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. అటవీ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మిగిలిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పెద్ద ఎత్తున కదిలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్, ఇచ్చోడ అటవీ అభివృద్ధి అధికారులు విశ్వనాథ్ బుసారెడ్డి, ప్రథమేష్, డీఆర్డీవో రవీందర్, అదనపు డీఆర్డీవో రామ్‌ప్రసాద్, ఏపీడీ గజానంద్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పవర్ ఎగ్జిబిషన్--2026ను సందర్శించిన మాజీ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి

### విద్యుత్ రంగ చరిత్ర, ఆధునిక సాంకేతికతను ప్రజలకు చేరువ చేస్తున్న ప్రదర్శన అభినందనీయం



హైదరాబాద్ ఆగస్టు 24 (లోకల్ గైడ్ ప్రతినిధి)హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా వేదికగా టీజీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పవర్ ఎగ్జిబిషన్--2026కు విశేష స్పందన లభిస్తోంది. ఈ ప్రదర్శనను మాజీ హైదరాబాద్ పోలీస్ కమిషనర్, రిటైర్డ్ డీజీపీ శ్రీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి, ఐపీఎస్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు శ్రీ వి. శివాజీ, శ్రీ కృష్ణారెడ్డి, డాక్టర్ ఎన్. నరసింహులు తదితర అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను ఆయన ఆసక్తిగా పరిశీలించారు. విద్యుత్రంగంలోగతంలోచోటుచేసుకున్నపరిణామాలు, ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, విద్యుత్ భద్రతా ప్రమాణాలకు సంబంధించిన అంశాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. విద్యుత్ రంగ చరిత్రతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, భద్రతా ప్రమాణాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా వివరించే విధంగా పవర్ ఎగ్జిబిషన్--2026ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువతలో విద్యుత్ రంగంపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగంలో భద్రతా ప్రమాణాలను పాటించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ప్రశంసించారు. వినూత్న ఆలోచనతో పవర్ ఎగ్జిబిషన్--2026ను విజయవంతంగా నిర్వహిస్తున్న టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ శ్రీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్, సంస్థ అధికారులు, సిబ్బందిని ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి అభినందించారు. ప్రజలు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో ఈ ప్రదర్శనను సందర్శించి విద్యుత్ రంగంలోని ఆధునిక పరిజ్ఞానాన్ని తెలుసుకోవాలని ఆయన సూచించారు.

## గీత కార్మికులకు గుర్తింపు కార్డులు.. లైసెన్సుల ఇవ్వాలి.

### వృత్తి పింఛన్ రూ.5 వేలకు పెంచాలి.. నీరా ప్రాజెక్టు ఏర్పాటు చేయాలి

### గీత వృత్తికి పరిశ్రమ హోదా కల్పించి రూ.1,000 కోట్ల బడ్జెట్ కేటాయించాలి.



లోకల్ గైడ్ తెలంగాణ. ఆగస్టు 24. మునుగోడు జిల్లాలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని గీత పనివారల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పబ్బు వీరస్వామి, ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు ప్రభుత్వాని డిమాండ్ చేశారు. సోమవారం సంఘం ప్రతిధులు కలసి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారరు మాట్లాడుతూ గుర్తింపు కార్డులు పోగొట్టుకొని తిరిగి దరఖాస్తు చేసుకున్న గీత కార్మికులకు గుర్తింపు కార్డులతో పాటు టీఎఫ్‌టీ లైసెన్సులు వెంటనే మంజూరు చేయాలని కోరారు. గీత వృత్తిలో పనిచేస్తూ మృతి చెందిన కార్మికుల భార్యలకు వితంతు పింఛన్లు తక్షణమే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా కాలువ గట్లు, ప్రాజెక్టు కట్టలు, చెరువు కట్టలు, గ్రామకంఠాల్లో తాటి, ఈత, ఖర్జూర చెట్లను పెంచేందుకు ఎక్సైజ్ అధికారులు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు. నల్లగొండ జిల్లాలో నీరా ప్రాజెక్టును ఏర్పాటు చేసి గీత కార్మికులకు ఉపాధి, ఆదాయ అవకాశాలు పెంచాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులకు ప్రస్తుతం అందుతున్న వృత్తి పింఛన్‌ను రూ.5 వేలకు పెంచాలని, గీత వృత్తిని పరిశ్రమగా గుర్తించి రూ.1,000 కోట్లతో ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు. అర్హులైన గీత కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం, సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించి వారి జీవనోపాధికి భరోసా కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాలకూరి యాదయ్య, అనంతుల నరసింహ, బుడిగ సైదులు, నార్సింగ్ వెంకటేష్, దండంపల్లి సందీప్, నార్సింగ్ శ్రీను పాల్గొన్నావారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\